మునుగోడు సమరభేరి
తెలంగాణలో మార్పు కోసం మహాసభ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మునుగోడు సమరభేరి
మునుగోడు తీర్పు తేనుంది తెలంగాణలో మార్పు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 202, పేజీలు : 10+4 వెల : 8.00





సుప్రీం సిజె ఎన్వీ రమణకు గౌరవ డాక్టరేట్‌ను అందజేస్తున్న ఏపి గవర్నర్ హరిచందన్. చిత్రంలో నాగార్జున వర్సిటీ వైస్‌ఛాన్సలర్ రాజశేఖర్, ఏపి మంత్రి బొత్స సత్యనారాయణ

# తెలంగాణ డిస్కంలపై నిషేధం ఎత్తివేత

≫ (పిఒఎస్ఒసిఒ) లిమిటెడ్ ఎత్తివేసింది. దీనికి సంబంధించి ఇంకా బకాయిలు ఉన్న ఏడు రాష్ట్రాల జాబితాలో నుండి శనివారం తెలంగాణ పేరును తొలగించింది. పవర్ ఎక్స్ఛేంజ్ నుండి తక్షణం విద్యుత్ కొనుగోలు చేయవచ్చని తెలిపింది. అంతకు ముందు పవర్ ఎక్స్ఛేంజ్ బకాయిలు, విద్యుత్ కొనుగోళ్లపై నేషనల్ గ్రిడ్‌ను నడుపుతున్న పిఒఎస్ఒసిఒ లిమిటెడ్ అధికారులు లెక్కలు తేల్చారు. పవర్ ఎక్స్ఛేంజీలో కొనుగోలు చేసిన విద్యుత్ బకాయిలకు సంబంధించిన లెక్కలను వారు సరి చూశారు. పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు నిమిత్తం డిస్కంలు ఇవ్వాల్సిన బకాయిలను జమ చేసినట్లు తేల్చారు. తదుపరి తెలంగాణ రాష్ట్రంలో ఉన్న విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన బాకీల విషయంలో పిఒఎస్ఒసిఒ అధికారులు క్లారిటీ ఇచ్చారు. అయితే ఇంకా ఎల్పీఎస్ కింద కేవలం 7 కోట్ల రూపాయలు మాత్రమే ఉన్నట్లు నిర్ధారించారు. ఈ నేపథ్యంలో పవర్ ఎక్స్ఛేంజీకి బకాయిలు ఉన్న రాష్ట్రాల జాబితాలో నుండి తెలంగాణ పేరును తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో విద్యుత్ ఉత్పత్తి సంస్థలకు తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాల్సిన పెండింగ్ బకాయిల విషయంలో క్లారిటీ వచ్చినట్లయింది. రెండు రోజుల క్రితం బకాయిలు 1,360 కోట్ల రూపాయలు వెల్లడించిన పిఒఎస్ఒసిఒ అధికారులు తాజాగా వాటిని సవరించడంతో తెలంగాణ డిస్కంలు ఊపిరి పీల్చుకున్నాయి. కాగా పిఒఎస్ఒసిఒ లిమిటెడ్ దేశంలోని మూడు పవర్ ఎక్స్ఛేంజీలైన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ (ఐఇఎక్స్), పవర్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (పిఎక్స్ఐఎల్), హిందుస్తాన్ పవర్ ఎక్స్ఛేంజ్ (హెచ్‌పిఎక్స్) లకు ఆదేశాలను జారీ చేసింది. పవర్ ఎక్స్ఛేంజీలో విద్యుత్ కొనుగోలు నిమిత్తం బకాయిలు ఉన్న 13 రాష్ట్రాలకు చెందిన విద్యుత్ పంపిణీ సంస్థల లావాదేవీలను నియంత్రించాలని వాటికి సూచించింది. ఈ నేపథ్యంలో గురువారం అర్ధరాత్రి నుండి విద్యుత్ కొనుగోలు చేయకుండా ఆయా రాష్ట్రాల డిస్కంలపై నిషేధం విధించాయి. అయితే ఈ బకాయిలపై తెలంగాణ, ఏపీతో సహా పలు రాష్ట్రాల డిస్కంలు అభ్యంతరం వ్యక్తం చేశాయి. తాము బకాయిలను చెల్లించిన పలు జనరేటర్లకు బకాయిలు ఉన్నట్లు పోర్టల్ చూపించడం పట్ల వ్యతిరేకత వ్యక్తం చేశాయి. దీంతో పిఒఎస్ఒసిఒ అధికారులు పోర్టల్‌ను అప్‌డేట్ చేయడంతో వాటికి బకాయిల వివరాలను సరి చూసి తుది బకాయిలను పిఒఎస్ఒసిఒ ఖరారు చేశారు. దీంతో ఆంధ్రప్రదేశ్ తదితర 6 రాష్ట్రాలు బకాయిలు లేనట్లు తేల్చిన అధికారులు వాటిపై శుక్రవారం నాడు నిషేధాన్ని ఎత్తివేశారు. అయితే తెలంగాణ డిస్కంలతో పాటు, మరో 7 రాష్ట్రాలపై నిషేధాన్ని కొనసాగించారు. ఎక్స్ఛేంజ్‌లో విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుండి విద్యుత్ కొనుగోలు చేస్తే 45 రోజుల్లోగా డబ్బు చెల్లించాల్సి ఉంటుంది. ఈ గడువు దాటితే ఆలస్యం చెల్లింపు జరిమానా కట్టాలనే నిబంధనలు ఉన్నాయి. వీటి కిందనే తెలంగాణ డిస్కంలు ఇంకా 7 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉందని పిఒఎస్ఒసిఒ తుది లెక్కలను ఖరారు చేసింది. పవర్ ఎక్స్ఛేంజీ నుండి విద్యుత్‌ను కొనుగోలు చేయవచ్చని, ఇది వెంటనే అమల్లోకి వస్తుందని తెలియచేయడంతో విద్యుత్ సమస్యకు తెర పడింది.

## నేటి నుంచి ఎంసెట్
# ఇంజనీరింగ్ కౌన్సెలింగ్
### సెప్టెంబరు 6న సీట్ల కేటాయింపు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణ ఎంసెట్–2022 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్ నేటి (ఆదివారం) నుంచి ప్రారంభం కానుంది. 23 నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్స్, వెబ్ ఆప్షన్ల ప్రక్రియ మొదలు కానుంది. నేటి నుంచి 29 వరకు విద్యార్థులు తమ వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. 23 నుంచి సెప్టెంబర్ 2 వరకు వెబ్‌ఆప్షన్ల అవకాశమిచ్చారు. 23 నుంచి 30 వరకు సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 6న సీట్ల కేటాయింపు ఉంటుంది. ఎంసెట్–2022 ఇంజనీరింగ్ కౌన్సెలింగ్‌ను మూడు దశల్లో చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. నేటి నుంచి 29 వరకు మొదటి విడత కౌన్సెలింగ్‌కు సంబంధించి విద్యార్థుల వివరాలను అప్‌లోడ్ చేస్తూ.. స్లాట్ బుక్ చేసుకోవాలి. 23 నుంచి సెప్టెంబర్ 2 వరకు విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇవ్వడానికి అవకాశం కల్పించారు. సెప్టెంబర్ 6న మొదటి విడత సీట్ల కేటాయింపు ఉంటుంది. సెప్టెంబర్ 6 నుంచి 13 వరకు సీటు పొందిన విద్యార్థులు ట్యూషన్ ఫీజు చెల్లించి.. ఆన్‌లైన్‌లో సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. సెకండ్ ఫేజ్ కౌన్సెలింగ్‌ను సెప్టెంబర్ 28, 29 తేదీల్లో వివరాలను అప్‌లోడ్ చేసుకోవాలి. సెప్టెంబర్ 30న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 1 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. అక్టోబర్ 4న సీట్ల కేటాయింపు చేస్తారు. అక్టోబర్ 4 నుంచి 8 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్‌రిపోర్టింగ్ చేయాలి. ఫైనల్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో అక్టోబర్ 11,12తేదీల్లో వివరాలను అప్‌లోడ్ చేయాలి. అక్టోబర్ 13న సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఉంటుంది. అక్టోబర్ 11 నుంచి 14 వరకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలి. అక్టోబర్ 17న సీట్ల కేటాయింపు ఉంటుంది. సీటు పొందిన విద్యార్థులు అక్టోబర్ 17 నుంచి 20 వరకు ట్యూషన్ ఫీజు చెల్లించి సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలి. అన్ని ఫేజ్‌లలోనూ సీట్లు పొందిన విద్యార్థులందరూ కూడా అక్టోబర్ 17 నుంచి 21 వరకు ఆయా కాలేజీల్లో చేరాల్సి ఉంటుంది. ప్రైవేటు కాలేజీల్లో స్పాట్ అడ్మిషన్లకు సంబంధించిన మార్గదర్శకాలను అక్టోబర్ 20న విడుదల చేయనున్నట్టు అధికారులు ప్రకటించారు.

SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:20/08/22

DAY - SINGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 552347
2nd Prize Rs.7000/- 78348
3rd Prize Rs.3500/-
12686 22962 38399 44542 65775
71058 73597 91016 95746 99737
4th Prize Rs.200/-
0386 1966 3044 3103 3441 6269 6918
6936 8322 8675
5th Prize Rs.100/-
0893 1021 5185 5508 5570 5575 7288
8532 8890 9261
6th Prize Rs.50/-
0190 1551 3067 4889 5878 6862 9334
0274 1641 3152 4923 5886 6910 9342
0278 1800 3217 5016 5914 7145 9431
0288 1816 3437 5021 5958 7166 9516
0312 1926 3521 5028 6116 7229 9575
0428 2112 3780 5053 6179 7253 9746
0485 2153 3783 5106 6282 7254 9775
0514 2236 3814 5129 6341 7623 9778
0678 2257 3955 5237 6410 7657 9836
0734 2304 4341 5415 6494 7739 9886
0840 2314 4347 5487 6560 7837
0879 2363 4379 5638 6568 7856
1405 2649 4678 5776 6583 8021
1433 2822 4681 5796 6672 8130
1478 2899 4872 5848 6755 8444

DAY - KUIL SERIES Dr No:148
1st Prize Rs.100000/- 275286
2nd Prize Rs.7000/- 79948
3rd Prize Rs.3500/-
06148 07640 12457 18635 24925
27139 32005 48415 68250 98099
4th Prize Rs.200/-
0001 2210 2364 2838 3263 3663 5140
5708 6110 9313
5th Prize Rs.100/-
2190 3274 4761 5348 7394 7435 7871
8734 8930 9288
6th Prize Rs.50/-
0016 1917 3335 4679 5890 7495 9013
0022 1970 3533 4754 5896 7612 9060
0032 2230 3700 4896 6311 7781 9271
0302 2303 3947 4987 6347 7918 9276
0490 2350 4027 5150 6409 7930 9506
0493 2555 4199 5261 6467 8010 9540
0546 2877 4251 5269 6506 8114 9594
0905 2892 4270 5270 6527 8124 9716
0972 2943 4308 5281 6730 8196 9834
1074 3009 4318 5379 6836 8211 9996
1422 3040 4332 5428 6837 8268
1440 3042 4367 5704 6868 8269
1694 3122 4397 5719 6939 8366
1702 3230 4428 5804 6977 8746
1713 3279 4598 5888 7038 8789

ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:20/08/22

DAY - ROSA SERIES Dr No:148
1st Prize Rs.100000/- 682571
2nd Prize Rs.7000/- 27988
3rd Prize Rs.3500/-
02268 07653 31644 44837 44986
63067 64347 69511 84913 87376
4th Prize Rs.200/-
0065 2043 2149 3241 3681 5114 7086
7206 8133 9388
5th Prize Rs.100/-
4058 4999 6474 7097 7735 7742 8087
9069 9286 9430
6th Prize Rs.50/-
0014 1253 2687 4619 6093 7501 9059
0095 1437 2717 4635 6122 7512 9219
0468 1469 2786 4700 6343 7523 9642
0570 1503 2903 4759 6344 7655 9667
0593 1528 3355 5069 6451 7955 9695
0741 1568 3364 5132 6575 7973 9741
0809 1687 3484 5263 6677 8134 9753
0863 1753 3705 5313 6752 8173 9849
0964 1830 3927 5492 6955 8322 9893
0989 1870 3962 5686 6985 8332 9899
1059 1893 3988 5767 7052 8409
1136 2085 4138 5818 7122 8775
1165 2102 4277 5852 7149 8785
1170 2172 4283 5978 7288 8845
1226 2253 4294 5991 7486 9035

DAY - DEER SERIES Dr No:148
1st Prize Rs.100000/- 468139
2nd Prize Rs.7000/- 64763
3rd Prize Rs.3500/-
18248 26585 34653 36176 39556
71285 88489 91561 95093 97889
4th Prize Rs.200/-
1560 2325 2425 2840 3451 4625 5056
5365 7961 9596
5th Prize Rs.100/-
0460 3644 4231 4619 6559 7309 7747
8915 9604 9665
6th Prize Rs.50/-
0178 1751 3435 4550 6130 7914 8974
0217 1777 3456 4561 6225 7971 9040
0361 1786 3523 4632 6283 8147 9139
0480 1884 3535 4806 6374 8151 9210
0503 1933 3586 4855 6434 8155 9297
0587 2047 3651 4875 6773 8207 9342
0596 2276 3774 4942 6915 8250 9365
0678 2566 3894 5086 7068 8341 9590
0705 2672 3928 5137 7074 8348 9630
0982 2716 3964 5407 7470 8653 9785
1063 2857 4081 5616 7544 8669
1140 3133 4149 5629 7606 8704
1473 3201 4404 5792 7825 8795
1555 3336 4417 5825 7843 8895
1587 3344 4548 5961 7873 8906

THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:20/08/22

DAY - THANGAM SERIES Dr No:148
1st Prize Rs.100000/- 728683
2nd Prize Rs.7000/- 30960
3rd Prize Rs.3500/-
00940 02805 08350 23617 49573
51973 62001 62858 86500 91585
4th Prize Rs.200/-
0913 1851 2824 3429 4226 5730 6404
6525 7095 9624
5th Prize Rs.100/-
0337 3360 4018 5747 6205 6799 7293
7326 8230 8423
6th Prize Rs.50/-
0266 1639 2918 5079 6365 8074 9221
0421 1675 2941 5307 6516 8075 9318
0460 1695 3075 5322 6758 8093 9357
0657 1795 3130 5357 6880 8122 9404
0815 1835 3221 5648 6940 8125 9534
0941 2043 3287 5703 7108 8128 9592
0945 2111 3291 5855 7227 8282 9599
1170 2160 3347 5870 7231 8405 9674
1179 2188 3812 5938 7267 8469 9834
1206 2227 4093 6013 7292 8640 9921
1302 2356 4327 6048 7725 8776
1482 2438 4617 6062 7898 8778
1538 2540 4671 6248 7944 8894
1539 2574 4781 6281 8003 8899
1599 2659 4815 6306 8033 9097

DAY - VAIRAM SERIES Dr No:7
1st Prize Rs.50000/- 185624
2nd Prize Rs.7000/- 99700
3rd Prize Rs.3500/-
02028 12470 17933 44310 52156
56559 57030 73346 74906 85441
4th Prize Rs.200/-
1076 1375 1402 1462 2801 3492 4226
7291 8233 8779
5th Prize Rs.100/-
0398 0429 0857 5038 5047 7216 8326
8732 8803 9371
6th Prize Rs.50/-
0007 1550 3170 4536 5667 6705 8937
0021 1683 3248 4652 5779 6764 8951
0233 1838 3260 4787 5871 6801 8999
0364 1917 3271 4806 5926 6990 9211
0444 2103 3459 4826 5966 7051 9250
0465 2201 3514 5024 6039 7196 9616
0648 2339 3823 5099 6045 7238 9890
0698 2397 3907 5147 6052 7251 9934
1077 2569 3948 5158 6116 7438 9961
1102 2689 4032 5286 6256 7778 9964
1161 2752 4045 5364 6293 7911
1258 2791 4302 5372 6346 8035
1322 2986 4307 5596 6587 8062
1405 2996 4330 5601 6602 8391
1498 3003 4429 5656 6610 8692

NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:20/08/22

DAY - NALLANERAM SERIES Dr No:148
1st Prize Rs.50000/- 917668
2nd Prize Rs.7000/- 22898
3rd Prize Rs.3500/-
14669 29173 30668 35527 38297
44223 51690 75069 81685 84037
4th Prize Rs.200/-
0744 2215 3113 3468 3855 3864 4510
4814 4975 5794
5th Prize Rs.100/-
0495 1542 1547 2927 3475 5227 5720
6214 9369 9892
6th Prize Rs.50/-
0018 1326 3394 5397 6550 7405 9207
0201 1346 3449 5437 6583 7548 9242
0216 1628 3639 5560 6655 7709 9250
0300 1651 3674 5612 6664 7727 9385
0309 1667 3684 5688 6788 7789 9465
0329 1693 3695 5704 6823 7917 9492
0394 1727 3974 5723 6936 8163 9615
0416 1900 4209 5884 6946 8336 9645
0463 2271 4214 5957 6986 8443 9728
0584 2495 4274 5996 7016 8451 9742
0620 2501 4338 5997 7169 8646
0688 2557 4394 6009 7170 8787
0805 2608 5154 6165 7243 9085
0850 2802 5317 6255 7258 9095
0893 3160 5357 6302 7395 9114

DAY - MANI SERIES Dr No:7
1st Prize Rs.50000/- 922525
2nd Prize Rs.7000/- 55360
3rd Prize Rs.3500/-
02376 06139 12228 30867 33836
58132 60098 66614 71449 93950
4th Prize Rs.200/-
1589 5332 5578 5898 6052 6366 8195
9369 9736 9925
5th Prize Rs.100/-
0930 3339 3756 4779 6876 7215 8466
8476 8499 9272
6th Prize Rs.50/-
0222 1627 3380 4826 5475 7266 8561
0278 1646 3438 4849 5625 7369 8693
0280 1757 3441 5105 5701 7465 8729
0596 1829 3503 5113 5860 7536 8771
0814 2038 3559 5132 5977 7742 9176
0817 2174 3747 5145 6021 7779 9222
0827 2187 3777 5188 6079 7880 9645
0841 2393 4026 5190 6122 7953 9693
0865 2483 4037 5213 6427 7982 9741
0894 2578 4082 5267 6479 8059 9798
1290 2881 4119 5279 6582 8072
1291 2958 4135 5294 6637 8102
1326 3036 4723 5394 6766 8189
1385 3074 4726 5424 7165 8324
1498 3188 4770 5452 7177 8340

KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:20/08/22

DAY - KUMARAN SERIES Dr No:148
1st Prize Rs.50000/- 445467
2nd Prize Rs.7000/- 68994
3rd Prize Rs.3500/-
00823 01056 08670 08989 23023
31243 46649 89188 92775 93200
4th Prize Rs.200/-
1294 3130 4106 4494 5658 5900 6113
7343 8257 8714
5th Prize Rs.100/-
2085 2575 2776 4564 4996 5837 6689
7610 7710 9326
6th Prize Rs.50/-
0017 1500 2711 3466 5211 6683 9294
0368 1672 2716 3544 5496 7033 9423
0631 1742 2803 3712 5644 7427 9466
0723 1824 2838 3999 5676 7759 9472
0738 1827 2986 4059 5680 7851 9516
0751 1868 3040 4187 5832 8056 9610
0756 2046 3058 4275 5919 8108 9654
0839 2054 3085 4356 6079 8480 9883
1011 2255 3129 4387 6274 8564 9894
1118 2419 3223 4446 6356 8806 9902
1152 2420 3231 4559 6446 8828
1241 2446 3297 4628 6535 9014
1343 2630 3340 4630 6538 9205
1357 2667 3383 4861 6551 9208
1369 2700 3402 4934 6637 9287

DAY - VISHNU SERIES Dr No:148
1st Prize Rs.50000/- 148754
2nd Prize Rs.7000/- 32808
3rd Prize Rs.3500/-
02899 22339 24140 24415 42510
52507 68765 76641 90753 99180
4th Prize Rs.200/-
0677 2104 3287 4477 4966 5278 5939
6192 9158 9210
5th Prize Rs.100/-
0048 0077 0460 1426 2639 3445 4559
5470 5584 9389
6th Prize Rs.50/-
0088 2743 3996 5162 6148 7798 8958
0193 2749 3997 5219 6166 7918 9060
0244 2812 4053 5375 6190 7981 9185
0375 2944 4072 5445 6261 8145 9213
0866 2958 4081 5497 6454 8164 9409
1487 3074 4113 5514 6487 8222 9496
1665 3344 4137 5549 6517 8225 9698
1689 3367 4162 5651 6520 8493 9823
2020 3383 4390 5676 6832 8522 9958
2073 3430 4416 5799 6996 8569 9970
2081 3467 4777 5807 7069 8570
2106 3468 4783 5977 7428 8644
2400 3679 4872 6014 7446 8755
2446 3879 5016 6030 7535 8841
2499 3948 5123 6051 7579 8876

SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:20/08/22

SWARNALAXMI SERIES Dr No:148
1st Prize Rs.50000/- 843303
2nd Prize Rs.7000/- 54148
3rd Prize Rs.3500/-
19713 21247 32538 43531 54747
65217 65958 76256 87768 98725
4th Prize Rs.200/-
1916 3488 4056 4261 4418 5680 6148
7315 8954 9273
5th Prize Rs.100/-
0466 2954 3412 4063 5207 5385 5505
5832 6443 7796
6th Prize Rs.50/-
0499 2197 4113 5649 7290 8222 9494
0630 2342 4239 5748 7324 8238 9511
0640 2415 4354 6116 7364 8278 9534
0801 2426 4400 6123 7401 8407 9572
0827 2481 4537 6229 7402 8602 9637
0882 2919 4701 6280 7436 8694 9639
1125 2980 4707 6372 7609 8783 9641
1160 2999 4734 6468 7727 8795 9860
1317 3026 4770 6806 7896 8908 9922
1472 3182 5062 6863 7912 8944 9973
1766 3260 5231 6951 7961 9011
1824 3276 5251 7068 7995 9019
2012 3592 5396 7124 8019 9102
2174 3879 5501 7181 8047 9199
2183 3914 5643 7247 8207 9484

DAY - LION SERIES Dr No:7
1st Prize Rs.50000/- 218249
2nd Prize Rs.7000/- 64584
3rd Prize Rs.3500/-
18621 29797 31932 42716 53632
64322 75105 75574 86530 97240
4th Prize Rs.200/-
0189 0428 1839 2027 2344 5982 7380
7581 8288 9609
5th Prize Rs.100/-
2106 3121 3183 3226 4313 4401 5581
5977 7592 8689
6th Prize Rs.50/-
0053 1952 3531 4614 6047 7583 9178
0068 1975 3558 4663 6056 8168 9377
0252 2143 3665 4800 6176 8301 9414
0775 2170 3776 4858 6234 8486 9428
0782 2193 3831 5006 6257 8514 9538
0853 2302 3842 5019 6329 8617 9567
0875 2335 3903 5041 6538 8641 9633
1198 2383 3919 5155 6714 8662 9722
1248 2776 3924 5169 6836 8663 9833
1299 2933 4024 5283 6919 8742 9864
1405 2962 4051 5310 6939 8750
1464 3052 4078 5450 6945 8786
1490 3363 4413 5586 7132 8828
1530 3383 4432 5885 7163 8845
1805 3486 4468 5979 7544 8957

# వరదల్లో కొట్టుకుపోయిన రైల్వే వంతెన..

**సిమ్లా, ఆగస్టు 20:** ఉత్తరాది రాష్ట్రం హిమాచల్ ప్రదేశ్‌లో గత కొద్దిరోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వరదలు సంభవించాయి. భారీ వర్షాల కారణంగా కంగ్రా జిల్లాలో ఓ రైల్వే వంతెన కుప్పకూలింది. పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్‌లను కలుపుతూ చక్కీ నదిపై నిర్మించిన 800 మీటర్ల పొడవైన ఈ వంతెనకు చెందిన ఓ పిల్లరు భారీ వరద కారణంగా పూర్తిగా ధ్వంసమైంది. దీంతో శనివారం ఉదయం రైల్వేబ్రిడ్జ్ కూలిపోయింది. కంగ్రా, కులు, మండి, ధర్మశాల జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ధర్మశాలలో వర్షంకారణంగా కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో వాహనాల రాకపోకలకు అంతరాయ ఏర్పడింది. మండి జిల్లాలో శనివారం ఉదయం ఆకస్మిక వరదలు సంభవించాయి. ఇళ్లు, దుకాణాలను వరదనీరు ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో సంభవించిన వరదలు, కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో ఆరుగురు మృతి చెందారు. మరో 20 మందికిపైగా గల్లంతయ్యారు. వారు చనిపోయి ఉండొచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఆగస్టు 25 వరకు రాష్ట్రంలో భారీవర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. అటు ఉత్తరాఖండ్‌లోనూ భారీ వర్షాలు కురుస్తున్నాయి. డెహ్రాడూన్‌లో శనివారం ఉదయం కుండపోత కారణంగా పలు ప్రాంతాల్లో నీటమునిగాయి. ప్రఖ్యాత తపకేశ్వర్ గుహల్లో నీరుచేరింది. నదలు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

# బిజినెస్‌కు తెలంగాణ అనుకూలం: కెటిఆర్

≫ జీడీపీ ఒక్కటే, కానీ ఇప్పుడు మన జీడీపీ ఎక్కడుందో ప్రతి ఒక్కరు ఆలోచించాలని సూచించారు. మన ఎకానమీ 3 ట్రిలియన్లు ఉంటే చైనా ఎకనామీ 16 ట్రిలియన్లకు చేరిందన్నారు. ఇన్వెస్టర్లు ఎక్కడ అనుకూలంగా ఉంటుందో అక్కడ పెట్టుబడులు పెట్టాలని చెప్పారు. ప్లాస్టిక్ బ్యాన్ చేయడం మంచిది కానీ ప్రజలకు ఆల్టర్‌నేట్ చూపించాలని లేదంటే ఇది పేపర్‌కే పరిమితమవుతుందన్నారు. పెట్టుబడులను ప్రోత్సహిస్తున్న రాష్ట్రం తెలంగాణ, ఇక్కడ ప్లాస్ట్ ఇండియా యూనిట్‌ను ఏర్పాటు చేయండి అని కెటిఆర్ కోరారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ స్టేట్.. రాష్ట్రంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ బ్యాన్ చేశాం కానీ అల్టర్‌నేటివ్ వెతకాలన్నారు. ప్లాస్టిక్‌ను రోజురోజుకు చాలా వాడుతున్నామని, అయితే సస్టెయినబుల్, రీసైకిల్ ప్లాస్టిక్‌ను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా పరిశ్రమలు ప్లాస్టిక్‌కు ఆల్టర్‌నేట్ ఉత్పత్తుల ఇన్నోవేషన్ చేయాలని కోరారు. ప్లాస్టిక్ ఉత్పత్తి, వినియోగంపైన ఫైన్ బ్యాలెన్స్ ఉండాలని, 2014లో ప్లాస్టిక్ యూనిట్స్ 10వేలు ఉంటే ఇప్పుడు 15వేలకు పైగా చేరాయన్నారు. రీసైకిల్ ప్లాస్టిక్ కంపెనీలను ప్రోత్సహిస్తున్నామని, ప్లాస్టిక్‌పై సెల్ఫ్ రెగ్యులేషన్ ఉండాలని సూచించారు.

# డబ్బులు పంచం.. దండం పెట్టి ఓట్లు అడుగుతాం

≫ బిజెపితో లోపాయకారి ఒప్పందం చేసుకుని కేసిఆర్ ఈ ప్రాంత ప్రజలను మోసగించేందుకు ముందుకు సాగుతున్నాడన్నారు. ఇతర పార్టీల నేతలను కొనేందుకు బిజెపి ఏకంగా ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందన్నారు. బిజెపి పిరాయింపులకు కేసిఆర్ ఆదర్శంగా కనిపిసు_ందన్నారు. బిజెపిలో చేరినప్పుడే పండుగ తర్వాత తలుపులు మూసుకుని ఏడుస్తారన్నారు. రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధి కోసమే ఉప ఎన్నికలు అంటే కాంగ్రెస్ నుంచి పోటీ చేయొచ్చు కదా అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాజగోపాల్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తా అంటే బి–ఫారం ఇస్తామన్నారు. అభివృద్ధి కోసమే రాజీనామా అని చెబుతున్నారు. అలాంటప్పుడు బిజెపికి చెందిన నలుగురు ఎంపీలు రాజీనామాలు చేయవచ్చుకదా అన్నారు. అలా రాజీనామాలు చేస్తే వాటి పరిధిలోని 28 నియోజవకర్గాల్లో అభివృద్ధి జరిగే అవకాశం ఉంటుందన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేస్తున్న బిజెపి వారితో కూడా రాజీనామాలు చేయించాలన్నారు. ఇందుకోసం స్థానిక ప్రజలు డిమాండ్ చేయాలన్నారు. అమ్ముడు పోయిన స్థానిక ప్రజా ప్రతినిధులు ఆ డబ్బును గ్రామ అకౌంట్లల్లో వేసి అభివృద్ధి చేస్తారా అని సూటిగా ప్రశ్నించారు. టిఆర్ఎస్, బిజెపిలు రెండూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నాయన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకంకు ప్రత్యేక ప్యాకేజి ఇవ్వాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకంకు రూ.5 వేల కోట్లతో ప్రత్యేక ప్యాకేజి ఇచ్చి పూర్తి చేస్తే మునుగోడులో ప్రతి ఎకరాకు నీళ్లు వస్తాయన్నారు. మునుగోడుకు వస్తున్న హోంశాఖా మంత్రి అమిత్‌షా డిండి ఎతి ఆతపోతల పథకంకు ప్రత్యేక ప్యాకేజిపై ప్రకటన చేయాలన్నారు. డిండి ఎత్తిపోతల పథకం పూర్తి చేయకుండా కేసిఆర్ మునుగోడుకు అన్యాయం చేశారన్నారు. సిఎం కేసిఆర్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించారని, నియోజవకర్గంలో డిగ్రీ కళాశాల లేదన్నారు. కొన్ని మండలాల్లో జూనియర్ కళాశాలలు లేవన్నారు. కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేయడం ద్వారా బిజెపి, టిఆర్ఎస్ తోడు దొంగలకు బుద్ధి చెప్పాలన్నారు. మునుగోడులో పాల్వాయి గోవర్ధన్‌రెడ్డి ఎంతో సేవలు అందించారన్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి మందితో నియోజవకర్గంలో లక్ష మందికి దండం పెట్టి ఓట్లు అడుగుతామన్నారు. మునుగోడులో ఎగిరితే కాంగ్రెస్ జెండా ఎగిరింది.. లేకుంటే కమ్యూనిస్టే జెడా ఎగిరిందన్నారు. మునుగోడులో ఇతర పాఊర్టల జెండా ఎగిరే అవకాశం లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కమ్యూని పార్టీలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వకుంటే ఆ పార్టీ క్యాడర్ ఆత్మప్రభోదానుసారం ఓటు వేయాలన్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మునుగోడు ప్రచారానికి వస్తారన్నారు. అందరకిఇ సమ ప్రాధాన్యత ఉంటుందన్నారు. నేను చేసిన రెడ్డి కామెంట్స్‌లో ఎలాంటి వివాదం లేదన్నారు. నా మాటలు పూర్తిగా వింటేనే అవర్ధమౌతుదంన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, పాల్వాయి శ్రవంతిరెడ్డి, పల్లె రవికుమార్, పున్న కైలాష్ నేత తదితరులున్నారు.



శనివారం మునుగోడు ప్రజాదీవెన సభలో సిఎం కెసిఆర్, సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి మాటామంతి

# రైతులను కొట్టి.. బడాబాబులకా!

≫ వర్గంలో మిషన్ భగీరథ ద్వారా ఫ్లోరైడ్ రహిత జిల్లాగా చేసిన ఘనత టిఆర్ఎస్ పార్టీదేనని, ఎవరి క్షేమం కోసం ఈ ఉప ఎన్నిక వచ్చిందన్నారు. నియోజకవర్గంలో ఒకనాడు ఫ్లోరైడ్ నీళ్లను తాగి నడుములు వంగి అనేకమైన సమస్యలతో భాదపడ్డా ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ప్రాంత ప్రజలు జీవన వ్యవస్థలో ఉండాలంటే ఫ్లోరైడ్‌ను తరిమికొట్టాలని అప్పుడే ఈ నియోజకవర్గంలో తాగే నీరు, సాగు చేసే పంటలు కలుషితం కాకుండా ఉండి ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయన్నారు. రాష్ట్రంలో మంచినీళ్లు ఎలాగో సాధించుకున్నామని, ఇప్పుడు మనకు సాగు నీరు కావాలని డిండి, శివన్నగూడెం ప్రాజెక్టులను పూర్తి చేసుకోవాలన్నారు. మన చేతిలో ఉన్న ఆలోచన, అధికారాన్ని వేరే వాళ్ల చేతిలో పెట్టవద్దు. గోల్‌మాల్ ఉప ఎన్నిక వచ్చింది ఎవరిని ఉద్ధరించడానికి గుర్తు పెట్టుకోకపోతే ప్రమాదముంది. క్రియాశీలక, ప్రగతిశీల శక్తులు ఏకమై పోరాడి దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ మన నోట్లో మట్టి పోసే కార్యక్రమానికి పాల్పడుతున్నారు. బావులు, మోటార్లకు మీటర్లు పెట్టమంటే నేను చచ్చినా పెట్టనన్నానని, వ్యవసాయానికి బిజెపి కుట్ర చేస్తుందన్నారు. మునుగోడు ప్రజల తరపున సిపిఐ పార్టీకి ధన్యవాదాలు తెలిపారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో రైళ్లు, విమానాలు, రోడ్డు అన్నీ అమ్ముతున్నారని విమర్శించారు. మిగిలింది రైతులు, రైతు భూములేనన్నారు. చండూరులో నిర్వహించే సభకు మళ్లీ వస్తానని, తెలంగాణ రాష్ట్రంలో రైతుబంధు, రైతు భీమా పథకాలు ఆగవని, బిజెపి గెలిస్తే అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయని, కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కనగల్ వాగులో వేసినట్లేనన్నారు. మునుగోడు ఉప ఎన్నికను ఆషామాషీగా తీసుకోకూడదని, ఈ ఎన్నికల్లో చాలా పార్టీలు టిఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరుతున్నామన్నారు. మునుగోడు నుండి ఢిల్లీ వరకు ఐక్యత కొనసాగాలని, విభజన చట్టం ప్రకారం రావాల్సిన ఏవీ మనకు రాలేదన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటా తేల్చమంటే ఎనిమిదేళ్లుగా తేల్చడం లేదని, తెలంగాణ ప్రజలకు పోరాటం కొత్త కాదని సాధించే వరకు పోరాడుతూనే ఉంటామన్నారు. కృష్ణా జలాల్లో వాటా గురించి బిజెపి నాయకులు మోదీ, అమిత్‌షాను ఎప్పుడైనా అడిగారా అని ప్రశ్నించారు. బిజెపి ఎనిమిదేళ్ల పాలనలో ఏ ఒక్క వర్గానికైనా న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు.

**టిఆర్ఎస్‌కు మద్దతు ప్రకటించిన సిపిఐ:**
మతోన్మాదాన్ని సృష్టించడమే బిజెపి ఎజెండా అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి ప్రజా దీవెన సభలో పేర్కొన్నారు. రాజగోపాల్‌రెడ్డిని అడ్డుపెట్టుకుని భాజపా ఇక్కడకు రావాలని చూస్తుందన్నారు. నాలుగుసార్లు టిడిపి, ఒకసారి కాంగ్రెస్ మద్దతుతో మునుగోడులో గెలిచామని స్పష్టం చేశారు. హుజూర్‌నగర్, నాగార్జునసాగర్ ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చామని, మేము ఎవరికి మద్దతు ఇచ్చినా ప్రజా సమస్యలపై పోరాటం ఆపలేదని, కెసిఆర్ దేశ రాజకీయాలపై వామపక్షాలతో చర్చించారన్నారు. దర్యాప్తు సంస్థలను కేంద్రం దుర్వినియోగం చేస్తుందన్నారు. టిఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం కాంగ్రెస్ కాదని బిజెపి నిరూపించాలని చూస్తుందన్నారు. ఎన్నికలు వేరు, రాజకీయ పోరాటం వేరు అన్నారు. ఈ బడా బాబులకు కొమ్ముకాసే బిజెపి ప్రభుత్వాన్ని తలదించుకునేలా మునుగోడు ప్రజలు చైతన్యవంతులుగా మారి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సిపిఐ గమనం ఎప్పుడూ పేద ప్రజలు, కార్మికులు, కర్షకుల వైపే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు, పార్టీ సీనియర్ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

**21-8-2022 ఆదివారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె మఖ
దశమి తె.3-27; రోహిణి ఉ.6-19
వర్జ్యం మ.12-27 ల 2-12
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**వృషభం:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. మిత్రులను కలుసుకుంటారు.

**మిథునం:** చిరకాల కోరిక తీరుతుంది. వృత్తి రంగాల్లో వున్నవారికి లాభం.

**కర్కాటకం:** దేశాంతర ప్రయాణం చేస్తారు. ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు.

**సింహం:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. అనాథలకు ఆశ్రయం కల్పిస్తారు.

**కన్య:** గతంలో ఆగిపోయిన పనులు తిరిగి ప్రారంభిస్తారు. వాహన యోగం.

**తుల:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణం లాభిస్తుంది.

**వృశ్చికం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగస్తులకు పదోన్నతి/స్థాన చలనం.

**ధనుస్సు:** తీర్థ యాత్రలు చేస్తారు. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**మకరం:** ఎదురు చూస్తున్న శుభ సమాచారం అందుకుంటారు. గృహ యోగం.

**కుంభం:** అకారణంగా ఆందోళన చెందుతారు. సంయమనం పాటించండి.

**మీనం:** సామాన్యంగా ఉంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. చర్చలు ఫలిస్తాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# నేడు వర్ష సూచన

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు20:** రాష్ట్రంలో ఆదివారం అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈదురుగాలులు గంటకు 30 నుంచి 40కి.మీ వేగంతో వీస్తాయని వాతావరణ కేంద్ర డైరెక్టర్ డాక్టర్ నాగరత్న తెలిపారు. శనివారం తీవ్రవాయుగుండం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ జార్ఖండ్‌ను అనుకొని ఆనుకొని ఉన్న ఉత్తర ఒడిశా మీదుగా కేంద్రీకృతమై ఉందని ఆమె వివరించారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 357

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు20:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. శనివారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 357కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో 8,31,622పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 24,399మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,71,60,912 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,24,800మంది కోలుకోగా (99.18శాతం) శనివారం 440 మంది కోలుకున్నారు, మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 2711కు చేరింది. శనివారం నమోదైన కేసుల్లో జిహెచ్ఎంసి పరిధిలో 165కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# మునుగోడు కాక

≫ పుచ్చుకోనున్నారు. ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాష్ట్రానికి రానున్నారు. మధ్యాహ్నం 2 గంటలకు ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. 2.10 గంటలకు సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకుంటారు. 2.40 గంటలకు సికింద్రబాద్‌లోని బిజెపి కార్యకర్త ఇంటికి వెళ్తారు. 3.20 గంటలకు బేగంపేటలోని ఓ ప్రైవేటు హోటల్‌లో రైతు నేతలతో సమావేశమవుతారు. సాయంత్రం 4.40గంటల మునుగోడులో సీఆర్పీఎఫ్ అధికారులతో సమావేశం కానున్నారు. అనంతరం 5 గంటలకు మునుగోడులో జరిగే బహిరంగ సభలో అమిత్‌షా పాల్గొంటారు. మునుగోడు సభ విజయవంతం అయ్యేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రత్యేకంగా పర్యవేక్షణ చేస్తున్నారు. పాదయాత్రలో ఉన్నప్పటికీ అమిత్ షా సభపై ప్రత్యేక దృష్టి సారించి అన్ని రకాలు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

21-8-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 202, పేజీలు : 10+4 వెల : 8.00


నేటి నుంచి ఎంసెట్ ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ 2లో

మూడు రాష్ట్రాల్లో పెరుగుతున్న టమోటా ఫ్లూ 5లో



తెలంగాణ డిస్కంలపై

## నిషేధం ఎత్తివేత

**బకాయిల జాబితా నుండి తొలగింపు**

**పెండింగ్‌లో రూ.7 కోట్ల బకాయిలు మాత్రమే**

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** పవర్ ఎక్స్ఛేంజీ నుండి విద్యుత్ కొనుగోలు చేయకుండా తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల (డిస్కంలు) పై గత రెండు రోజులుగా అమలు చేస్తున్న నిషేధాన్ని కేంద్ర ప్రభుత్వ యాజమాన్యం లోని పవర్ సిస్టమ్ ఆపరేషన్ కార్పొరేషన్ ≫2

# రైతులను కొట్టి.. బడాబాబులకా!



**బిజెపికి ఓటేస్తే బావులు, మోటార్లకు మీటర్లు బిగించినట్లే..**

నల్లగొండ జిల్లాను ఫ్లోరైడ్ రహితం చేశాం

కాంగ్రెస్‌కు ఓటేస్తే కనగల్ వాగులో వేసినట్లే

మునుగోడు ప్రజాదీవెన సభలో సిఎం కెసిఆర్

సభలో పాల్గొన్న సిపిఐ నేత పల్లా వెంకటరెడ్డి

**మునుగోడు, ఆగస్టు 20 ప్రభాతవార్త:** రైతుల నోట మట్టి కొట్టి బడా పారిశ్రామికవేత్తలకు కొమ్ముకాస్తున్నది బిజెపి ప్రభుత్వమని, బిజెపి ఓటు వేస్తే బావులు, మోటార్లకు మీటర్లు బిగించినట్లేనని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. నియోజకవర్గ కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా దీవెన సభకు హాజరై ముందుగా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన సభలో ప్రసంగించారు. ఈ ప్రాంతం నిర్మానుష్యంగా మారకుండా ఈ జిల్లా ఎడారిగా మారుతుందని ఉద్యమ సమయంలోనే ఈ నియోజకవర్గం నుండి ఫ్లోరిన్‌ను తరిమికొట్టాలని గొప్ప సంకల్పంతో గతంలో ఏ పాలకుడు మునుగోడు ఫ్లోరైడ్ కష్టాలను తీర్చలేదన్నారు. 15 రోజులు జిల్లాలో తిరిగి ఫ్లోరైడ్ కష్టాలపై అవగాహన కల్పించాం, అందరి పోరాట ఫలితంగా తెలంగాణ సాధించుకున్నామన్నారు. ప్రస్తుతం మిషన్ భగీరథ జలాల ద్వారా జీరో ఫ్లోరైడ్ జిల్లాగా మార్చామని స్పష్టం చేశారు. నల్లగొండ జిల్లా నో మ్యాన్ జోన్‌గా మారే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరించారు. మేధావులు హెచ్చరించినా ఫ్లోరైడ్ గురించి గత పాలకులు ఆలోచించలేదని, నల్లగొండ జిల్లాలో కృష్ణానది పారుతున్నా ప్రజలకు తాగునీళ్లు అందడంలేదని, మునుగోడు నియోజక ≫2

# ముదిరిన మునుగోడు కాక

## సత్తా చూపేందుకు సిద్ధమైన బిజెపి

## నేడు తెలంగాణకు అమిత్‌షా రాక



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తోంది. ఈ ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో ఆ పార్టీయే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని యావత్ తెలంగాణతో పాటు ఆయా పార్టీల నేతలు,రాజకీయ వర్గాలు అంచనాలు వేస్తున్నాయి. దీంతో మునుగోడు ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. సాధారణ ఎన్నికలకు చాలా సమయం ఉన్నప్పటికీ ఇప్పటి నుంచే రాజకీయ వేడి మొదలైంది. తెలంగాణ ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు హుజురాబాద్ ఉప ఎన్నికే అత్యంత కాస్ట్లీగా నిలిచిందనేది జగమెరిగిన సత్యం. అయితే, మునుగోడు ఉప ఎన్నిక అంతకు మించి రేంజ్‌కు చేరుకుంది. ఈ ఉప ఎన్నికే వచ్చే సాధారణ ఎన్నికల్లో అధికారం ఎవరిదని నిర్ణయించనుండటంతో పార్టీలు ఎంత ఖర్చుకైనా వెనుకాడటం లేదు. తమ ఆర్థిక బలాబలాలను తేల్చుకునేందుకు ఈమీ తుమీ అన్నట్లుగా ఢీ అంటే ఢీ అనేందుకు సిద్దమవుతున్నాయి. సిఎం కెసిఆర్ ప్రజాదీవెన సభలో చేసిన విమర్శలను తిప్పికొట్టేందుకు కమలదళం సన్నద్ధమవుతోంది.' కృష్ణా నదిలో మా వాటా ఎంత అంటే ప్రధాని సహా ఎవరూ సమాధానం చెప్పరు? మా కృష్ణా నీళ్లు మాకివ్వరు. ధాన్యం కొనుగోలు చేయరు. వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి చేస్తున్నారు. బిజెపికి ఓటేస్తే మోటార్లకు మీటర్లు వచ్చినట్టే, సంక్షేమ పథకాలు ఆగిపోతాయ్' అంటూ కెసిఆర్ తీవ్ర స్థాయిలో చేసిన విమర్శలను తిప్పికొట్టేందుకు బిజెపి నేతలు వ్యూహరచన చేస్తున్నారు. మునుగోడుకు తెలంగాణ ప్రభుత్వం చేసిందేమిటీ? ఎన్ని నిధులు ఖర్చు చేశారనే అంశాలను బహిరంగంగానే బయట పెట్టేందుకు ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వివరాలను బిజెపి నేతలు సేకరించి దగ్గర పెట్టుకున్నారు. మునుగోడు సభకు కేంద్ర హోమ్ శాఖ మంత్రి అమిత్‌షా ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. తెలంగాణలో అధికారమే లక్ష్యంగా షా పర్యటన కొనసాగనుంది. దీంతో మునుగోడు సభలో అమిత్‌షా ప్రసంగంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

టిఆర్ఎస్ నిర్వహించిన ప్రజాదీవెన సభకు భారీగా హాజరయ్యారు,, దీంతో టిఆర్ఎస్ సభను తలదన్నేలా నిర్వహించేందుకు బిజెపి నేతలు ప్రణాళికలు రచిస్తున్నారు. తెలంగాణలో తమ సత్తా ఏంటో చూపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి జనసమీకరణకు ప్లాన్ చేశారు.ప్రధానంగా దక్షిణ తెలంగాణను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉమ్మడి నల్లగొండ,హైదరాబాద్,రంగారెడ్డి,మహబూబ్‌నగర్ నుంచి భారీగా జనసమీకరణ చేపట్టాలని బిజెపి యోచిస్తోంది. నల్లగొండకు సమీపంలో ఉన్న వరంగల్ నుంచి సైతం ప్రజలను భారీగా తరలించేందుకు బిజెపి శ్రేణులు ఏర్పాట్లు చేసింది. కేవలం మునుగోడు నియోజకవర్గం నుంచే దాదాపు 50వేల మందిని తరలించాలని భావిస్తోంది. అమిత్‌షా సభలోనే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డితో పాటు పలువురు ముఖ్యనేతలు కాషాయ తీర్థం ≫2




శనివారం హిమాచల్ ప్రదేశ్‌లోని కంగ్రా జిల్లాలో భారీ వరదలకు కొట్టుకుపోతున్న చక్కీ నది రైల్వే వంతెన

**కొట్టుకుపోయిన వంతెన** 2లో

# బిజినెస్‌కు తెలంగాణ అనుకూలం: కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు20:** తెలంగాణ బిజినెస్ ఫ్రెండ్లీ రాష్ట్రమని ఐటీ,పరిశ్రమల శాఖమంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రాష్ట్రానికి పెట్టుబడులను స్వాగతిస్తున్నామని ఆయన వెల్లడించారు. ప్లాస్ట్ ఇండియా 2023,11వ ప్లాస్టిక్ ఎగ్జిబిషన్,కాన్ఫరెన్స్ అండ్ కన్వెన్షన్ ఢిల్లీలో జరగనుంది. ఈ క్రమంలో శనివారం హైదరాబాద్‌లో ప్లాస్ట్ ఇండియా 2023ప్రమోషన్,రిజిస్ట్రేషన్,యాప్‌ను మంత్రికెటిఆర్ లాంచ్ చేశారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్ట్ ఇండియా ప్రమోషన్స్ కోసం తెలంగాణ రాష్ట్రాన్ని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఇండియాలో 6వ లార్జెస్ట్ ఎకానమీ కలిగిన రాష్ట్రం తెలంగాణ అని, ఎకానమీలో చైనాను మన దేశం ఎందుకు బీట్ చేయలేకపోతుందని ప్రశ్నించారు. ఇండియన్ ఎకానమీ పెంచేందుకు దేశంలో మార్పులు రావాలని, ఇండియాలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను మరింతగా పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గుజరాత్‌లో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ ఎన్నో ఏళ్ల నుంచి మొదలైందని, గుజరాతీలు మొదటి నుంచి వ్యాపార స్వభావం ఉన్నవాళ్లు వారు ఎన్నో తరాలుగా పారిశ్రామికవేత్తలుగా కొనసాగుతున్నారని కెటిఆర్ తెలిపారు. మిగతా రాష్ట్రాలు ఈ విషయంలో వారి నుంచి ఎంతో నేర్చుకోవాలన్నారు. ఒకప్పుడు చైనా,ఇండియా ≫2

**సెప్టెంబరు 9 నుండి సింగరేణిలో సమ్మె** 6లో



**కరోనా సమాచారం**

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 60.09 కోట్లు |
| మరణాలు-64.70 లక్షలు |

| దేశంలో |
| --- |
| తాజా కేసులు - 13,272 |
| మరణాలు - 36 |

రాష్ట్రంలో కొత్తగా **357 కేసులు** మృతులు జీరో

2లో



శనివారం మునుగోడులో మీడియాతో పిపిసి అధ్యక్షుడు రేవంత్. చిత్రంలో దామోదర్‌రెడ్డి, మధుయాష్కి

## డబ్బులు పంచం.. దండం పెట్టి

# ఓట్లు అడుగుతాం

**మునుగోడు ప్రజల సంక్షేమాన్ని విస్మరించిన కెసిఆర్: రేవంత్**

**చౌటుప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లాను పట్టి పీడిస్తున్న ఫ్లోరైడ్ సమస్య రాష్ట్ర విభజనతో పరిష్కారం అవుతుందని నమ్మిన ఈ ప్రాంత ప్రజల ఆశలను సిఎం కేసిఆర్ విస్మరించారని ఎంపీ, టి.పిపిసి అధ్యక్షులు రేవత్‌రెడ్డి ఆరోపించారు. రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా శనివారం మునగుడులోని అన్ని గ్రామాల్లో జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టి.పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. అనంతరం చౌటుప్పల్‌లో ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, మాజీ మంత్రి రాంరెడ్డి దామోర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, కుసుమ కుమార్, నాయిని రాజేందర్‌రెడ్డిలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మునుగోడుకు ఒక చరిత్ర ఉందని, సాయుధ రైతాంగ పోరాటానికి ఇక్కడి నాయకులు నేతృత్వం వహించారన్నారు. పోడు భూముల సమస్య పరిష్కారం కాలేదని, రుణమాఫీ జరుగలేదన్నారు. జిల్లాలో రోడ్ల పరిస్థితి దారుణంగా ఉందన్నారు. జిల్లాలో గౌడ సోదరులకు, యాదవులకు, పద్మశాలి సామాజిక వర్గానికి న్యాయం జరుగలేదన్నారు. జిల్లాలో లిక్కర్ వ్యాపారాన్ని ప్రోత్సహించి కల్లు వ్యాపారాన్ని నిర్వీర్యం చేశారన్నారు. చీప్‌లిక్కర్ దుకాణాలు గల్లీగల్లీకి ఉన్నాయన్నారు. కేసిఆర్ ప్రతిపక్ష పార్టీలను, ప్రజా సంఘాలను నీరుగార్చే విధంగా కుట్ర పన్నుతున్నారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలహీన పరిచేందుకు ≫2




వర్షాకాలం ప్రారంభమై గత కొద్ది రోజులుగా వర్షాలు కురిసిన నేపథ్యంలో ఫ్లూ సీజన్ కనుక ఆ లక్షణాల నుంచి కొవిడ్‌ను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే 12 నుంచి 18 ఏళ్ల లోపు పిల్లలకు వ్యాక్సినేషన్ అందుబాటులోకి తెచ్చారు. ప్రజలు తప్పకుండా కోవిడ్ నిబంధనలు పాటిస్తూ మాస్క్‌లను ధరించాలని వైద్యాధికారులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కరోనా విషయంలో ఎటువంటి పరిస్థితులైనా ఎదుర్కోవడానికి అన్ని రకాలుగా సిద్ధంగా ఉందని ప్రకటించింది. ప్రజలు మాస్క్‌లను ధరిస్తూ, భౌతికదూరం తప్పకుండా పాటించాలని సూచించారు. దగ్గు, జలుబు, జ్వరం, ఒళ్లు నొప్పులు ఉంటే వెంటనే దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో



వైద్య చికిత్సలను తీసుకోవాలని వైద్యాధికారులు సూచిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని.. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలని వైద్య, ఆరోగ్యశాఖమంత్రి తన్నీరు హరీష్ రావు ఆదేశించారు. డెంగ్యూ కేసులు నమోదవుతున్న జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని, లక్షణాలు ఉన్న వారికి పరీక్షలు నిర్వహించి.. వెంటనే చికిత్స అందించాలన్నారు. డెంగ్యూపై అవగాహన పెంచుతూ సత్వర చికిత్సను అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# డెంగ్యూతో డేంజర్..

నాగమణీంద్ర పల్లాపు

దేశవ్యాప్తంగా కరోనా పాజిటివ్ కేసులు గత కొద్ది రోజులుగా పెరగకపోవడంతోపాటు.. రాష్ట్రంలోనూ పెరగడం లేదు. కానీ కరోనా కేసులు పెరగకపోయినప్పటికీ రాష్ట్ర వ్యాప్తంగా డెంగ్యూ, వైరల్ ఫీవర్ కేసులు పెరుగుతున్నాయి. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌తోపాటు.. అన్ని జిల్లాల్లోనూ డెంగ్యూ కేసులు నమోదవడంతోపాటు.. విష జ్వరాలు పెరుగుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులకు వస్తున్న ఔట్ పేషంట్లలో ఎక్కువ కేసులు డెంగ్యూవి ఉంటున్నాయి. ఆ తరువాత వైరల్ ఫీవర్ కేసులు ఉండగా.. ఆ తరువాత క్రమంలో కరోనా కేసులు ఉంటున్నాయి. ఇటు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరుతున్న వారిలో కూడా డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్రంలో వర్షాలు కురిసి ఆగిపోయినప్పటికీ రాష్ట్రంలోని ఎక్కువ జిల్లాల్లో ఇప్పటికీ వరద నీరు నిలిచి ఉండటంతో వాటిలో పుట్టే దోమల కారణంగా డెంగ్యూ జ్వరాలు ప్రబలుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతాల్లో అయితే చెప్పాల్సిన అవసరమే లేదు. వీటితో పాటు హైదరాబాద్‌లోని బస్తీల్లోనూ నీరు నిల్వఉన్న ప్రాంతాల్లో డెంగ్యూ కేసులు నమోదవుతున్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి రోజు డెంగ్యూ కేసులు 10వేల నుంచి 12వేల వరకు నమోదవుతున్నట్టు వైద్యశాఖ గణాంకాల ద్వారా తెలుస్తోంది. నమోదైన కేసుల్లో డెంగ్యూ చికిత్స అందించాల్సిన కేసులు 40 శాతానికిపైగా ఉంటున్నాయి. రాష్ట్రంలో డెంగ్యూ కేసులు పెరగడానికి ప్రధాన కారణం గత కొద్ది రోజులుగా రాష్ట్రంలో కురిసిన భారీవర్షాలే. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాల కారణంగా చాలా చోట్ల నీరు నిల్వ ఉంది. నీరు నిల్వ ఉండటంతో ఆ నీటిలో పుట్టే దోమల ద్వారా డెంగ్యూ వ్యాధి ప్రబలుతుంది. డెంగ్యూ వ్యాధి పగలు కుట్టే దోమల వల్లనే వస్తుందని వైద్యులు చెబుతున్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని.. నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరగకుండా చర్యలు తీసుకుంటే డెంగ్యూను నివారించడానికి అవకాశం ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. ఒక వేళ ఏదైనా పరిస్థితుల్లో డెంగ్యూ జ్వరం వస్తే వెంటనే చికిత్స తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చికిత్స తీసుకోవడంలో ఆలస్యం చేసినా.. చికిత్సలో అలసత్వం ప్రదర్శించినా డెంగ్యూ ఫీవర్ సీరియస్ అయ్యే ప్రమాదం ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా డెంగ్యూ కేసులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు.డెంగ్యూ లక్షణాల్లో ప్రధానంగా విపరీతమైన జ్వరం, ఒళ్లు నొప్పులు, కనుగుడ్లలో నొప్పులు ఉంటాయని.. అలాగే చర్మంపై దద్దుర్లు వస్తుంటాయని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూగా గుర్తించిన వెంటనే చికిత్సను తీసుకోవాల్సి ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌కు సాధారణ జ్వరం చికిత్స తీసుకుంటే సరిపోదని వైద్యులంటు



న్నారు. సాధారణ జ్వరం ఒకటి, రెండు రోజుల్లో తగ్గిపోతుందని.. కానీ డెంగ్యూ ఫీవర్ మాత్రం 3, 4 రోజుల తరువాత పెరిగే అవకాశం ఉంటుందని.. ఇంకా సీరియస్ అయితే బ్లడ్ ప్లేట్‌లెట్స్‌ను ఇవ్వాల్సి వస్తుందని డాక్టర్లు చెబుతున్నారు. డెంగ్యూ ఫీవర్‌ను వెంటనే గుర్తించకపోతే శరీరంలోని ఊపిరితిత్తులు, మూత్రపిండాలపై ప్రభావం పడే అవకాశం ఉంటుందని..ఇంకా ఎక్కువైతే మెదడుపై కూడా ఎఫెక్ట్ పడే ప్రమాదం ఉంది. ఇది మరీఎక్కువైతే మృత్యువాత పడే అవకాశం కూడా ఉంటుందని వైద్యులంటున్నారు. డెంగ్యూ లక్షణాలను గుర్తించడంలో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్టు చెబుతున్నారు. జ్వరం వస్తే సాధారణ జ్వరంగానే ప్రజలు భావిస్తున్నారని డాక్టర్లు అంటున్నారు. జ్వరం లక్షణాలు ఉంటే వారికి రాపిడ్ టెస్ట్ చేస్తే అందులో పాజిటివ్ వస్తే వారికి డెంగ్యూ చికిత్స అందిస్తున్నారు. ఈ రాపిడ్ టెస్టు ఇటు ప్రభుత్వ ఆసుపత్రులతోపాటు.. ప్రైవేటు ఆసుపత్రుల్లోనూ అందుబాటులో ఉంది. ఇది కాకుండా సిరాలజీ టెస్టును చేస్తే కరెక్ట్‌గా ఉంటుందని.. కానీ సిరాలజీ టెస్ట్ ఫలితాలు రావడానికి 24 గంటలు పడుతుందని.. ఈ సిరాలజీ టెస్ట్ కేవలం ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ఉంటుంది. సిరాలజీ టెస్ట్ చేయించుకోవడమే మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ ఈ పరీక్షను ఉచితంగా చేస్తారని వైద్యులు చెబుతున్నారు. డెంగ్యూ జ్వరం రావడం ప్రధాన కారణం ఎడిస్ దోమ కాటు. పగటి పూట ఉండే ఏడిస్ దోమ కాటు మూలంగా డెంగ్యూ ఫీవర్ వస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఈ ఎడిస్ దోమను టైగర్ మస్కీటో అంటారు. టైగర్ మస్కీటో కుట్టడం వలన డెంగ్యూ ఫీవర్ వస్తుంది. సాధారణంగా ఈ ఎడిస్ దోమలు నిల్వ ఉన్న నీటిలో లార్వా పెరగడంతో వృద్ధి చెందుతాయి. డెంగ్యూ ఫీవర్ అనేది ఎక్కువ మంది ఒకే ప్రాంతంలో ఉన్న వారిలో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. ప్రధానంగా హాస్టల్స్‌లో ఉండే వారికి ఈ దోమలు కుట్టడంతో డెంగ్యూ ఫీవర్ వచ్చే అవకాశం ఉంటుంది. డెంగ్యూ ఫీవర్‌పై ప్రజలు అవగాహన కల్పించడానికి అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. డెంగ్యూ ఫీవర్ ప్రధానంగా దోమల వలన వస్తుండటంతో.. దోమలు లేకుండా చూసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రధానంగా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని ప్రజలకు చెబుతున్నారు. అలాగే దోమలు నిల్వ ఉండే ప్రాంతాలు.. బస్తీల్లో ఫాగింగ్‌ను చేపడుతున్నారు. గ్రామాల్లోనూ ఫాగింగ్ చేయడంతోపాటు నీరు నిల్వ ఉండకుండా పంచాయతీ రాజ్‌శాఖ వారితో వైద్య, ఆరోగ్య శాఖ సమన్వయంతో పనిచేస్తుంది. అలాగే నీరు నిల్వ ఉండకుండా ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రై డే గా పాటించాలని ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలను వాడాలని ప్రచారం చేయడంతోపాటు ఏజెన్సీ ప్రాంతాల్లో దోమ తెరల పంపిణీ కూడా చేపడుతున్నారు. అలాగే డెంగ్యూ ఫీవర్‌పై పరీక్షలను నిర్వహించడంతోపాటు.. ప్రతి గ్రామంలోనూ జ్వర పరీక్షలను నిర్వహిస్తున్నారు. ఇటు తెలంగాణ రాష్ట్రంతో పాటూ.. అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ కరోనా కేసులు గత వారం రోజులుగా ఎక్కువగా నమోదు కానప్పటికీ .. పాజిటివ్ కేసులు నమోదవుతున్నాయి. రోజు వారీ కేసుల్లో కరోనాతోపాటు డెంగ్యూ కేసులు, వైరల్ ఫీవర్ కేసులు కూడా నమోదవుతున్నాయి. రోజు వారీ జిల్లాల్లో నమోదవుతున్న కేసుల్లో 40 శాతానికి పైగా డెంగ్యూ కేసులు ఉంటుండగా.. 20 శాతం వరకు వైరల్ ఫీవర్ కేసులు ఉంటున్నాయి. ఇక కరోనా కేసులు అయితే 10 శాతం వరకు ఉంటున్నాయి. దేశంలో కరోనా 4వ వేవ్ గురించి భయపడాల్సిన అవసరం లేనప్పటికీ.. జాగ్రత్తలు మాత్రం మరవొద్దని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతోపాటు.. వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ ఇప్పటి వరకు వ్యాక్సిన్ తీసుకోని వారు వెంటనే వ్యాక్సిన్‌ను తీసుకోవాలని.. ఎవరైనా మొదటి డోసు తీసుకొని ఇంకా రెండో డోసు తీసుకోకపోతే వారు వెంటనే వ్యాక్సిన్‌ను తీసుకోవాలని చెబుతున్నారు. దేశంలోని ఢిల్లీ, మహారాష్ట్ర, కేరళ, తమిళనాడుతోపాటు తెలంగాణలోనూ కోవిడ్ కేసులు ఎక్కువగానే నమోదవుతున్నాయి. ప్రస్తుతం ఉన్న వైరస్ స్వభావం కూడా గతంలో లాగా లేదని నిపుణులు చెబుతున్నారు. ఒమిక్రాన్ వేరియంట్‌కు ఊపిరితిత్తులు, రక్తనాళాల్లోకి చొచ్చుకుపోయే శక్తి తక్కువగా ఉంటుందని.. అది ఎక్కువగా గొంతు, ముక్కునే ఉండి కొన్నాళ్లకు బయటకు వెళుతుందని వైద్యరంగ నిపుణులు చెబుతున్నప్పటికీ.. ప్రతి వేరియంట్‌ను పరీక్షించాల్సిన అవసరం ఉంటుందని చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు జరిపిన పరీక్షల్లో ఒమిక్రాన్ వేరియంటే బయటపడుతున్నట్టు వైద్యరంగ నిపుణులు ప్రకటించారు. దక్షిణాఫ్రికాలో ఎక్కువ ప్రభావం చూపుతున్న బీ4, బీ5 ఇంకా భారతదేశంలోకి రాలేదని.. అంత ప్రమాదకరమైన పరిస్థితులు ప్రస్తుతం దేశంలో లేవని .. ప్రపంచవ్యాప్తంగా కూడా కనిపించడం లేదని అంటున్నారు. ప్రస్తుతానికి వివిధ దేశాల్లో ఒమిక్రాన్ వల్లనే కేసులు పెరుగుతున్నాయని.. దీని వలన ఆసుపత్రుల్లో చేరికలు తక్కువగా ఉంటున్నాయని.. మరణాలు అయితే చాలా స్వల్పంగా ఉంటున్నట్టు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించాయి. దేశంలో గానీ, రాష్ట్రంలో గానీ కరోనా 4వ వేవ్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని.. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ బయటకెళ్లే సమయంలో తప్పకుండా మాస్క్ ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు. ●

# మొదటి 'మచ్చ'లు!

బీహార్

ఎ.వి.వి ప్రసాద్

తొలి అడుగులు పడినప్పుడే నడవడికను అర్థం చేసుకోవచ్చు అంటారు. భవిష్యత్తులో అతడి గమనం ఎలా ఉంటుందో అంచనా వేయవచ్చు. బీహార్‌లో నితీష్‌కుమార్ కొత్త ప్రయోగంలో తొలి ఫలితాలను చూస్తే అది భవిష్యత్తులో ఎటువంటి సంచనాలు సృష్టించబోతున్నదో స్పష్టమవుతుంది. బిజెపిని వదిలేసి నితీష్ పార్టీ చేతులు కలిపింది ఆర్‌జెడితో కనుక 'మహాఘటబంధన్' ప్రభుత్వంగా చెప్పుకుంటున్న నితీష్ సర్కార్ పయనించే మార్గం ఎలా ఉంటుందో తేలికగానే అర్థమవుతుంది. కొత్తప్రభుత్వం అధికారంలోకి వచ్చి అయింది వారం పదిరోజులే. అయితేనేం! ఆర్‌జెడిలో అధికశాతం నేరచరితులు కావడంతో దాని ప్రభావమే ప్రభుత్వంపై కూడా కనిపిస్తోందనిపిస్తుంది. కేబినెట్ విస్తరణ జరిగిన రోజునే (16, ఆగస్టు),ఆ మంత్రివర్గంలోని న్యాయశాఖ మంత్రి కార్తియేయసింగ్ అలియాస్ మాస్టర్ సాహెబ్‌కు ఒక కిడ్నాప్ కేసులో అరెస్టువారంటు జారీ అయింది. అప్పటికే ఆయనపై పలు క్రిమినల్ కేసులున్నాయి. అయినా ఎమ్మెల్సీ అయ్యాడు. అంతేకాదు.. నితీష్ చేసిన ప్రయోగంలో మంత్రి కూడా అయ్యాడు. మామూలు మంత్రికాదు– న్యాయశాఖకే మంత్రి. ఆయన 'ఘన' చరిత్ర చాలా మందికి తెలిసినదే. అయినా న్యాయశాఖకు మంత్రిని చేశారు. ఒకనేరచరితుడు ఎమ్మెల్సీకావడమే తప్పు అనుకొంటే,ఆయనను న్యాయశాఖకే మంత్రిని చేయడం ఇంకా పెద్ద తప్పు అనాలి. జెడియు ప్రత్యర్థిని ఓడించి, ఇటీవలే పాట్నా నుంచి ఆయన ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. తమపార్టీ అభ్యర్థిని ఓడించడంలో కార్తికేయ ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డాడో మీడియాకు వివరిస్తూ అప్పట్లో తీవ్రంగానే విరుచుకుపడ్డారు నితీష్. సమీకరణాలు మారడంతో, కొన్ని నెలలు తిరగకుండానే ఆ అభ్యర్థికే మంత్రివర్గంలో ఉన్నత స్థానం కల్పించి అక్కున చేర్చుకున్నారు. ఆయన 'కొత్త రాజకీయం'లో ఇది తొలి మచ్చ. కార్తికేయ నేరచరిత గురించి తనకు సమాచారం లేదని నితీష్ అనవచ్చు గాని, దానిని ఎవరు విశ్వసిస్తారు! ఆర్‌జెడితో జతకట్టే ముందు ఆపార్టీ గురించి నితీష్‌కు బాగా తెలుసు.ఎందుకంటే, ఆర్‌జెడి అధ్యక్షుడైన లాలూయాదవ్ నితీష్‌కు మంచిదోస్త్. అప్పుడప్పుడు విభేదాలు వచ్చినా, మిత్రులుగానేవారు కొనసాగుతున్నారు.లాలూ ఎన్నిసార్లు జైలుకు వెళ్లినా, ఆయన కుమారుడు తేజస్వియాదవ్‌కు నితీష్ చేయి అందిస్తూనే ఉన్నారు. గతంలో ఆర్జేడీతో కలిసినడిచారు. విభేదాలు రావడంతో బిజెపివైపు వచ్చారు. బిజెపితో విభేదాలతో మళ్లీ ఆర్జేడీవైపు వెళ్లారు. ఏదో విధంగా ఎనిమిదోసారి ముఖ్యమంత్రిగా కొనసాగుతూ వస్తున్నారు. అయితే నేరచరితులు పెరిగిపోయిన ఆర్జేడీతో చేతులు కలపడంతో నితీష్ చేతులు ఎంతకాలుతాయో అని తాజా ఉదాహరణలు చూస్తే అనిపిస్తుంది. కార్తికేయ సింగ్ పలు నేరాలలో మునిగి ఉన్నా, ఒక కీలకమైన కిడ్నాప్



కార్తికేయసింగ్


కేసుకు సంబంధించి పోలీసులు అరెస్టువారంటు జారీ చేశారు. దానితో ఆయన మొన్న 16వ తేదీన కోర్టుకు లొంగిపోవలసి వచ్చింది. అయితే అదే రోజునఆయన మంత్రిగా ప్రమాణం కూడా చేయడంతో సెప్టెంబర్ ఒకటవ తేదీవరకు ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని కోర్టు ఆదేశించింది. ఒక బిల్డర్‌ను కుట్రపన్ని హత్యాయత్నం చేసినట్లుగా కార్తికేయపై ఆరోపణలున్నాయి. పాట్నాలోని ఓ పోలీసు స్టేషన్‌లో ఎనిమిదేళ్ల క్రితమే కేసు నమోదయింది. దానిపై విచారణ సాగుతూనే ఉంది. ఈ దశలో ఆయన మంత్రికావడం, అప్పుడే అరెస్టు వారంటు కూడా జారీ కావడం కాకతాళీయమే అయినా నిశితంగా పరిశీలించవలసిన అంశం. కార్తికేయ వ్యవహారం 'మహాఘటబంధన్'ను ఓ కుదుపు కుదుపుతున్న సమయంలోనే మరో ఆర్జేడీ ఎమ్మెల్యే సుధాకర్ సింగ్ అవినీతి వ్యవహారం కూడా వెలుగులోకి వచ్చి ఇప్పుడు మరిన్ని ప్రకటనలు సృష్టిస్తోంది. ఆయనకు వ్యవసాయమంత్రి బాధ్యతలు అప్పగించారు నితీష్. ఆర్జేడీ రాష్ట్ర అధ్యక్షుడైన జగన్నాథ్‌సింగ్ కుమారుడిగా పార్టీలో ఎంతో ప్రాబల్యంతో పాటు చక్రాన్ని ఏవిధంగానైనా తిప్పగల శక్తిసామర్థ్యాలు కూడా సుధాకర్‌కు ఉన్నాయి. వాటికితోడు ఘనమైన నేరచరిత్ర కూడా ఉంది. ఆయనపై గల ప్రధానమైన ఆరోపణల్లో రైస్‌మిల్ స్కాం ఒకటి. 2013–14లో ఈస్కాం రాష్ట్రంలో పెద్ద సంచలనమే సృష్టించింది. లాలూ పశుగ్రాస కుంభకోణానికి ఈ స్కాం తక్కువకాదనే చెప్పాలి. లాలూ–రబ్రీ కేబినెట్‌లో నీటి పారుదల మంత్రిగా కూడా చేసి స్కాంలకు తెరతీయడంతో అప్పట్లోనే ఆయనపేరు బాగా ప్రచారమైంది. 11.5 కోట్ల రూపాయల మేర బియ్యాన్ని పక్కదోవ పట్టించారనే ప్రధాన అభియోగంపై ఇదే నితీష్ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వంలో సుధాకర్‌సింగ్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదయింది. కార్తికేయ సింగ్‌పై అరెస్టు వారంటు జారీ కాగానే సుధాకర్‌సింగ్ వ్యాహారాన్ని కూడా ప్రత్యర్థులు వెలుగులోకి తెచ్చారు. ఇప్పుడు ఇది కూడా బీహార్‌తోపాటు దేశమంతా సంచలనం సృష్టిస్తోంది. మచ్చపడిన ఈ ఇద్దరు మంత్రులే కాదు, నితీష్ కేబినెట్‌లోని 17 మంది ఆర్జేడి మంత్రుల్లో దాదాపు పదిమందిపై నేరాభియోగాలున్నట్లు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రైట్స్ (ఎడిఆర్) సంస్థ చెబుతోంది. మొత్తం 33మంది బీహార్ మంత్రులలో 23 మందిపై తీవ్రమైన క్రిమినల్ కేసులున్నట్లుతెలుస్తోంది. వారిలో సిఎం నితీష్, డిప్యూటీ సిఎం తేజస్వియాదవ్ కూడా ఉన్నారు. అయితే నితీష్‌పై ఉన్నవి తీవ్రమైన అభియోగాలు కాదు. అయినా వాటిని కూడా పరిగణించవలసిందే. ఎందుకంటే ఆయన ముఖ్యమంత్రి గనుక. పశుగ్రాస కుంభకోణంలో ప్రపంచమంతా సంచలనం సృష్టించిన లాలూయాదవ్ పార్టీలో నేరచరితులకు కొదవలేదు.వారితో జతకట్టిన నితీష్ ఎంత వరకు స్వచ్ఛమైన పాలన అందించగలరో,ఎంతకాలం అధికారంలో కొనసాగగలరో కాలమే చెప్పాలి. ●

# లిజ్‌ట్రస్ 'లోకల్' సెంటిమెంట్!

బ్రిటన్

గన్ని మోహన్

ప్రపంచదేశాలన్నీ ఇపుడు సుదీర్ఘ ప్రక్రియగా సాగుతున్న బ్రిటన్ ప్రధాన మంత్రి ఎన్నికలపైనే దృష్టి సారించాయి. భారతీయ సంతతికి చెందిన మాజీ ఆర్థికమంత్రి రిషిసునక్ ఓవైపు నిన్నమొన్నటివరకూ రేసులో దూసుకువచ్చినా ఆ తర్వాత విదేశాంగ మంత్రి లిజ్‌ట్రస్ రిషిని అధిగమించి ప్రధానిరేసులోకి దూసుకువచ్చారు. బ్రిటన్‌లోని అధికారం చేపట్టిన కన్సర్వేటివ్‌పార్టీ మెజార్టీ అంతా లిజ్‌ట్రస్‌కే ఎక్కువశాతం మద్దతు పలికాయి. స్కైన్యూస్‌కోసం యుగౌవ్ సంస్థ నిర్వహించిన సర్వేలో లిజ్‌ట్రస్‌కు టోరీ పార్టీ సభ్యులు 66శాతం మంది మద్దతిస్తున్నట్లు తేలింది. 34 శాతం భారతీయ సంతతికి చెందిన మాజీ మంత్రి రిషిసునక్ వైపు ఉన్నారు. అయితే ప్రస్తుతం రాజీనామా చేసిన బోరిస్ జాన్సన్‌కు కూడా టోరీపార్టీలో విశేష మద్దతు ఉంది. సర్వేలో మెజార్టీ సభ్యులు అంటే 55శాతం మంది మద్దతిచ్చారు. వీరంతా కూడా టోరి ఎంపిలు ఒత్తిడిచేసి బోరిస్‌ను రాజీనామా చేయించడం తప్పని తేల్చారు.అయితే 40శాతం మంది టోరీ పార్టీ సభ్యులు మాత్రం బోరిస్ రాజీనామా సరైనదేనని మద్దతిస్తున్నారు. ఇప్పటికిప్పుడు సర్వేలను చూస్తే ప్రస్తుత ప్రధాని బోరిస్‌కు మించి రేసులో ఉన్న అభ్యర్థులకు మద్దతు అంతగా లేదు. అయినా కూడా ఇపుడు ప్రధానిరేసులో లేకపోవడంతో ప్రస్తుతం రేసులో ఉన్న ఇద్దరిలో మాజీ విదేశాంగమంత్రికే ఎక్కువ ప్రాబల్యం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికీ సునక్‌తోపాటు బోరిస్‌కనుక పోటీలో నిలిస్తే ఆయనకు 46శాతం మంది ఓట్లువేస్తారని, కేవలం 24శాతం మాత్రమే ట్రస్, 23 శాతం సునక్‌కు ఓట్లువేస్తారని తేల్చింది. తాజా సర్వేలో 1089 మంది కన్సర్వేటివ్ పార్టీ సభ్యులను సర్వేచేస్తే లిజ్‌ట్రస్‌వైపే ఎక్కువ మంది ఉన్నారు. అందుతున్న రాజకీయ పరిణామాలను చూస్తే బోరిస్ ఇప్పటికే రిషిసునక్‌కు మద్దతివ్వవద్దని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. అందులోనూ విదేశీ సంతతికి చెందిన మూలాలుండటంతో రిషిసునక్ కొన్ని తరాలకు ముందే బ్రిటన్‌లో స్థిరపడినా భారతీయత అనేది కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. దీనివల్లనే టోరీపార్టీ ఎంపిల్లో ఎక్కువ శాతం లోకల్ ఫీలింగ్ పెరిగినట్లు కనిపిస్తోంది. మనదేశం, మన పౌరులు, మన ప్రభుత్వం నినాదం ఎక్కువ బ్రిటన్‌లో చోటుచేసుకుంటున్నది. దీనికితోడు ఒకప్పుడు ప్రపంచ దేశాలను తన వాణిజ్యంతో ఏలిన బ్రిటన్ పాలకులు అంత త్వరగా విదేశీ మూలాలున్న నేతలు దేశాన్ని ఏలేందుకు అంగీకరించరన్నది స్పష్టం అవుతోంది. ఈకోణం నుంచి చూస్తే ప్రస్తుత విదేశాంగ మంత్రి లిజ్‌ట్రస్‌కే ప్రాధాన్యం ఎక్కువ లభిస్తుంది. అందువల్లనే పార్టీపరంగా సుమారు మూడులక్షలమంది పార్టీ కార్యకర్తలు, నాయకుల్లో ఇపుడు ఓటింగ్ అంటూ జరిగితే లిజ్‌ట్రస్‌కే ఎక్కువ మద్దతుంటుందని స్పష్టంగా ఊహించుకోవచ్చు. అయితే ఆర్థిక మంత్రిగా రిషిసునక్ చేపట్టిన కార్యాచరణ బ్రిటన్ పౌరులను ఆకర్షించింది.



లిజ్‌ట్రస్

పార్టీ ప్రభుత్వాన్ని అప్రదిష్టపాలు చేయకుండా కరోనా కాలంలో రిషిసునక్ చేపట్టిన చర్యలుసర్వత్రా ప్రశంసలకు నోచుకున్నాయి. అంతేకాకుండా ఆయన తన ఎన్నికల ప్రచారంలో కూడా అవినీతిపై కఠిన చర్యలు తీసుకుంటానని, ఆర్థిక వ్యవస్థను గాడిలోపెడతానని మాత్రమే చెప్పుకుంటూ వస్తున్నారు. ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలకు ఎక్కడా తావులేని విధంగా ఎన్నికల ప్రచారం కొనసాగించారు. టివి చర్చా కార్యక్రమాల్లోను ఎంతోముందంజలో ఉన్న రిషిసునక్ తన ఆర్థిక నైపుణ్యంతో దేశాన్ని సుస్థిర ఆర్థికవ్యవస్థతో ముందుకు నడిపించే సామర్థ్యం ఉందని నిరూపించుకునే తాపత్రయం చేసారు. అన్నింటా ముందున్న రిషిసునక్ పార్టీపరంగా చూసేసరికి వెనకబడ్డారు. బ్రిటన్ మూలాలే ఉన్న మేరీ ఎలిజబెత్ లిజ్‌ట్రస్ ఆక్స్‌ఫర్డ్‌లో జన్మించారు. బోరిస్ జాన్సన్ ప్రభుత్వంలో విదేశాంగ మంత్రిగాను, కామన్‌వెల్త్ అభివృద్ధి వ్యవహారాలు శాఖలను పర్యవేక్షించారు. అలాగే గత ప్రభుత్వంలో మహిళల సమానత్వ శాఖను కూడా పర్యవేక్షించారు. ఇపుడు పార్టీపరంగా జరుగుతున్న సర్వేలో 13శాతం మంది ఇప్పటికీ తాము ఓటువేసేదీ లేనిదీ కూడా స్పష్టంచేయలేదు. పోస్టల్ బ్యాలట్, ఆన్‌లైన్ బ్యాలట్ పరంగాచూస్తే సెప్టెంబరు 2వ తేదీతో ముగు స్తుంది. ఇప్పటికిప్పుడు చూస్తే స్థానికత ఆధారంగా లిజ్‌ట్రస్‌కు 68శాతం, రిషిసునక్‌కు 31శాతం మంది మద్దతిచ్చారు. ఇంకా ఓటువేయాల్సి ఉన్నవారిలో 44 శాతం మంది కూడా లిజ్‌ట్రస్‌కే చెపుతున్నారు. 29 శాతం మంది రిషిసునక్‌కు మద్దతిస్తుంటే 26శాతం మంది ఇప్పటివరకూ నిర్ధారించుకోలేదని వెల్లడించారు. అయితే టోరీ సభ్యులు ఓటింగ్ వేసినా లిజ్‌ట్రస్ ఎన్నికతో హంగ్ పార్లమెంటుకు దారితీసే ప్రమాదం లేకపోలేదని, లేదా లేబర్‌పార్టీమెజార్టీ పుంజుకుంటుందన్న అనుమానాలు వెంటాడుతున్నాయి. బ్రిటన్ ప్రజల జీవన వ్యయప్రణాళికల్లో స్థిరత్వం తీసుకుని వచ్చేందు కువీలుగా లిజ్‌ట్రస్‌కు రానున్న ప్రభుత్వంలో ఇదొక పెద్ద సవాల్‌గానే పరిణమిస్తుంది. అయితే ఆమె ఎక్కువగా పన్నుల్లో కోతలు విధిస్తామని, ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తీసుకువస్తామని చెపుతున్న లిజ్‌ట్రస్ ప్రయాణం అంత సులువేమీ కాదని స్పష్టం అవుతోంది. ఆమెకున్న మొదటి ప్రాధాన్యం పన్నుల్లో కోతలు విధించడమేనని తెలుస్తోంది. అదే రిషిసునక్ అయితే ముందు ద్రవ్యోల్బణం కట్టడిచేసి ఆ తర్వాత ఆర్థిక సుస్థిరత నెలకొన్న తర్వాతనే పన్నుల కోతపై దృష్టిపెడతామని చెపుతున్నారు. వచ్చేనెల ఐదో తేదీకల్లా ఫలితాలు వెల్లడి కావాల్సి ఉన్న బ్రిటన్ ప్రధాని ఎన్నికల రేసులో ఇపుడు స్థానికత ప్రతిబింబిస్తోంది. లిజ్‌ట్రస్ ఈ సెంటిమెంట్‌తోనే ఎన్నికయ్యే అవకాశం ఉంది. టోరీపార్టీసభ్యులు మెజార్టీ సంఖ్యలో మద్దతిచ్చినా ప్రధానిగా లిజ్‌ట్రస్ ప్రయాణం సవాళ్లతో కూడుకున్నదేనని చెప్పకతప్పదు. ●

# సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీస్తున్న నీతిఆయోగ్



డాక్టర్ తిరునావారి శేషు

రెండువేల పద్నాలుగులో ప్రధాని నరేంద్రమోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత చేపట్టిన అనేక సంస్థాగత మార్పులలో నీతి ఆయోగ్ (భారత జాతీయ పరివర్తన సంస్థ) ఒకటి. అప్పటివరకు భారత ఆర్థిక నిర్ణయాలలో కీలక భూమిక పోషించి 65 సంవత్సరాలు కొనసాగిన ప్రణాళికా సంఘం స్థానే నీతి ఆయోగ్‌ని 2015లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రణాళికా సంఘం లాంటి ఒక కేంద్రీకృత సంస్థ స్థానంలో ప్రధాన నిర్ణయాలలో రాష్ట్రాలకు కూడా భాగస్వామ్యం కల్పిస్తూ, సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేసే విధంగా నీతి ఆయోగ్‌నీ ఏర్పాటుచేస్తున్నామని నరేంద్రమోడీ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నీతి ఆయోగ్ రాష్ట్రాల భాగస్వామ్యంలో, ప్రాతినిధ్యంతో టీమ్ ఇండియాగా దేశ ఆర్థిక భవిష్యత్తుని రూపుదిద్దే ఒక థింక్ ట్యాంక్‌గా పనిచేస్తుందని భావించాం. కానీ గడిచిన ఏడు సంవత్సరాల కాలంలో నీతి ఆయోగ్ తన లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తున్నట్లు కనిపించడం లేదనేది వాస్తవం. మొదటి ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు అయిన గుల్జారీలాల్ నందా దగ్గర నుండి చివరి ఉపాధ్యక్షుడు అయిన మాంటెక్‌సింగ్ అహ్లువాలియా వరకు భారతదేశ ఆర్థిక నిర్ణయాలను, ఆర్థిక సమస్యల నియంత్రణలో ప్రణాళికాసంఘం బలమైన తనదైన ముద్రవేసిందనే చెప్పాలి. కానీ ఇప్పటివరకు నీతి ఆయోగ్ ప్రణాళికా సంఘం అంతబలంగా పనిచేయలేకపోతుందని ప్రధానంగా ఆ సంస్థపై వస్తున్న ఆరోపణం. నీతి ఆయోగ్ ఒక థింక్ ట్యాంకుగా కాకుండా ఫెడరల్ స్ఫూర్తితో కాకుండా రాష్ట్రాల అభ్యంతరాలకు విలువ ఇవ్వకుండా కేంద్రప్రభుత్వ జేబు సంస్థగా కేంద్ర ప్రభుత్వ ఆలోచన విధానానికి అనుగుణంగా పనిచేస్తుందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నీతి ఆయోగ్ పని తీరుపై ఆ సంస్థ మొట్టమొదటి డిప్యూటీ ఛైర్మన్ అరవింద్ పనగరియా కూడా అసంతృప్తి వ్యక్తం చేశారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. నీతి ఆయోగ్ ఏర్పాటు, నిర్మాణం, దాని లక్ష్యాలు బాగున్నప్పటికీ నీతి ఆయోగ్ పనితీరు ఆశించిన స్థాయిలో లేకపోవడం వలన 2015 తరువాత భారత ప్రభుత్వ లక్ష్యాలైన నవభారత నిర్మాణం, ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ, రైతుల ఆదాయం రెట్టింపు కార్యరూపందాల్చలేదు. ద్రవ్యోల్బణాన్ని నిరుద్యోగాన్ని అదుపు చేయలేకపోవడం, రూపాయి విలువ పతనాన్ని ఆపలేకపోవడం కూడా నీతి ఆయోగ్, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలుగానే భావించాలి. నీతి ఆయోగ్ ఒక అడ్వైజరీ సంస్థ మాత్రమే కావచ్చు. కానీ ప్రధాన ఆర్థిక నిర్ణయాలలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తుంది కాబట్టి నీతి ఆయోగ్ సమర్థవంతంగా నిష్పక్షపాతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. 75 సంవత్సరాల స్వతంత్ర భారత చరిత్రలో ఆజాదికా అమృత మహోత్సవాల పేరుతో వజ్రోత్సవాలు జరుగుతున్న ఈ తరుణంలో కీలకమైన వ్యూహాత్మకమైన ప్రభుత్వరంగ సంస్థలను మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరించినంతగా ఏ ప్రభుత్వం ప్రైవేటీకరించడం లేదు. రక్షణ రంగంలో కూడా ప్రైవేట్ పెట్టుబడులను ఆహ్వానించడంతోపాటు కీలకమైన పోర్టులు, బొగ్గుగనులు, డిస్కంలు విమానాశ్రయాలు, రైల్వేలను ప్రైవేటీ కరించడం, పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రైవేట్ రంగాన్ని కార్పొరేట్ రంగాన్ని మరింత బలోపేతం చేస్తున్న మోడీ నామిక్స్ అత్యంత ప్రమాదకరమని అర్థశాస్త్రంలో నోబెల్ బహుమతి గ్రహీత తలైన అమర్త్యసేన్, అభిజిత్‌సేన్ రిజర్వుబ్యాంకు మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్ అనేక సందర్భాల్లో అభిప్రాయపడ్డారు. లాభాలు సంపాదిస్తున్న విశాఖ ఉక్కు లాంటి కీలక మౌలిక పరిశ్రమలను కూడా ఆ రాష్ట్ర ప్రభుత్వం వ్యతిరేకిస్తున్నప్పటికీ మోడీ ప్రభుత్వ ప్రైవేటీకరించడానికి సిద్ధపడుతుంటే భారతదేశంలో మోడీ ప్రభుత్వం ఎంత వేగంగా ప్రైవేటీకరణను ముందుకు తీసుకువెళు తుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలోని ప్రధాన ఆర్థికసమస్యలైన ద్రవ్యోల్బణానికి, నిరుద్యోగానికి, ఆర్థిక అసమానతలకు,రూపాయి విలువ పతనానికి, వృద్ధిరేటు పడిపోవడానికి మోడీనామిక్స్ పరిష్కారం



...యోగ్ సమావేశానికి హాజరైన ముఖ్య...త్రులు అందరూ కేంద్రం అనుసరిస్తున్న ...లను సమర్థిస్తున్నట్లు భావించకూడదు. ...ర సమాఖ్యస్ఫూర్తికి విరుద్ధంగా వివిధ ...లో, మార్గాలలో రాష్ట్రాలను బలహీనపరిచే ...గా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాలను బలహీనపరిచే చర్యలను చేపడుతున్న కేంద్రప్రభుత్వ వైఖరినిప్రశ్నించి నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారా తన నిరసనని గట్టిగానే తెలంగాణ ముఖ్యమంత్రి కేంద్రప్రభుత్వానికి తెలియచేశారనే భావించాలి. కేంద్ర ప్రభుత్వం ఆశించే నవభారత నిర్మాణం జరిగి ప్రపంచానికే భారత్ విశ్వగురువు కావాలంటే అది రాష్ట్రాలు సాధించే సాధికారతతో అభివృద్ధితోనే సాధ్యమవుతుందని కేంద్రం గుర్తెరిగి రాష్ట్రాల హక్కులను కూడా కాపాడాలి.

చూపించలేకపోతుంది. కానీ కార్పొరేట్ రంగం మరింత బలపడటానికి దేశంలో కుబేరుల సంఖ్య నానాటికీ పెరగడానికి మోడీ నామిక్స్ బాటలు వేస్తుంది అనటంలో సందేహం లేదు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత భారతదేశంలోని కార్పొరేట్ దిగ్గజాల ఆస్తులు లక్షల కోట్ల రూపాయలకి పెరిగాయి. కరోనా లాంటి సంక్షోభకాలంలోకూడా దేశంలో సామాన్యులు తమ ఆదాయాలు, ఉపాధి, ఉద్యోగాలు కోల్పోతే కుబేరులు మాత్రం 12 లక్షల కోట్లరూపాయల సంపాదనను ఆర్జించారంటే మోడీనామిక్స్ ఎవరి కోసం పనిచేస్తుందో అర్థం చేసుకోవచ్చు. బలమైన రాష్ట్రాలతో బలమైన కేంద్రం ఏర్పాటు అవుతుంది. కాబట్టి సహకార సమాఖ్యస్ఫూర్తిని బలోపేతం చేసే విధంగా నీతి ఆయోగ్‌ని ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. కానీ జిఎస్టీ లాంటి ఏకీకృత పన్నుల వ్యవస్థ 2017 నుండి అమలు లోకి వచ్చిన తరువాత సహకార సమాఖ్య స్ఫూర్తి దెబ్బతినడమే కాకుండా బలమైన కేంద్రం బలహీన రాష్ట్రాలుగా మారిపోయే ప్రమాదం ఏర్పడబోతుంది. జిఎస్టీ పన్నుల వ్యవస్థ అమలులోకి తెస్తున్నప్పుడు రాష్ట్రాలు కోల్పోతున్న ఆదాయానికి నష్టపరిహారం చెల్లిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. కానీ జిఎస్టీ బకాయిలను రాష్ట్రాలకి చెల్లించ డంలో కేంద్రం తాత్సారం చేస్తుంది. జిఎస్టీ పరిహారం చెల్లింపులలో జాప్యం చేయడమే కాదు. జిఎస్టీ నష్టపరిహార చెల్లింపుని మరొక ఐదు సంవత్సరాలు పొడిగించాలనే రాష్ట్రాల డిమాండ్‌పై కూడా కేంద్రం స్పష్టత ఇవ్వడం లేదు. జిఎస్టీ పన్నుల వ్యవస్థ తర్వాత కేంద్ర ప్రభుత్వ ఆదాయం పెరిగితే రాష్ట్రాలు తమ ఆదాయాలను కోల్పోవడమే కాకుండా ఆదాయ వనరుల కోసం కేంద్రంపై ఆధారపడే పరిస్థితి ఏర్పడింది. గత ఏప్రిల్ నెలలో కేంద్రానికి జిఎస్టీ ద్వారా ఒకలక్ష 63వేల కోట్ల రూపాయల ఆదాయం వచ్చిందంటే కేంద్రం జిఎస్టీ ద్వారా తనఆదాయ వనరులను ఏస్థాయిలో పెంచుకుందో అర్థమవుతుంది. కేంద్రం వసూలు చేసిన పన్ను ఆదాయంలో రాష్ట్రాలకి వాటా రాజ్యాంగం కల్పించిన హక్కు. కానీ పన్నులలో రాష్ట్రాల వాటాని ఎగవేయడానికి పన్నులరూపంలో కాకుండా సెస్‌సర్ చార్జీల రూపంలో వసూలు చేస్తూ రాష్ట్రాలను ఆర్థికంగా బలహీనం చేసే చర్యలకి కేంద్ర ప్రభుత్వం పాల్పడుతుంది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక వనరులను పంపిణీ చేయడానికి ఏర్పాటైన రాజ్యాంగబద్ధ సంస్థ ఆర్థికసంఘం.14వ ఆర్థికసంఘం సిఫారసుల మేరకు రాష్ట్రాలకు ఇచ్చేవాటాను 42 శాతంగా నిర్ణయిస్తే 15వ ఆర్థికసంఘం మాత్రం రాష్ట్రాలకు ఇచ్చే వాటాను 41 శాతానికి కుదించింది. అంటే ఇక్కడ రాష్ట్ర ప్రభుత్వాలకు ఒక శాతం వాటా తగ్గిందనేచెప్పాలి. మోడీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్థిక వనరుల పంపిణీలో రాష్ట్రాలు తీవ్ర ఇబ్బందులకు గురవటమే కాకుండా వివిధమార్గాల ద్వారా వచ్చేఆదాయ వనరులుతగ్గిపోయి రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థికవనరులు, నిధుల కోసం కేంద్రంపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడింది. మిషన్ భగీరథ మిషన్‌కాకతీయ లాంటిపథకాలకు గ్రాంట్ ఇవ్వాలని నీతిఆయోగ్ సిఫారసు చేసినా పట్టించుకోని కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా రాజ్యాంగబద్ధ సంస్థలను తమ జేబు సంస్థలుగా ఉపయోగించుకుంటున్న కేంద్ర ప్రభుత్వ తీరుకి నిరసనగా సహకార సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వ్యవహరిస్తున్న కేంద్రప్రభుత్వ వైఖరికి నిరసనగా నీతి ఆయోగ్ సమావేశాన్ని తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి బహిష్కరించి రాష్ట్రాల పట్ల కేంద్రం అనుసరిస్తున్న వైఖరిపై దేశవ్యాప్తంగా ఒక చర్చను లేవనెత్తారు. నీతి ఆయోగ్ సమావేశానికి హాజరైన ముఖ్యమంత్రులు అందరూ కేంద్రం అనుసరిస్తున్న విధానాలను సమర్థిస్తున్నట్లు భావించకూడదు. సహకార సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా వివిధరూపాలలో, మార్గాలలో రాష్ట్రాలను బలహీనపరిచే ముఖ్యంగా ప్రతిపక్షాలు అధికారంలో ఉన్నరాష్ట్రాలను బలహీనపరిచే చర్యలను చేపడుతున్న కేంద్రప్రభుత్వ వైఖరినిప్రశ్నించి నీతిఆయోగ్ సమావేశాన్ని బహిష్కరించడం ద్వారాతన నిరసనని గట్టిగానే తెలంగాణముఖ్య మంత్రి కేంద్రప్రభుత్వానికి తెలియచేశారనే భావించాలి. కేంద్ర ప్రభుత్వం ఆశించే నవభారత నిర్మాణం జరిగి ప్రపంచానికే భారత్ విశ్వగురువు కావాలంటే అది రాష్ట్రాలు సాధించే సాధికారతతో అభివృద్ధితోనే సాధ్యమవుతుందని కేంద్రం గుర్తెరిగి రాష్ట్రాల హక్కులను కూడా కాపాడాలి. ●

# ఒక్కరోజులో కరోనా కేసులు 13,272, మృతులు 36

## దేశంలో మొత్తం బాధితులు 4,43,27,890

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్ ఆగస్టు20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 13,272కేసులు నమోదయ్యాయి.36మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,43,27,890కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,36,85,535మంది కోలుకోగా 1,01,166మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,289కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.58 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,80,696కి చేరగా, 79,20,772మంది వరకు కోలుకున్నారు. 1,48,191మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,42,241కి చేరింది. అందులో 66,63,713 మంది కోలుకున్నారు.70,694మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,38,398కి చేరింది. అందులో 39,88,417 మంది కోలుకున్నారు. 40,204మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య 35,62,092కి చేరింది. అందులో 35,17,830 మంది కోలుకున్నారు.38,033 మంది మరణించారు.

## మూడురాష్ట్రాల్లో పెరుగుతున్న 'టమోటా ఫ్లూ'!



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** భారత్‌లో టమోటా ఫ్లూ కేసులు భారీగా పెరు గుతున్నాయని, వైద్యులు అప్రమత్తం కావాలని లాన్సెనట్ జర్నల్‌లో ఒక నివేదికప్రచురితం అయింది.ఈ వైరస్‌వల్లచేతులు కాళ్ల మూతిపై ఎర్రటి దద్దుర్లు వస్తాయని గుర్తించింది. గత మే ఆరవ తేదీ కేరళలోని కొలామ్‌లో తొలిసారి టమోటా ఫ్లూకేసును గుర్తించగా ఇప్పటివరకూ 82 మంది చిన్నారులు ఈవైరస్ బారినపడినట్లు తేలింది. బాధితుల్లో ఐదేళ్లలోపు చిన్నా రులే ఎక్కువగా ఉన్నట్లు లాన్సెట్ నివేదిక వివరించింది. కొవిడ్‌నాలుగోవేవ్ సమయంలో టమోటా ఫ్లూ లేదా టమోటా ఫీవర్ భారత్‌లోని కేరళలో ఐదేళ్లలోపు చిన్నారుల్లో బయటపడిందని లాన్సెట్ జర్నల్ నివేదిక బయట పెట్టింది.ఉదరభాగంలో పేగులకు ఈ వైరస్ సోకుతోంది. అయితే రోగనిరోధకశక్తి ఎక్కువగా ఉండే పెద్దవారిలో ఈవైరల్ లక్షణాలు కనిపించవు. టమోటా ఫ్లూ బాధితులకు జ్వరం, వొళ్లునొప్పులు, కీళ్లవాపు అలసట వంటి లక్షణాలుంటాయని, కొందరు రోగుల్లో వాంతులు, విరోచనాలు, కీళ్ల వాపులు, నొప్పులు కూడా కనిపిస్తాయని తేల్చింది. కేరళలోని కొల్లంలో తొలి సారి గుర్తించిన ఈవైరస్ అంచన్, ఆర్యంకవు, నెడువథూర్‌ప్రాంతాల్లోకూడా కనిపించినట్లు లాన్సెట్ వెల్లడించింది. వీటితోపాటు కేరళ పొరుగురాష్ట్రాలు తమిళనాడు, కర్ణాటక సహా ఒడిశాలోకూడా టమోటాఫ్లూకేసులు వచ్చినట్లు వివరించింది. భువనేశ్వర్ రీజినల్ మెడికల్ రీసెర్చి సెంటర్ ప్రకారం ఒడిశాలో 26 మంది చిన్నారులు టమోటా ఫ్లూ బారినపడ్డారు. ఈరోజు వరకూ కేరళ, తమిళనాడు, ఒడిశామినహా మరే రాష్ట్రాల్లోను ఈకేసులు రాలేదని లాన్సెట్ నివేదిక వివరించింది. ఇది స్వీయనియంత్రణవ్యాధి అని చికిత్సకు ఏవిధమైన ఔషధాలు లేవని తెలిపారు. ప్రమాదకరమైన అంటువ్యాధి అని కూడా హెచ్చరించారు.చిన్నారుల చేతులు,పాదం, నోరు, పెదవులమీద టమోటా ఫ్లూ సోకినట్లు గుర్తించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ కథనం ప్రకారం చాలా సందర్భాల్లో వైరల్ అనారోగ్యం జ్వరం, నోటిలో నొప్పి తోకూడిన పుండ్లు, చేతులు, పాదాలు పిరుదులపై బొబ్బలతో దద్దుర్లువంటివి కనిపిస్తాయని వివరించింది.

## యేడాదిలో అమ్మిందే రూ.350 కోట్లు.. వెయ్యి కోట్లు ఎలా ఖర్చు చేస్తాం: డోలో 650



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కరోనా మహమ్మారి సమయంలో వైరస్ బాధితులకు పారాసెటమాల్ డ్రగ్ 'డోలో 650' మాత్రను సిఫారసు చేసినందుకుగాను వైద్యులకు దాదాపు వెయ్యి కోట్ల రూపాయలు నజరానాగా ఇచ్చారనే వార్తలపై ఆ కంపెనీ స్పందించింది 'డోలో' తయారుదారు మైక్రో ల్యాబ్స్ లిమిటెడ్ కమ్యూనికేషన్స్ వైస్ ప్రెసిడెంట్ జయరాజ్ గోవిందరాజు ఈ ఆరోపణలను నిరాధారం అని ఖండించారు. డోలో-650 మాత్రను రాసేందుకు తయారీ దారులు డాక్టర్లకు రూ.1000 కోట్ల తాయిలాలు ఇచ్చారని, దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఫెడరేషన్ ఆఫ్ మెడికల్ అండ్ సేల్స్ రిప్రజెంటేటివ్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ డివై చంద్రచూడ్, జస్టిస్ ఎఎస్ బోపన్నలతో కూడిన ధర్మాసనం ఇది తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంలో కేంద్రం తన స్పందనను 10 రోజుల్లోగా తెలియచేయాలని సుప్రీం ధర్మాసనంఆదేశించింది. ఈ విషయంపై జయరాజ్ గోవిందరాజు మాట్లాడుతూ, కొవిడ్ టైమ్‌లో డోలో 650 కోసం మేము రూ.1000కోట్లు ఖర్చు చేశామనడంలో వాస్తవం లేదు. ఎందుకంటే గత సం వత్సరంలో అత్యధికంగా అమ్ముడైన ఈ బ్రాండ్ ద్వారా మాకు రూ.350 కోట్లువచ్చాయి. అలాంటిది దీని కోసం మేం వెయ్యికోట్లు ఎలా ఖర్చు చేస్తాం? మేమే కాదు ఏ కంపెనీ కూడా ఒక బ్రాండ్ కోసం అంత మొత్తాన్ని ఖర్చు చేయదు అని స్పష్టం చేశారు. వెయ్యి కోట్ల మొత్తం అనేది తమ కంపెనీ గత కొన్ని సంవత్సరాలుగా మార్కెటింగ్ కోసం చేసిన ఖర్చు అన్నారు. డోలో 650తో పాటు అన్ని రకాల పారాసిటెమాల్ మాత్రల ధరలు నియంత్రణలోనే ఉన్నాయని పేర్కొన్నారు.డోలో 650 మాత్రం దశాబ్దానికిపైగా ప్రసిద్ధ, విశ్వస నీయ బ్రాండ్‌గా మార్కెట్‌లో బ్రాండ్ లీడర్‌గా ఉందని ఆయన అన్నారు. కరోనా సమయంలో ట్రీట్‌మెంట్ ప్రోటోకాల్ ప్రకారం జ్వరాన్ని నిర్వహించే మాత్రగా డోలో 650 మరింత ప్రాచుర్యం పొందిందని అభిప్రాయపడ్డారు. కేవలం డోలో మాత్రలు మాత్రమే కాకుండా విటమిన్ సి, జింగ్‌మాత్రలనుకూడా కొవిడ్‌కాలంలో విస్తృతంగాఉపయోగించారని చెప్పారు.

## ప్రధాని మోడీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కానిస్టేబుల్ సస్పెన్షన్



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ప్రధాని నరేంద్ర మోడీ, మహిళా ఐఎఎస్ అధికారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఓ కానిస్టేబుల్ సస్పెన్షన్‌కు గురయ్యారు. ఈ ఘటన కాన్పూర్లో చోటు చేసుకుంది. కాన్పూర్ క్రైం బ్రాంచ్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అజయ్‌గుప్తా ట్విట్టర్‌లో ప్రధానితో పాటు మహిళా ఐఎఎస్ అధి కారిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. వివాదాస్పద ట్వీట్లు చేసి వాటికి సమా ధానం కూడా ఇచ్చాడు. వీటికి సంబంధించిన స్క్రీన్ గ్రాబ్స్ సోషల్ మీడి యాలో వైరల్ కావడంతో, అధికారులు గుర్తించి విచారణకు ఆదేశించారు. కాన్పూర్ హెడ్ క్వార్టర్స్ కూడా ఈ విషయాన్ని గుర్తించి, ఆ తర్వాత కానిస్టే బుల్‌ను సస్పెండ్ చేసింది. అజయ్ గుప్తా చాలా కాలంగా కమిషరేట్ క్రైం బ్రాంచ్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. ఆగస్టు 14న పోలీసు పతకాలను ప్రక టించగా, పతక జాబితాకు సంబంధించి అజయ్ గుప్తా సోషల్ మీడియాలో కమిషనరేట్ అధికారులు, డిజిపిని ప్రశ్నించాడు. దీనిపై కమిషనరేట్ పోలీ సులు సమాధానం ఇచ్చారు. ఈలోగా అజయ్ పాత ట్వీట్లు బయటపడ్డాయి. వీటిపై స్పందించిన అతను ప్రధానిపైనా, మహిళా ఐఎఎస్ అధికారిపైనా అవమానకర వ్యాఖ్యలు చేశాడు. తన ట్వీట్స్ వైరల్ అయిన విషయం తెలియడంతో అజయ్ తన ట్విట్టర్ అకౌంట్‌ను డిలీట్ చేశాడు. కానీ అప్పటికే వివాదాస్పద ట్వీట్ స్క్రీన్‌షాట్స్, యూఆర్‌ఎల్‌లను అధికారులు సేవ్ చేశారు. విచారణ తర్వాత అడిషనల్ సిపి ఆనంద్ కులకర్ణి అతడిని సస్పెండ్ చేశారు. ఈ విషయంపై పోలీస్ కమీషనర్ జోగ్‌దండ్ మాట్లాడుతూ, ఒక కానిస్టేబుల్ సోషల్ మీడియాలో తన హద్దులు దాటి కొన్ని పోస్టులు పెట్టాడు. ఇది పోలీసు ఉద్యోగం కాబట్టి మాకు కొన్ని పరిమితులు ఉన్నాయి. ఇది మ ప్రవర్తనా నియమాలను ఉల్లంఘించడమే కాబట్టి మేము అతనిని సస్పెండ్ చేసి, శాఖాపరమైన విచారణకు కూడా ఆదేశించాము అని ప్రకటించారు.







# మూడు రాష్ట్రాలను కుదిపేసిన భారీ వర్షాలు, వరదలు

### వరదలకు కొట్టుకునిపోయిన వంతెన
### హిమాచల్‌ప్రదేశ్‌లో నిలిచిన రైలు సర్వీసులు
### విద్యాసంస్థలను మూసేయాలని ఆదేశాలు
### 25 వరకూ భారీ వర్షాలు తప్పవని హెచ్చరికలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** దేశంలోని మూడు రాష్ట్రాల్లో ఆకస్మిక వరదలు ప్రజలను అతలాకుతలంచేసాయి. ఉత్తరాఖండ్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో సంభవించిన భారీ వర్షాలు వరదలకు అనేకమంది నిరాశ్రయుల య్యారు. ఉత్తరాఖండ్‌లో అయితే ఆకస్మికంగా కురిసిన కుంభవృష్టికారణంగా ఒక వంతెన సైతం కొట్టుకుని పోయింది. సాంగ్‌నదిపై నిర్మించిన ఈ వంతెన భారీ వరదలకు కుప్పకూలి కొట్టుకునిపోయింది. ముస్సోరిలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా ఈ ప్రాంతం ఉంది. శనివారం తెల్లవారుఝామున సంభవించిన ఈ కుంభవృష్టి, వరదలకు నలుగురు చనిపోగా మరో పది మంది ఆచూకీ గల్లంతయింది. నదులు గట్లు తెగ కొట్టుకుని వంతెనలు, కాలనీలను ముంచెత్తాయి. గ్వాద్‌గ్రామంలోని రెండుఇళ్లు నేలమట్టం అయ్యాయి. ఏడుగురు కుటుంబీకులు ఈ శిధిలాలకింద చిక్కుకుపోయారు. రెండు మృతదేహాలను వెలికితీసారు. కొథార్‌గ్రామంలో ఒక వృద్ధురాలు ఇంటి శిధిలాలకింద చిక్కుకుని చనిపోయింది. ఇక బినాక్ గ్రామంలో అయితే ఇల్లు కూలడంతో దర్శనిదేవి సమాధి అయిపోయింది. తర్వాత గ్రామస్తులు ఆమె మృతదేహం వెలికితీసారు. అతివృష్టి కాస్తా కుంభవృష్టిగా మారింది. మొత్తం 13 గ్రామాలు పౌరిజిల్లాలో వరదలకు లోనయ్యాయి. అన్ని అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలను మూసివేయాలని జిల్లా అధికారులు ఆదేశాలు జారీచేసారు. తోన్స్ నదిపై నిర్మించిన శివాలయంలోకి వరదనీరుప్రవేశించింది. అలాగే తపకేశ్వర్ గుహల్లోకి కూడా పెద్ద ఎత్తున వరదనీరుప్రవేశించింది. రాయ్‌పూర్‌ప్రాంతంలో తెల్లవారుఝామున 2.15 గంటలకు మేఘాలు గర్జించాయి. సాంగ్ నదిపై థానో వద్ద నిర్మించిన వంతెన కొట్టుకునిపోయింది. ముఖ్యమంత్రి పుష్కరసింగ్ ధామి దెబ్బతిన్నప్రాంతాలను సందర్శించారు. వాహన రాకపోకలను వెంటనే పునరుద్ధరించాలని ఆదేశాలు జారీచేసారు. అవసరమైతే ఆర్మీ సాయం కూడా తీసుకుంటామని చెప్పారు. రాయ్‌పూఐర్ ఎమ్మెల్యే ఉమేశ్‌శర్మ కావు, ఘర్వాల్‌కమిషనర్ సుశీల్‌కుమార్‌లు ఆయన వెంట వచ్చారు. ముస్సోరి ఎమ్మెల్యే గనేష్‌జోషి, డెహ్రాడూన్ కలెక్టర్ సోనికాలుకూడా దెబ్బతినప్రాంతాలను పరిశీలించారు. సుమారు 12 గ్రామాల్లో వరదనీటి బురద పేరుకుని పో యింది. ఉత్తరాఖండ్ లోని మాల్‌దేవ తాన, భుట్సి, తౌలియకతాల్, తాత్యుద్, లవర్ఖా, రినాల్ గఢ్, ధుత్తు, రాగడ్‌గావ్, సర్‌ఖేత్ గ్రామాలు తీవ్రస్థా యిలో దెబ్బతిన్నాయి. దెబ్బ తిన్న గ్రామాల ప్రజలను పంచాయతీ భవనాలు, స్కూళలోకి తరలించారు. అలాగే హిమాచల్ ప్రదేశ్ లోని ఆకస్మికవరదలకు 13 మంది చనిపోగా మరో ఆరుగురు కూడా మృతిచెందారు. వేరు వేరు సంఘటనల్లో వేరువేరు ప్రాంతాల్లో ఈమరణాలు సంభవించినట్లు హిమాచల్‌ప్రభుత్వం ప్రకటించింది. మరో 22 మంది ఈ వరదల్లో చిక్కుకుపోయారు. హారిర్‌పూర్‌జిల్లాలో చిక్కుకుని పోయినవారిని సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఎస్‌డిఆర్‌ఎప్ బృందాలు కృషిచేస్తున్నాయి. జోగిందర్ నగర్, పఠాన్‌కోట్‌రూట్‌లో రైళ్ల రాకపోకలను సస్పెండ్‌చేసారు. కాంగ్రా జిల్లాలోని చక్కి వంతెన దెబ్బతినడంతో ఈచర్యలుచేపట్టారు. ఈ వంతెన ఎంతమాత్రం సురక్షితం కాదని రైల్వే అధికా రులు ప్రకటించారు. ముఖ్యమంత్రి జైరామ్‌ఠాకూర్ మృతుల కుటుంబాలకు సంతాపం ప్రకటించారు. చంబా జిల్లాలో భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడ్డాయి. బానేత్‌గ్రామంలో ఉదయం 4.30 గంటలకు కొండచరియలు విరిగిపడి ముగ్గురు చనిపోయారు. మండి ప్రాంతంలో ఒక బాలిక చనిపోగా మరో 13 మంది కూడా వరదలధాటికి మృతిచెందారు. మండికటోలా ప్రషార్‌రోడ్‌లోని కిలోమీటర్ దూరంలో బాలిక మృతదేహాన్ని గుర్తించి గ్రామానికి తెచ్చారు. ఆమె కుటుంబంలోని ఐదుగురుసభ్యులు కూడా కొట్టుకునిపోయారని అదికారులు తెలిపారు. హిమాచల్‌కు చెందిన బియాస్ నదికి భారీ వరదలు సంభవించాయి. కషన్ గ్రామంలోకూడా కొండచరియలు విరిగిపడటంతో ఎనిమిది మంది కుటుంబీకులు సమాధి అయిపోయారు. మండి జిల్లాలో అనేకరోడ్లు వర్షాలు, వరదలకు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అనేకచోట్ల కొండచరియలు విరిగిపడి రోడ్లపైకి దొర్లుకువచ్చాయి. వాహనాలు కూడా అనేకప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. ఇళ్లలోకి వర్షపునీరుప్రవేశించింది. బాల్, సదర్, తునాగ్, మండి, లమతాచ్ ప్రాంతాల్లో ఇళ్లన్నీ వర్షపునీటితో నిండినట్లు అధికారులు తెలిపారు. హిమాచల్ మండలి జిల్లాలో పాఠశాలలను మూసివేయాలని ఆదేశించారు. చక్కినదిపై నిర్మించిన వంతెనకు రెండు స్తంభాలు కొట్టుకునిపోయాయి. దీనితో మండి నేషనల్ హైవేను మూసివేసారు.

ఈనెల 25వ తేదీవరకూ ఈ వర్షాలుంటాయని వాతావరణశాఖ హెచ్చరించింది. కాంగ్రా, చంబా, మండి, కుల్లు,సిమ్లా, సిర్మాఔర్; సోలన్, హారిర్‌పూర్; ఉనా, బిలాస్‌పూర్‌జిల్లాల్లో భారీ వర్షాలుంటాయని అధికారులు హెచ్చరించారు. అలాగే ఒడిశా తీరప్రాంత గ్రామాలకు కూడా భారీ వర్షాలు వరదల ప్రభావం ఎక్కువగా ఉంది. ఈ గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

# 26/11 తరహా విధ్వంసం చేస్తాం

## ఆరుగురు వ్యక్తులు ముంబయి ఆపరేషన్, ముంబయి ట్రాఫిక్ పోలీస్ వాట్సాప్ నంబరుకు హెచ్చరిక సందేశాలు



**ముంబయి, ఆగస్టు 20:** దేశ ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో 26/11 తరహా దాడులునిర్వహిస్తామని ముంబయి పోలీసులకు పాకిస్తాన్ అంతర్జాతీయ కోడ్‌తో ఉన్న ఒక ఫోన్‌కాల్ రావడంతో నగరం మొత్తం అప్రమత్తం అయింది. కోస్తా తీరం వెంబడి గస్తీని కూడా పెంచారు. తీరం వెంబడి ముంబయి నౌకాదళ అదికారులతోపాటుమొత్తం నిఘాను అప్రమత్తంచేసారు. నగర పోలీస్ కమిషనర్ వివేక్‌ఫన్సాల్కర్ మాట్లాడుతూ 26/11 తరహా దాడులు నిర్వహిస్తామనిఫోన్ కాల్ వచ్చిందని చెప్పారు. దీనితో ముంబయి పోలీస్ శాఖ యాంటి టెర్రిస్ట్ స్క్వాడ్ మొత్తం బరిలోకి దిగింది. పోలీసులకు గత రాత్రి 11.30 గంటలప్రాంతంలో ఒక సందేశం వచ్చిందని, 26/11 తరహా దాడులు తప్పవని ఆ సందేశంలో హెచ్చరికలున్నట్లు కమిషనర్ వెల్లడించారు. 26/11 దాడులునిర్వహించి ఉగ్రవాది అజ్మల్ కసబ్, అల్‌ఖైదా నేత ఆయ్‌మన్ అల్‌జవహారిలకు ప్రతీకారం తీర్చుకుంటామని హెచ్చరికలు చేసినట్లు ఉందని పోలీసులు చెపుతున్నారు. అంతేకాకుండా వారి అనుయాయులు కొందరు ఇప్పటికే భారత్‌లో పనిచేస్తున్నారని కూడా స్పష్టం చేసినట్లు వివేక్ తెలిపారు. ప్రాథమిక ఆధారాలను బట్టిచూస్తే ఈ సందేశాలు పాకిస్థాన్ దేశం కోడ్‌తోనే వచ్చినట్లు నిర్ధారణ అయిందని అన్నారు. ఈ హెచ్చరిక సందేశాలను తీవ్రంగాపరిగణిస్తున్నామని, ముందు తక్షణ దర్యాప్తుకు ఆదేశించినట్లు తెలిపారు. కోస్ట్‌గార్డ్‌తోకలిసి సమన్వయంతో కోస్తా తీరం వెంబడి గస్తీని కూడ ముమ్మరంచేసామన్నారు. ఇందుకోసం సాగర్‌కవచ్ ఆపరేషన్ ప్రారంభించినట్లు తెలిపారు. వొర్లీ పోలీస్ స్టేషన్‌లో ఇందుకు సంబంధించి ముందు కేసునమోదుచేసినట్లు ఫన్సాల్కర్ వివరించారు. ఈ టెక్స్ట్ సందేశాలు ముంబయి ట్రాఫిక్ పోలీసుల హెల్ప్‌లైన్ నంబర్‌కు వచ్చినట్లు ట్రాఫిక్ కంట్రోల్ రూమ్ వొర్లి పోలీస్ స్టేషన్ వద్దనే ఉందని అధికారులు తెలిపారు. ఈ సందేశాల్లో ఆరుగురు ఈ దాడులు కొనసాగిస్తారని చెపితే మరొక సందేశంలో ముంబయిని విధ్వంసంచేసే పథకం అమలవుతోందని వివరించారు. 26/11నాటి గతస్మృతులు గుర్తుకు తెస్తామని హెచ్చరికలుచేసినట్లు తేలింది. 2008 నవంబరు 26వ తేదీ పాక్ ఉగ్రవాదులునిర్వహించిన దాడుల్లో 166మంది చనిపోగా 300 మందికిపైగా తీవ్రగాయాలపాలయిన సంగతి తెలిసిందే.ఇపుడు తాజాగా వచ్చిన హెచ్చరికసందేశాలు రాయగడ్‌కోస్తాకు సమీపంలోనే ఎకె47 తుపాకులతో ఉన్నఅతిపెద్ద మరపడవను స్వాధీనం చేసుకున్న తర్వాత వచ్చాయి.అయితే పడవ స్వాధీనంలో ఎలాంటి ఉగ్రభావజాలంలేదన్నారు.

## చంపేస్తామంటూ కర్ణాటక మాజీ సిఎంకు బెదిరింపు కాల్స్



**బెంగళూరు, ఆగస్టు 20:** కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ ఎమ్మెల్యే, ప్రతిపక్ష నేత సిద్ధరామయ్యను హతమారుస్తామని వచ్చిన బెదిరింపు కాల్స్ పై విచారణకు ఆదేశించినట్లు ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై తెలిపారు. తాను సిద్ధ రామయ్యను కలిశానని, తగిన భద్రతతో పాటు సమగ్ర విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చానని చెప్పారు. ఈ మధ్య కొడగు పర్యటనలో సిద్ధరామయ్య కారుపై గుడ్డు విసిరి, నల్ల జెండాలు ప్రదర్శించిన తర్వాత ఆయన భద్రతపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి స్పందించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంటుందని, దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని సిద్ధరామయ్యకు హామీ ఇచ్చామని సిఎం బొమ్మై తెలి పారు. బెదిరింపు కాల్స్‌కు సంబంధించిన వివరాలు ఇవ్వాలని సిద్ధరామయ్యను కోరానని, వాటిపై సమగ్ర విచారణ జరిపిస్తానని ఆయన మీడియాకు వివ రించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల గురించి డిజిపితో కూడా మాట్లాడినట్లు ఆయన తెలిపారు. ఈ విషయంలో ఎవరూ చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోవద్దు. ఇతరులను రెచ్చగొట్టేలా చట్టాన్ని చేతుల్లోకి తీసుకునేలా ఎవరూ ప్రకటనలు చేయకూడదు. రెండు వర్గాలకీ చెబుతున్నాను. ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఎస్పీలందరికీ ఆదేశాలు ఇవ్వాలని డిజిపిని కోరాను. ఇటీవలి పరిణామాల నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడికి తగిన భద్రతను, అవసరం అయితే అదనపు భద్రత కల్పించాలని ఆదేశించాము అని బొమ్మై చెప్పుకొచ్చారు. అంతకుముందు, సిద్ధరామయ్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ వ్యక్తులు గాంధీని చంపారు, వారు నన్ను వదులుతారా? అని పేర్కొన్నారు. గాంధీని కాల్చిన గాడ్సే ఫొటోకు పూజలు చేస్తున్నారని విమర్శించారు.

# 60 కోట్లు దాటిన ప్రపంచ వైరస్ కేసులు

## 64.70 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, ఆగస్టు 20:** ప్రపంచదేశాల్లో కరోనా ఉధృతి కొనసాగుతోంది. ఒక్కరోజులోనే 5.12 లక్షల కొత్తకేసులు వెలుగుచూసాయి. ప్రతి పదిలక్షల జనాభాలో 77 వేల మందికి కరోనా సోకి వారిలో 830 మంది చనిపోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా కరోనా కేసులు 60 కోట్లను దాటేసాయి. శనివారం నాటికి 60.09కోట్లకుపైగా కరోనా బాధితులున్నట్లు తేలింది. అలాగే మరణాలు సైతం 64.70 లక్షలకు చేరుకున్నాయి. రికవరీలు 57.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.52 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 21.967 కోట్లమందికి కరోనాసోకి వారిలో 18.95 లక్షలమంది చనిపోయారు. మరో 9403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.25 కోట్లకుపైగా నమోదుకాగా మరో 52.68 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో కరోనా బాధితులు 11.32 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.17 లక్షలమంది చనిపోయారు. మరో 9771 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.63 కోట్లకుపైగా నమోదుకాగా మరో 53.11 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 17.94 కోట్లమందికికరోనాసోకి 14.59 లక్షలమంది చనిపోయారు. మరో 13,167 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.06 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.65 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.32 కోట్లకుపైగా బాధితులుంటే వాఇరలో 13.22 లక్షలమంది చనిపోయారు. మరో 10,554 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 8.60 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,57,195 మంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,02,392 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.20 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతుంటే వారిలో 18,677 మంది చనిపోయ3ఆరు. రికవరీలు 1.16 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 3,02,075 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో ఐసియుల్లోనే కొనసాగుతున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.

## మొగదిషు పార్క్ హయత్‌పై మిలిటెంట్ల దాడి



**మొగాదిషు,(సోమాలియా), ఆగస్టు 20:** సోమాలియా రాజధాని మొగాదిషులో అల్‌ఖైదా సంబంధిత మిలిటెంట్లు ఒక హోటల్‌పై దాడిచేసి మొత్తం అధికారులందరినీ తమ అధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేయడంతో సైన్యం, పోలీస్ సంయుక్తంగా అడ్డుకు న్నాయి. అయితే మిలిటెంట్లు ఇప్పటికీ దాడులకు పూనుకుం టున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. సోమాలియాలోని అల్‌షబాబ్ మిలిటెంట్లు గడచిన దశాబ్ద కాలంగా ప్రభుత్వాన్ని పడగొట్టి తమ అధికారంతో ఇస్లామిక్ చట్టాలతో పాలన కొనసాగించేదిశగా పథక రచనచేస్తున్నారు. కాగా శనివారం జరిగిన ఈ పార్క్ హయత్ హోటల్ దాడిలో 12 మంది చనిపో యారు. వీరంతా అమాయక పౌరులని నిఘా అధికారి మహ్మద్ ధృవీకరించారు. శుక్రవారం రాత్రినుంచే ఈపేలుళ్లు ప్రారంభం అయ్యాయని, తుపాకుల కాల్పులమోత రాజధానిలో శనివారం ఉదయం వరకూ కొనసాగింది. అనేకచోట్ల పేలుళ్ల శబ్దాలు మరింతగా వినిపించాయని, అయితే ప్రభుత్వ దళాలు మాత్రం పార్క్ హయత్ హోటల్‌ను మళ్లీ తమ అధీనంలోకి తీసుకున్నట్లు ప్రకటించాయి. ఈ దాడిలో హోటల్‌లో అత్యధిక భాగం తీవ్రంగా దెబ్బతిన్నది. గత మేనెలలో అధ్యక్షుడుగా హసన్ షేక్ మహ్మద్ బాద్యతలు స్వీకరించిన తర్వాత జరిగిన పెద్ద దాడిగా చెపుతున్నారు. అల్‌ఖైదా అనుబంధంగా ఉన్న అల్‌షబాబ్‌గ్రూప్ ఈ దాడులకు తామే కారకులమని ప్రకటించింది. జీహాదిగ్రూప్‌ప్రకటనలు పరిశీలించే సైట్ ఇంటెలిజెన్స్‌గ్రూప్ అల్‌ఖైదా అనుబంధ సంస్థ ప్రకటనను విశ్లేషించింది. దాడిలో దెబ్బతిన్న హయత్ హోటల్ ప్రభుత్వ అదికారులు, ప్రజాప్రతినిదులు అత్యధికంగా బసచేసే హోటల్. ఈదాడిలో వారిలో ఎవరైనా పట్టుబడిందీ లేనిదీ వివరాలు తెలియరాలేదు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అపశ్రుతి..

**లక్నో, ఆగస్టు 20:** శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. ఆలయంలో అర్ధరాత్రి కిక్కిరిసిన భక్తుల రద్దీతో ఊపిరాడక ఇద్దరు మృతి చెందిన విషాద సంఘటన ఉత్తరప్రదేశ్‌లోని మధురలో చోటు చేసుకుంది. వేడుకల్లో భారీ రద్దీ కారణంగా ఊపిరాడక ఇద్దరు మృతి చెందినట్లు పోలీసులు శనివారం తెలిపారు. బాంకే బీహారీ ఆలయంలో అర్ధరాత్రి వేడుకల సందర్భంగా ఈ ఘటన చోటు చేసుకుందని తెలిపారు. ఆలయంలోంచి బయటకు వచ్చే మార్గంలో ఒక భక్తుడు స్పృహతప్పి పడిపోయాడు. దీని కారణంగా భక్తుల రాకపోకలను పరిమితం చేశారు. వారి రద్దీ ఎక్కువగా ఉండడంతో ఆవరణలో ఉన్న చాలా మంది ఊపిరాడక ఇబ్బందులుపడ్డారు. పూర్తి వివరాల్లోకి వెళితే.. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయానికి భక్తుల సంఖ్య ఆకస్మాత్తుగా పెరిగింది. హారతి ఇచ్చే సమయంలో ప్రజలు కాంప్లెక్స్‌కు భారీగా చేరుకోవడంతో ఆ ప్రాంతం కిక్కిరిపోయింది. దీంతో ఊపిరాడక ఇద్దరు భక్తులు చనిపోయారు. ఇద్దరిలో ఒకరు మహిళగా చెప్పారు. మధుర సీనియర్ పోలీస్ అభిషేక్ యాదవ్ ఈ ఘటనలో మరో ఆరుగురు గాయపడినట్లు వెల్లడించారు. వారికి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు. అంతకుముందు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మధురలోని కృష్ణ జన్మభూమి ఆలయాన్ని సందర్శించారు. శ్రీ మహా విష్ణువు ఎనిమిదవ అవతారమైన శ్రీకృష్ణుని జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రతిసంవత్సరం జన్మాష్టమిని ఘనంగా జరుపుకుంటారు.

## హాస్టల్ బాలికతో మురుగునీరు తాగించిన వార్డెన్ పోలీసులకు ఫిర్యాదులు చేసిన తల్లి

**రాంచి, ఆగస్టు 20:**జార్ఖండ్ రాష్ట్రం గర్వాజిల్లాలోని కస్తూర్బా గాంధీబాలికా ఆవాసీయ విద్యాలయ ప్రభుత్వ గురుకులపాఠశాలలో తమ కుమార్తెను కాలువలో నీరుతాగాలని హాస్టల్ వార్డెన్ డిమాండ్ చేసినట్లు బాలిక తల్లితండ్రులు ఆరోపించారు. ఏడో తరగతి చదువుతున్న కంచన్ కుమారిని హాస్టల్ వార్డెన్‌సుమన్ అగర్వాల్ వేధించినట్లు బాధితురాలి తల్లి కౌసల్యాదేవి ధుర్కిపోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. ఈనెల 16న తన కుమార్తె అస్వస్థతకు లోనయిందని, నిద్రపోతున్న సమయంలో వార్డెన్ సాయంత్రం 4 గంటల సమయంలో ఆమెను నిద్రలేపి గొడవచేసారని బాధితురాలి తల్లి ఆరోపించింది. ఆమె కంచన్‌ను కర్రతో పదేపదే కొట్టిందని ఆమె స్పృహతప్పిపడిపోయే సమయంలో పక్కనే ఉన్న కాలువలోని నీటిని బలవంతంగా తాగించిందని ఫిర్యాదుచేసింది. హాస్టల్ కుక్‌ద్వారా ఈ సమాచారం తెలిసిందని కౌసల్య తన ఫిర్యాదులో వెల్లడించింది. వార్డెన్ ఈ ఆరోపణలన్నీ నిరాధారం అని కొట్టివేసింది. ఆ అమ్మాకి స్కూలులో క్షుద్రపూజలగురించి మాట్లాడి దెయ్యం పట్టినట్లు ప్రవర్తిస్తూ ఇతర విద్యార్థులను భయపెట్టేదని, ఆమెపై పలువురు ఫిర్యాదులుచేసారని, తాను ఎదురుపడితే మూర్ఛపోయినట్లు నటించిందని ఇతర విద్యార్థులు మురికి కాల్వ నుంచి నీరు తీసుకురావాలని ఆడిగారని, కానీ ఆమెను బలవంతంగా తాగించలేదని వార్డెన్ సుమన్ అగర్వాల్ వెల్లడించింది. అయితే ఈఘటనపై ముగ్గురు అధికారులతో కమిటీ ఏర్పాటుచేసి తక్షణమే నివేదిక ఇవ్వాలని, దోషులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని గార్వాజిల్లా డిసి రమేష్ గోలప్ చెప్పారు.

### పశువుల అక్రమ రవాణా కుంభకోణం కేసు

## టిఎంసి నేత అనుబ్రతాకు బెయిల్ నిరాకరించిన కోర్టు

**కోల్‌కతా, ఆగస్టు 20:** తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు అనుబ్రతా మండల్‌ను పశువుల అక్రమ రవాణా ఆరోపణలతో సిబిఐ ఆరెస్టు చేసింది. ఆయన బెయిల్ కోరగా కోర్టు తిరస్కరించింది. మరోవైపు సిబిఐ ఆగస్టు 24వరకు నాలుగు రోజుల పాటు తమ కస్టడీకి ఇమ్మని కోరింది. అనుబ్రత సాక్ష్యాలు తారు మారు చేయగల సమర్థుడని, అతనికి బెయిల్ ఇస్తే కేసును నిర్వీర్యం చేసేందుకు భారీ ఎత్తున అక్రమాలకు పాల్పడతాడని కేంద్ర ప్రత్యేక దర్యాప్తు సంస్థ పేర్కొంది. పదిసార్లు సమన్లు జారీచేశామని,మొదటినుండి కూడా అనుబ్రతమండల్ సహాకరించలేదని సిబిఐ లాయర్ అన్నారు.


मौलाना आज़ाद नेशनल उर्दू यूनिवर्सिटी مولانا آزاد نیشنل اُردو یونیورسٹی
MAULANA AZAD NATIONAL URDU UNIVERSITY
(A Central University established by an Act of Parliament in 1998)
Accredited with "A" Grade by NAAC

డైరెక్టొరేట్ ఆఫ్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్
ప్రవేశ ప్రకటన-2022-23 సెషన్ జులై, 2022నకు చేర్పు ప్రకటన

నీ దిగువ పేర్కొనబడిన జులై 2022 యందు ప్రారంభమయ్యే దూర విద్యా ప్రోగ్రామ్‌లు-2022-23 అకడమిక్ సెషన్ కోసం మా యొక్క మునుపటి ప్రవేశ ప్రకటన తేది: 31.07.2022నకు కొనసాగింపుగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానింపబడుచున్నవి:

M.A. (హిస్టరీ) M.A. (హిందీ) M.A. (అరబిక్)

దిగువ ప్రోగ్రామ్‌లకు కూడా ఆన్‌లైన్ దరఖాస్తులు తీసుకొనబడుచున్నవి. **M.A. (ఉర్దూ), M.A. (ఇంగ్లీషు), M.A. (ఇస్లామిక్ స్టడీస్), B.A., B.Com, డిప్లొమా ఇన్ జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్స్, డిప్లొమా ఇన్ టీచ్ ఇంగ్లీషు, సర్టిఫికెట్ ఇన్ ఫంక్షనల్ ఇంగ్లీషు, సర్టిఫికెట్ ఇన్ ప్రొఫిషియెన్సీ ఇన్ ఉర్దూ త్రూ ఇంగ్లీషు).**

ప్రాస్పెక్టస్ మరియు ఆన్‌లైన్ దరఖాస్తులు **manuu.edu.in/dde**. **(అడ్మిషన్ పోర్టల్ manuuadmission.samarth.edu.in)**. పై లభ్యంగా గలవు. ఫారమును ఆన్‌లైన్ మరియు రిజిస్ట్రేషన్‌తోపాటుగా అన్ని ధృవపత్రాలను పరిశీలించిన మీదట సమర్పించవలెను మరియు ప్రోగ్రామ్ ఫీజుకు జులై, 2022 ప్రాస్పెక్టస్‌తో తెలుపబడిన విధంగా చెల్లించవలెను. ఇతర వివరములకు అభ్యర్థులు స్టూడెంట్ సపోర్ట్ యూనిట్ (SSU) హెల్ప్‌లైన్లు 040-23008463 లేదా 040-23120600 (ఎక్స్‌టెన్షన్ 2207 & 2208) మరియు టోల్‌ఫ్రీ నెం.18004252958లను ఉ.9.00 గం.ల నుండి సా.7.00 గం.ల వరకు సంప్రదించవచ్చును.

ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు చివరి తేది **20 అక్టోబరు, 2022** మరియు అడ్మిషన్ ఫీజు చెల్లింపునకు **31 అక్టోబరు, 2022న 23:59 గం.లకు** ముందుగా ఉంటుంది.

డైరెక్టరు, DDE manuu.edu.in/dde రిజిస్ట్రారు

# గణేశ వేడుకలపై మొదలైన పోలీసుల సన్నాహాలు

## పోలీసులకు మార్గనిర్దేశకాలు జారీ
## ట్రైకమిషనరేట్లలో ముమ్మర కసరత్తులు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ఈ నెల 31న మొదలుకానున్న గణేశ చవితివేడుకలకు రాష్ట్రవ్యాప్తంగా పోలీసులు సన్నాహాలు చేయసాగారు. గణేష్ ఉత్సవాల హడావిడి ట్రైకమిషనరేట్లలోనే ఎక్కువగానే వుండడం తెలిసిందే. అయితే ఇతర ప్రాంతాలలోనూ ఇక్కడిలా కాకున్నా కొంత ఎక్కువగానే వుండడం విదితమే. గణేశ చవితి వేడుకలకు ఇంకా పది రోజుల సమయం వున్నప్పటికీ విగ్రహాల ఏర్పాటు, మండపాల నిర్మాణం, నిమజ్జనం సాగే మార్గం, నిమజ్జనం జరిగే ప్రాంతాల వివ రాల సేకరణలో పోలీసులు బిజీగా వున్నారు. ఈ విషయంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పోలీసులు ముందున్నారని చెప్పాలి. ఇప్పటికే సాటి సర్కారు విభాగాలతో పాటు ఆయా ప్రాంతాల ఉత్సవ కమిటీలతో ట్రై కమిషనరేట్ల అధికారులు సమావేశాలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించసాగారు. కాగా గ ణేష్ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్‌ను వాడడంపై గత ఏడాది ఆగ్రహం వ్యక్తం చేసి, ఆంక్షలతో అనుమతి ఇచ్చిన హైకోర్టు ఈసారి దీనిపై ఎలా స్పందిస్తుందో నని అధికారుల్లో ఆందోళన నెలకొనగా భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు మాత్రం తాము కచ్చితంగా ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేస్తామని ఖరాకండిగా చెబుతున్నారు.

రాష్ట్ర పోలీసు, పౌర యంత్రాంగాలకు అతిపెద్ద సవాల్ అంటే గణేష్ ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయడమనేది అందరికి తెలిసిందే. ఇందులో పోలీసు శాఖది కీలక మైన పాత్ర అనేది విదితమే. ముంబాయి తరువాత అంతటి స్థాయిలో వేడుకలు జరిగేది హైదరాబాద్‌లోనే కావడం గమనార్హం. ఈ ఉత్సవాలు మొదలవడం ఒక ఎత్తు యితే చివరి రోజు నిమజ్జనం సందర్భంగా ఎక్కడా చిన్నపాటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేయడం మరో ఎత్తు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నిచోట్ల చిన్నా పెద్ద విగ్రహాలు కలుపుకుంటే రమారమి పది లక్షల విగ్రహాల వరకు ప్రతిష్టించే వీలుందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పెద్ద విగ్రహాలు 40 నుంచి 50 వేల వరకు వుండే వీలుంది. వీటిలో సగం వరకు ట్రై కమిషనరేట్లలోనే వుండడడం విశేషం. ఇక విగ్రహాల నిమజ్జనం కోసం ఆయా ప్రాంతాలలోని చెరువులు, కుంటను ఇప్పటికే పౌర విభాగాల అధికారులు సిద్ధం చేయసాగారు. వీటిలోని పూడికను తొలగించడం, ఎక్కువ విగ్రహాలు నిమజ్జనం అయ్యేలా చూడడం ఇందులో ఒకటి. జంట నగరా లు, శివార్ల వరకు వస్తే ట్యాంక్‌బండ్‌లో మెజారిటీ విగ్రహాలు నిమజ్జనం అవుతుంటాయి. అధికారిక లెక్కల ప్రకారం 25 వేల నుంచి 30 వేల విగ్రహాలు ట్యాంక్‌బండ్ లో నిమజ్జనం అవుతుందని చెబుతున్నా అనధికార లెక్కల ప్రకారం ఈ సంఖ్య లక్ష వరకు వుంటుందని అంచనా. ఇందులో సగానికి పైగా చిన్న విగ్రహాలే వుండడం గ మనార్హం. ఈ విగ్రహాలను లెక్కలోకి తీసుకోరు. భారీ విగ్రహాల నిమజ్జనం కోసం ట్యాంక్‌బండ్ చుట్టూ గల మూడు మార్గాలలో ప్రత్యేకంగా భారీ క్రేన్లను ఏర్పాటు చేస్తుం డడం విదితమే. ఇదంతా చవితి ఉత్సవాలు మొదలైన తరువాత జరిగే వ్యవహారమే అయినా దీని కోసం ఇప్పటి నుంచే నీటిపారుదల శాఖ కసరత్తులు మొదలు పెట్టిం ది. ట్యాంక్‌బండ్ తరువాత మీర్ ఆలం ట్యాంక్, సరూర్ నగర్ చెరువు, సఫిల్‌గూడ చెరువుతో పాటు శివార్లలోని పలు చెరువులు, కుంటలు ప్రత్యేకంగా ఏర్పాటు చేయ సాగారు. గత ఏడాది హైకోర్టు జారీచేసిన ఆంక్షల నేపథ్యంలో శివార్లలో ప్రత్యేకంగా 293 ప్రాంతాలలో కుంటలను సర్కారు ఏర్పాటు చేసినా ఇవి నిమజ్జన అవసరాల ను ఏ మేరకు తీర్చగలుగుతాయనేది చూడాల్సి వుంది. ఇక చివరి రోజు నిమజ్జనం విషయానికి వస్తే శివార్లలోని బాలాపూర్ నుంచి మొదలయ్యే ఉత్సవాలు ట్యాంక్‌బం డ్ వరకు సాగి ముస్తుంది. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌కు ఇతర ప్రాంతాల నుంచి కూడా ఊరేగింపులు వస్తుంటాయి. గణేష్ చవితి ఉత్సవాల నేపథ్యంలో ఏర్పాట్ల కోసం పోలీసులు వరుసగా సమావేశాలు నిర్వహించడంలో బిజీగా వున్నారు. పౌర విభాగాల అధికారులు, గణేష్ నిర్వాహక పెద్దలతో సమావేశాలు నిర్వహిస్తూ ఏర్పాట్లను పర్యవేక్షించడంలో పోలీసులు తలమునకలవుతున్నారు. గణేష్ వేడుకలు సాఫీగా ముగిస్తే పోలీసులకు పెద్ద తలభారం తప్పినట్లుగా చెప్పాలి.

### ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనంపై హైకోర్టు స్పందనేమిటో?

ఇదిలావుండగా ట్యాంక్‌బండ్‌లో గణేష్ విగ్రహాల నిమజ్జనంపై గత ఏడాది హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేయడం తెలిసిందే. గత ఏడాది ట్యాంక్‌బండ్‌లో గణేశ విగ్రహాల నిమజ్జనం విషయంలో చివరి వరకు సస్పెన్స్ సాగడం తెలిసిందే. అయితే చివరకు రెండు రోజుల ముందు హైకోర్టు ఆంక్షలతో ఈ ఒక్కసారికి అనుమతి ఇస్తున్నట్లు చెప్పడంతో సర్కారు ఊపిరి పీల్చుకుంది. వచ్చే ఏడాది అంటే 2022 నాటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని సర్కారు కోర్టుకు చెప్పిం ది. అయితే ఈ ఏడాది రానే వచ్చింది. గణేశ విగ్రహాల నిమజ్జనం విషయంలో ట్యాంక్‌బండ్‌కు ప్రత్యామ్నాయంగా ఇతరచోట్ల ఏర్పాట్లు ఏమేరకు వున్నాయనేది అధికారులు ఇప్పటి వరకు వెల్లడించలేదు . ఆఖరుకు గణేష్ ఏర్పాట్లపై ఇటీవల సర్కారు నిర్వహించిన అధికారిక సమావేశాల్లో ఈ అంశం తప్ప ఇతర అంశాలన్నింటిపైనా అధికారులు మాట్లాడారు. దీనిపై పో లీసులు కూడా మౌనంగా వున్నారు. గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లో నిమజ్జనం చేస్తారా...? లేదా..? అనే దానిపై తాము ఇప్పుడే ఏమీ చెప్పలేమని అంటున్నారు. మరోవైపు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నేతలు మాత్రం గణేష్ విగ్రహాలను ట్యాంక్‌బండ్‌లోనే నిమజ్జనం చేస్తామని తేల్చి చెప్పింది. గత ఏడాది సర్కారు హైకోర్టుకు ఇచ్చిన హామీ మేరకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయలేదని, చెరువులు, కుంటలు వున్నా ఇవి ఏమాత్రం తమ అవసరాలను తీర్చలేవని వారు చెబుతున్నారు. ఈ విష యంలో ప్రభుత్వమే ఏదో ఒకటి నిర్ణయం తీసుకుని కోర్టును ఒప్పించాలని వారంటున్నారు.

## వరవరరావు అభ్యర్ధనను తిరస్కరించిన ముంబయి కోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** విరసం నేత వరవరరావుకు ముంబయి ఎన్ఐఎ కోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. కోరేగాం కుట్ర కేసులో నిందితుడుగా వరవరరావు ఉండడం తెలిసిందే. ఈ కేసులో ఇటీవలే సుప్రీంకోర్టు వరవరరావుకు పూర్తి బెయిలు మంజూరు చేయడంతోపాటు ముంబయి దాటి వెళ్లకూడదనే షరతు విధించడం తెలిసిందే. అయితే అనారోగ్య కారణాల వల్ల హైదరాబాద్‌కు వెళ్లేందుకు తనకు అను మతిం చాలని వరవరరావు ముంబయి ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటి షన్‌ను పరిశీలించిన ఎన్ఐఎ కోర్టు దీనిని డిస్మిస్ చేసింది. ముంబయిలో వైద్యసేవలు ఖర్చుతో కూడుకున్నదని, హైదరాబాద్‌లో తక్కువ ఖర్చుతో వైద్యసేవలు లభిస్తాయని వరవరరావు తరపు న్యాయవాది కోర్టులో వాదించారు. మొదట ఇదే పిటిషన్‌ను వరవం౯రావు తరపు న్యాయవాది సుప్రీంకోర్టులో దాఖలు చేయగా దీనిపై ఎన్ఐఎ కోర్టుకు వెళ్లాలని అక్కడి ధర్మాసనం పేర్కొంది. ఈ నేపథ్యంలో వరవరరావు తరపు న్యాయవాది ముంబయి ఎన్ఐఎ కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా దానిని న్యాయస్థానం తిరస్కరించింది.

## విద్య, వైద్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలి

తెలంగాణ పౌర స్పందన వేదిక

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగా లకు బడ్జెట్‌లో తగిన నిధులను కేటాయించాలని తెలంగాణ పౌరస్పందన వేదిక డిమాండ్ చేసింది. విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని వేదిక రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్సీ అలుగుబెల్ల నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం రాధేశ్యాం డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అధ్యక్షతన శనివారం జరిగింది. సమావేశంలో పలు తీర్మానాలు చేసినట్టు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు 10 శాతం, వైద్యానికి 6 శాతం చొప్పున కేటాయించి.. అట్టి నిధులను రాష్ట్రాలకు నేరుగా అందించాలన్నారు. నూతన విద్యా విదానం-2020ని రద్దు చేసి రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా నూతన విద్యా విధానాన్ని రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్‌లో విద్యకు 20 శాతం, వైద్యానికి 12 శాతం నిధులు కేటాయించాలని తీర్మానం చేసినట్టు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరతను తీర్చాలి సర్వీస్ పర్సన్స్‌ను నియమించాలన్నారు. స్కూల్ గ్రాంట్ విడుదల చేయాలని.. మధ్యాహ్న భోజన కార్మికులకు నెలకు రూ. 3000 చొప్పున రాష్ట్ర ముఖ్యమంత్రి శాసనసభలో ప్రకటించిన ప్రకారం పెంచి, ఉత్తర్వులు జారీ చేయాలన్నారు. మన ఊరు- మన బడి కార్యక్రమానికి అవసరమైన నిధులు కేటాయించి పనులను డిసెంబర్‌లోగా పూర్తి చేయాలన్నారు.

## సెప్టెంబర్ 9 నుండి సింగరేణిలో నిరవధిక సమ్మె

**హైదరాబాద్, అగస్టు 20, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో సెప్టెంబర్ 9వ తేదీ నుండి కార్మికులు నిరవధిక సమ్మె చేయనున్నారు. సింగరేణిలో పనిచేస్తున్నన కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని, సంస్థ లాభాల్లో వాటా ఇవ్వాలని తదితర డిమాండ్లపై గతం నుండి యాజమాన్యానికి విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ డిమాండ్లపై దఫ దఫాలుగా యాజ మాన్యంతో చర్చలు జరిపినా వేతనాలు పెంచడం లేదని వాపోతున్నారు. కాంట్రాక్టు కార్మికుల డిమాండ్లను పట్టించుకోకపోవడంతో గత్యంతరం లేక సమ్మెకు వెళ్లాల్సి వస్తోందని కార్మిక సంఘాల జెఏసి వెల్లడించింది.

## కానిస్టేబుల్ ఇంట్లో తూటాల లభ్యంపై దర్యాప్తు వేగవంతం

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న ప్రకాష్ అనే హెడ్ కానిస్టేబుల్ ఇటీవల ఆరువేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. ఏసీబీ పోలీసులు ప్రకాష్ ఇంట్లో సోదాలు చేపట్టగా నాలుగున్నర లక్షల నగదు, 41 తూటాలు లభ్యమయ్యాయి. 9 ఎంఎం తుపాకీకి సంబంధించిన ఒక తూటా, 303 వెపన్‌కు సంబంధించినవి 40 తూటాలు ఉన్నాయి. వీటన్నింటిని స్వాధీనం చేసుకొని పట్టణ పోలీస్ స్టేషన్‌లో నిందితుడు ప్రకాష్‌పై కేసు నమోదు చేశారు. ప్రకాష్ ఇంట్లో దొరికిన బుల్లెట్లపై ఇటు పోలీసు వర్గాల్లో పట్టణంలో చర్చనీయాంశమైంది.



ఎసిబికి చిక్కిన కానిస్టేబుల్ ప్రకాష్(ఫైల్)

### తూటాలు ఎక్కడివి అనే కోణంలో దర్యాప్తు వేగవంతం

ఏసీబీకి చిక్కిన హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ ఇంట్లో దొరికిన తూటాలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. అన్ని తూటాలు కొద్ది సంవత్సరాలుగా నింది తుడి దగ్గర ఎందుకు ఉన్నాయనే విషయంపై ఆరా తీస్తున్నారు. గతంలో అతను పని చేసిన ప్రాంతాలలో ఆయన పనితీరుపై సమాచారాన్ని సేకరించే పనిలో ప్రత్యేక పోలీసు టీం నిమగ్నమైంది. లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడిన దానికంటే బుల్లెట్లు కలిగి ఉండడం పెద్ద నేరం కాబట్టి తీవ్రవాదులు, ఉగ్రవాదులపై పెట్టిన కేసులు పెట్టే అవకాశం ఉంది. నగదు బుల్లెట్ల లభ్యంపై పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటేష్‌ను వార్త వివరణ కోరగా దర్యాప్తు వేగవంతం చేశామని త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

## మేము ఎక్కడికీ పోము.. చచ్చే వరకు కాంగ్రెస్‌లోనే

కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో గెలువడం ఖాయమని కాంగ్రెస్ సీనియర్ నేత వి.హనుమంతరావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి బిజెపిలోకి ఎందుకు వెళుతున్నారో తెలియదన్నారు. పాలవనపై కూడా జిఎస్‌టి వేసిన బిజెపికి ఓట్లు వేస్తారా? అంటూన ప్రశ్నించారు. మేము ఎక్కడి పోము, సచ్చే వరకు కాంగ్రెస్‌లోనే ఉంటామన్నారు. కాంగ్రెస్ నేతల మధ్య మనస్పర్ధలు పోవాలని, ఏవైనా ఉంటే ఢిల్లీ పెద్దలు నేతల సమస్యలు తెలుసుకుని తీర్చాలన్నారు. అందరిని పార్టీ నుంచి పంపించే ఆలోచన మంచిది కాదన్నారు. ఎవరైనా సమస్యలు చెబితే వారు పార్టీ మారుతారని పార్టీ నేతలే ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఇది ఎంత వరకు సమంజసం అన్నారు. ఈ విషయంలో ఢిల్లీ పెద్దలు దృష్టిసారించాలన్నారు.

## కేంద్రమంత్రి అమిత్‌షా సభతో టిఆర్ఎస్‌లో వణుకు మొదలైంది

బిజెపి అధికార ప్రతినిధి రాణీరుద్రమదేవి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్, టిఆర్ఎస్, సిపిఐలు మునుగోడులో మూకుమ్మడిగా కుట్ర చేస్తున్నాయని బిజెపి అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి అన్నారు. శనివారం బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అమె మాట్లాడారు. కేంద్ర మంత్రి



అమిత్ షా సభతో టిఆర్ఎస్‌లో వణుకు ప్రారంభమైందని ఎద్దేవా చేశారు. తమ అస్థిత్వాన్ని దెబ్బ తగులుతుందన్న భయంతో కెసిఆర్ ప్రజాదీవెన సభను ఏర్పాటు చేశారన్నారు. దొంగే దొంగా దొంగా అన్నట్లుగా రేవంత్‌రెడ్డి వ్యవహారం ఉందన్నారు.

ప్రజాస్వామ్య విలువలు గురించి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. తెలంగాణను చంద్రబాబు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టిన వ్యక్తి రేవంత్‌రెడ్డి అంటూ విమర్శించారు. నోట్లతో ఓటను కొనుగోలు చేస్తూ దొరికిన దొంగ రేవంత్ అన్నారు. తెలంగాణ, మునుగోడు ప్రజల కాళ్లు మొక్కి రేవంత్ క్షమాపణలు అడగాలని డిమాండ్ చేశారు. లోపాయికారి ఒప్పందంలో భాగంగా టిఆర్ఎస్‌కు లాభం చేకూర్చేలా టిపిసిసి ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

సొంత పార్టీ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసిందన్నారు. టిఆర్ఎస్, కాంగ్రెప్ పాపాలకు పరిహారం ఇచ్చేందుకు మునుగోడు ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ప్రజలు తిరగబడి తంతారన్న భయంతోనే కెసిఆర్ నాలుగువేల కార్లతో మునుగోడు వెళ్తున్నారన్నారు. మునుగోడు సమస్యలు తీర్చాతానన్న కెసిఆర్ హామికి నాలుగేళ్ల సమయం పట్టిందన్నారు.

## అనుమానంతో భార్య గొంతుకోసి హత్య

నిందితుడి అరెస్ట్

**హైదరాబాద్ (ఉప్పల్), ఆగస్టు 20, ప్రభాతవార్త :** భార్యపై అనుమానంతో ఓ వ్యక్తి గొంతు కోసి హత్య చేసిన సంఘటన ఉప్పల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్ఐ వెంకట్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఉప్పల్ కురుమ నగర్‌లో నివసించే పుస్తకాల దీపక్‌కుమార్ (42) రియల్ ఎస్టేట్ వ్యాపారంచేసి జీవనం సాగిస్తుంటాడు. ఇతనికి ఎన్టీపిసి చెందిన కంది చంద్రయ్య రెండో కుమార్తె పుస్తకాల దివ్య(31)తో 12 ఏళ్ల క్రితం పెళ్లి జరిగింది. వీరికి అనంత్ కుమార్(10), దిషిత(8) కుమార్తె ఉన్నారు. అయితే కొంతకాలంగా భార్య భర్తల మధ్య గొడవలు జరుగుతున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదే క్రమంలో దివ్య కొద్దిరోజులు భర్తకు దూరంగా వెళ్లి తల్లిదండ్రుల వద్ద ఉన్నట్లు తెలిపారు.

అయితే ఆమెపై అనుమానంతో నిత్యం వేధించేవాడని, కుటుంబ సమస్యలు కూడా తోడుకావడంతో నిత్యం గొడవలు జరుగుతున్నాయని తెలిపారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి ఇంట్లో భార్యభర్తలు గొడవపడగా ఇంట్లో ఉన్న కత్తితో భార్య గొంతుకోసి దారుణంగా హత్య చేసి నట్లు తెలిపారు. పిల్లలు గమనించి కేకలు వేయగా, చుట్టుపక్కల వారు వచ్చి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు.

నిందితుడు దీపక్‌కుమార్ పోలీసులు ఎదుట లొంగిపోయినట్లు తెలిపారు. అర్థిక సమస్యలు, అనుమా నంతోనే హత్యచేసి ఉండవచ్చని పోలీసులు పేర్కొంటున్నారు. ఎసిపి నరేష్‌రెడ్డి, సిఐ గోవిందరెడ్డి తదితరులు ఘటనాస్థలాన్ని సందర్శించి వివ రాలు సేకరించారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేశాభివృద్ధిలో కులమతాలకు అతీతంగా భాగస్వాములు కావాలి

● కేంద్ర మాజీమంత్రి సల్మాన్ ఖుర్షీద్ పిలుపు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** దేశభక్తిఅంటే కేవలం జాతీయ జెండాను ఎగురువేయడమే కాదని, మనగుండెల్లో దేశభక్తిని నింపుకోవాలని ఇండియన్ ముస్లిం ఫర్ సివిల్ రైట్స్ (ఐఎంసిఆర్) ప్రతినిధులు, కేంద్ర మాజీమంత్రి సల్మాన్ ఖుర్షిద్ అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, కుల మతాలకు అతీతంగా దేశ అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు.





ప్రెస్‌క్లబ్‌లో మాట్లడుతున్న కేంద్ర మాజీమంత్రి సల్మాన్ ఖుర్షీద్, మాజీ ఎంపి అజీజ్‌పాషా తదితరులు

ఈ మేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎంపి సయ్యద్ అజీజ్‌పాషా, నెహ్రూ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రతినిధి డాక్టర్ ఆజాంబైగ్, సుప్రీంకోర్టు న్యాయవాది ఫజల్ ఆయుబీ, మాజీ ఎంపి మహ్మద్ అదీబ్, సెంట్రల్ వాటర్ రిసోర్స్ మాజీ చైర్మన్ మసూద్ హుస్సేన్, హెల్ప్ హైదరాబాద్ ప్రెసిడెంట్ ఎస్‌జిఎం ఖాద్రీ, సామాజిక కార్యకర్త కనెల్ జప్రి, ఐఎంసిఆర్ జాతీయ కన్వీనర్ జాబిద్ ఖాద్రీలతో కలిసి సల్మాన్ ఖుర్షీద్ మాట్లాడుతూ దేశ ప్రజలంతా కలిసిమెలిసి ఉండేలా, రాజ్యాంగ పరిరక్షణ, భారతదేశ అభివృద్ధికి ఇండియన్ ముస్లిమ్స్ ఫర్ సివిల్ రైట్స్ కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ముం బయి, కోలకతా, జైపూర్ తదితర నగ రాల్లో పర్యటించి సమావేశాలను నిర్వహించామని తెలిపారు. మరో ఎనిమిది నెలల తర్వాత హైదరాబాద్‌లో సమావేశం నిర్వహిస్తామన్నారు. సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ "సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్"అని చెబుతున్న ప్రధాని మోదీ, అచారణలో మాత్రం అందుకు భిన్నంగా వ్యవహ రిస్తున్నారని విమర్శించారు. 25ఏళ్ల కాలంలో భారత్ అభివృద్ధి దేశంగా మారుతుందన్న మోదీ మాటలు విశ్వ సించలేమని, అందరూ ఐక్యంగా కలిసి కట్టుగా ఉన్నప్పుడు అభివృద్ధి సాధ్యమ న్నారు. ఫజల్ ఆయుబీ మాట్లాడుతూ రాజకీయ, సామాజిక న్యాయవ వ్యవస్థల్లో అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారని, పౌర హక్కులు కాలరాస్తున్నారని విమర్శించారు. హిందూ, ముస్లిం బంధాన్ని మరింత బలపడేందుకు తమ వంతు ప్రయత్ని స్తున్నాన్నారు.

## పేమెంట్ లేని ఫీజురియింబర్స్‌మెంట్

### పెండింగ్‌లో రూ.3,900 కోట్లు
### మూడేళ్లుగా విడుదలకాని నిధులు
### ముందుకుసాగని బలహీనవర్గాల చదువులు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణలో సంక్షేమ విద్యార్థులకు ఫీ రీయింబర్స్‌మెంట్ పెద్ద సమస్యగా తయారైంది. తెలంగాణలో సంక్షేమ విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోయాయి. గత రెండేళ్లుగా ఫీ రియంబర్స్‌మెంట్‌కు సంబంధించి నిధులు విడుదల చేయకపోవడంతో ఎస్సీ, ఎస్టీ, బిసి, ఇబిసి మైనార్టీ విద్యార్థుల చదువులు ముందుకు సాగడం లేదు. బకాయిలు లేకుండా పూర్తి స్థాయిలో ఫీజులు చెల్లించేందుకు అవసరమైన నిధులను వార్షిక అంచనా బడ్జెట్‌లో కేటాయించకపోవడంతో ప్రతీ ఏటా విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. బడ్జెట్లలో కోత పెడుతుండడంతో ఏటా ఉపకారవేతనాలు, ఫీజు రీయిం బర్స్‌మెంట్ బకాయిలు పెరిగిపోతు న్నాయి. దీంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థులపై వత్తిళ్లు తెస్తున్నాయి. సంక్షేమ విద్యార్థులకు సంబంధించి గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్‌మెంట్ నిమిత్తం ఇప్పటి వరకూ 3,900 కోట్ల రూపాయల మేర బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్లు సంక్షేమ శాఖలకు చెందిన అధికారవర్గాలు వెల్లడిస్తున్నాయి. 2019-20 నుండి ఇప్పటి వరకూ ఈ బకాయిలు దాదాపు 4 వేల కోట్ల రూపాయల వరకూ పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు.

సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖల్లో ప్రత్యేక అభివృద్ధి నిధులు అందుబాటులో ఉండడంతో ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లకు పెద్దగా ఇబ్బంది ఉండడం లేదు. అయినా ఈ శాఖల్లో కూడా కోట్లాది రూపాయల మేర బకాయిలు ఉంటున్నాయి. కానీ వెనుకబడిన తరగతులు, మైనార్టీ, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు మాత్రం మరిన్ని కష్టాలు ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది విద్యార్థులకు ఈ బకాయిలు చెల్లించాల్సి ఉండటంతో వాటి వసూలు కోసం సంబంధిత కళాశాల యజామాన్యలు వారికి ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇవ్వకుండా పెండింగ్ పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపధ్యంలోనే హైదరాబాద్ అంబర్‌పేట్‌లో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల వసూళ్ల కోసం సర్టిఫికెట్ ఇవ్వకపోవడంతో ఓ విద్యార్థి కాలేజీ వద్ద ఆత్మహత్యా ప్రయత్నం చేయడం ఈ సమస్య తీవ్రతకు అద్దం పడుతోందని పలువురు అంటున్నారు. ఇదేవిధంగా ఫీజు చెల్లించకపోతే పరీక్షలకు హాజరు కానీయమని, సర్టిఫికెట్లు ఇవ్వబోమని బెదిరింపు ధోరణులకు పలు కళాశాల యాజమాన్యాలు పాల్పడు తుండడంతో విద్యార్థులు చదువులపై దృష్టి కేంద్రీకరించలేకపోతున్నారు. మరోపక్క చదువులు పూర్తి అయి రెండేళ్లు అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము విడుదల కాకపోవడంతో, వారికి కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వక, పై చదువులకు వెళ్లలేక పలువురు సంక్షేమ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కొందరు విద్యార్థుల తల్లిదండ్రులు గిన్నెలు, చెంబులు తాకట్టు పెట్టి బయట అధిక వడ్డీలకు అప్పులు తెచ్చి ఫీజులు కడుతున్నారు. ఈ విధంగా తెచ్చిన అప్పులకు వడ్డీ పెరుగుతుండడంతో అది మరింత భారంగా తయారైంది. మరోపక్క విద్యార్థుల ఖాతాల్లోనే ఫీజు రీయింబర్స్‌మెంట్ సొమ్ము జమ చేయాలని కేంద్రం షరతు విధించింది. అయితే రాష్ట్రం నుండి నిధులు విడుదల కాకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన 250 కోట్ల రూపాయల రూపాయలు సైతం విడుదల కాలేదని సంక్షేమ శాఖల అధికారులు పేర్కొంటున్నారు.

# మునావర్ 'టెన్షన్ షో'!

## శిల్పకళావేదిక వద్ద ఆద్యంతం హైడ్రామా
## తీవ్రఉద్రిక్తతల మధ్య ముగిసిన కామెడీ షో



శిల్పకళావేదిక వద్ద మోహరించిన సైబరాబాద్ పోలీసులు

**హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 20, ప్రభాతవార్త:** స్టాండప్ కమెడియన్ మునావర్ ఫారూఖీ షో నగరంలో హైటెన్షన్ క్రియేట్ చేసింది. హిందూ దేవుళ్లను కించపర్చే విధంగా ఉండే ఇతని షోను అడ్డుకుంటామని బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో భద్రతను సవాలుగా తీసుకున్న సైబరాబాద్ పోలీసులు కనీవినీ ఎరుగని రీతిలో ఒక ప్రైవేటు కార్యక్రమానికి భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఐదుగురు డిసిపిల నేతృత్వంలో వెయ్యిమందికి పైగా పోలీసులు శిల్పకళావేదిక వద్దే మోహరించగా మరో రెండువందల మంది మఫ్టీలో కాపుకాశారు. అయినా బిజెపి,బిజెవైఎం కార్యకర్తలు దాదాపు 50మంది దఫదఫాలుగా శిల్పకళావేదిక వద్ద ప్రత్యక్షమవుతూ నినాదాలు చేస్తుండడంతో అక్కడి వాతావరణం మరింత వేడెక్కింది. కొందరు ఎస్ఓటి పోలీసుల దుస్తుల్లో సైతం వచ్చి పోలీసుల కళ్లుగప్పి లోపలికి చొరబడేందుకు యత్నించగా ముందే పసిగట్టిన పోలీసులు ఆందోళనకారులను అరెస్టుచేసి సమీప పోలీస్‌స్టేషన్లకు తరలించారు. శనివారం సాయంత్రం వరకు అసలు షో ఉంటుందా లేదా అన్న సందిగ్ధతను కొన సాగించి చివరకు వ్యూహాత్మకంగా ఒక గంట ముందే షోను ప్రారంభింపజేశారు. ఉద్రిక్తతల నేపథ్యంలో ప్రత్యేక వాహనంలో మునావర్ శిల్పకళావేదికకు చేరుకోగా సాయంత్రం ఐదు గంటలకు ప్రారంభమైన షో దాదాపు రెండు గంటలపాటు కొనసాగి సజావుగా ముగియడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

హిందూ దేవతలైన రాముడు సీతను కించపర్చడంతోపాటు బిజెపి అగ్రనేతలపై హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడన్న ఆరోపనలతో కొన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే మునావర్ ఫారూఖీ కామెడీ షోలను నిషేదించారు. తాజాగా ఇతని కామెడీ షో నగరంలోని శిల్పకళావేదికలో ఖరారు కావడంతో ఒక్కసారిగా వాతావరణం వెడెక్కింది. ఇతని షోను అడ్డుకుంటామని గోషామహల్ బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ గతకొన్ని రోజులుగా హెచ్చరికలు జారీ చేస్తున్న నేపథ్యంలో ఆయనను శుక్రవారమే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు శుక్రవారం బెంగళూరులో జరగాల్సిన తన షో జ్వరం కారణంగా రద్దుచేసి వచ్చే శుక్రవారానికి వాయిదావేసినట్లు ఇన్‌స్టాలో మునావర్ తెలిపాడు. తాను ప్రస్తుతం కోవిడ్ టెస్టు రిపోర్టుకోసం వేచి చూస్తున్నానని, శనివారం మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇన్‌స్టాలైవ్‌లో తన కార్యక్రమం గురించి తెలియజేస్తా నని చెప్పినా నెట్‌వర్క్ సరిగా లేకపోవడంతో తాను ఇన్‌స్టాలైవ్‌కి రాలేకపోయానని తెలిపాడు. మరోవైపు ఇతని షో కోసం నిర్వాహకులు శిల్పకళా వేదికలో అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈషోకు గతంలోనే మాదాపూర్ పోలీసులు అనుమతివ్వగా దాదాపు రెండు వేల టికెట్లను నిర్వాహకులు విక్రయించారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మునావర్‌షోలు ఉంటున్నాయన్న ఆరోపనలతో అతని షోను అడ్డుకొని డయాస్‌ను తగులబెడతామని రాజాసింగ్ హెచ్చరించిన నేపథ్యంలో శనివారం ఉదయం నుంచే శిల్పకళావేదిక వద్ద సైబరాబాద్ పోలీసులు వందలాదిగా మోహరించారు. కేవలం రెండువేల మంది ప్రేక్షకులు పాల్గొనే ఈ కార్యక్రమానికి ఐదుగురు డిసిపిల నేతృత్వంలో దాదాపు 12వందల మంది పోలీసులతో బందోబస్తు చర్యలు చేపట్టారు. మధ్యాహ్నం నుంచే బిజెపి,బిజెవైఎం ఇతర హిందూ సంస్థల కార్యకర్తలు వ్యూహాత్మకంగా శిల్పకళా వేదికలోకి చొరబడి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ముందే పసిగట్టిన పోలీసులు వీరిని ఎక్కడికక్కడ అరెస్టుచేసి సమీప పోలీస్‌స్టేషన్లకు తరలించారు. ఉదయం నుంచి శిల్పకళా వేదికకు వచ్చే రోడ్లన్నింటిలో గట్టి నిఘావుంచారు. ఆరు గంటలకు ప్రారంభం కావాల్సిన షో ఒక గంట ముందే ప్రారంభమై ఏడు గంటల ప్రాంతంలో ముగియడంతో గండం గట్టెక్కినట్లయింది.

### వ్యూహాత్మకంగా ముగించారు

మునావర్ ఫారూక్‌షో నగరంతోపాటు తెలంగాణలో టెన్షన్‌కు దారితీయడంతో కార్యక్రమాన్ని సజావుగా ముగించేందుకు సైబరాబాద్ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. షోకు వచ్చే ప్రేక్షకులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే లోపలికి అనుమతించారు. ఎలాంటి వస్తువులను తమవెంట తీసుకువెళ్లకుండా జాగ్రత్తపడ్డ పోలీసులు కనీసం సెల్‌ఫోన్లు, వాటర్ బాటిళ్లను సైతం అనుమతించలేదు. ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డును చూపించిన తర్వాతే వారిని లోపలికి అనుమతించారు. షోకు వచ్చేవారు నిజంగా మునావర్ అభిమానులా లేదా అభిమానుల ముసుగులోవున్న బిజెపి కార్యకర్తలా అన్న విషయంలో పోలీసులు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించడంతో షో సుఖాంతంగా ముగిసింది.

## దళిత సర్పంచ్ దంపతులపై పంచాయతీ కార్యదర్శి భౌతికదాడి

### నిందితుడిపై అట్రాసిటీ కేసు నమోదు



సర్పంచ్ దంపతులపై దాడికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి

**జన్నారం, ప్రభాతవార్త:** మంచిర్యాల జిల్లాలోని జన్నారం మండల పరిధిలో గల రాంపూర్ గ్రామ పంచాయతీ దళిత సర్పంచ్ అలుగునూరి సులోచన, ఆమె భర్తపై పంచాయతీ కార్యదర్శి హనుమాండ్ల గంగరాజం శనివారం భౌతిక దాడికి పాల్పడ్డాడు. ఇదే విషయంపై జన్నారం పోలీస్‌స్టేషన్ బాధితుడు ఫిర్యాదు చేయగా పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు జన్నారం ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సులోచన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శి ఎప్పుడు కులం పేరును ప్రస్తావిస్తూ అవమానించేవాడని, అవహేళన చేసేవాడని పలుమార్లు వెకిలిచేష్టలు చేస్తూ అసభ్యకరమైన పదజాలంతో తీవ్రంగా దూషించేవాడని తెలిపారు. ఇన్నాళ్లుగా ఎంతో ఓపికగా వ్యవహరించామని శనివారం ముగ్గుల పోటీల సందర్భంగా పంచాయతీ కార్యా లయానికి వచ్చిన సర్పంచ్‌తో హరితహారం మొక్కల విషయంలో వాగ్వాదానికి దిగి దుర్భాషలాడాడని, పక్కన ఉన్న సర్పంచ్ భర్త రవి అడ్డుకునే ప్రయత్నం చేయగా ఆయ నపై కూడా దాడికి పాల్పడినట్లు సర్పంచ్ సులోచన తెలిపారు. గాయపడిన సర్పంచ్ తాళ్లపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందినట్లు తెలిపారు. పలువిధాలుగా వేధించి కులం పేరుతో దూషించడమే కాకుండా భౌతికదాడికి పాల్పడిన పంచాయతీ కార్యదర్శి గంగరాంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆమె తెలిపారు.

## నేషనల్ మెరిట్ స్కాలర్‌షిప్‌కు అక్టోబర్ 31 వరకు దరఖాస్తుకు అవకాశం

### ఇంటర్ బోర్డు కార్యదర్శి జలీల్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ, జాతీయ స్కాలర్‌షిప్ ఎంహెచ్ఆర్‌డీ(సీఎస్ఎస్ఎస్) తాజా దరఖాస్తులు మరయు పునరుద్ధరణ దరఖాస్తులు రెండింటికి తుదిగడువు అక్టోబర్ 31 వరకు పెంచినట్టు ఇంటర్ బోర్డు కార్యదర్శి సయ్యద్ ఉమర్‌జలీల్ తెలిపారు. 2021-22 విద్యా సంవత్సరం ఇంటర్మీ డియట్ విద్యలో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ తాజా దరఖాస్తుల కోసం వర్తి స్తుంద న్నారు. జాతీయ స్కాలర్‌షిప్ కోసం ఇంతకుముందు ఎంపికైన విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరానికి గానూ తమ స్కాలర్‌షిప్ దరఖాస్తులను పునరుద్ధ రించుకోవచ్చని సూచించారు. కొత్త, పునరుద్ధరణ దరఖాస్తులను అక్టోబర్ 31 వరకు తుది గడువన్నారు. వెరిఫికేషన్ మరియు అప్లికేషన్ వెరిఫికేషన్ కోసం ఇన్స్టి ట్యూషన్లకు నవంబర్ 15 వరకు వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. టాప్-20 పర్సంటైల్ ఎంపిక చేయబడిన అభ్యర్థులు 54,458 మంది అని ప్రకటించారు.

## నేటి హరితహారాన్ని విజయవంతం చేయాలి

### అటవీ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 20:** స్వతంత్ర వజ్రోత్సవాల సందర్భంగా ఈనెల 21న చేపట్టిన ప్రత్యేక హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సిఎం సిఎం కెసిఆర్ పిలుపు మేరకు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు,ప్రజలు స్వచ్ఛందంగా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. వినూత్నంగా చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. రాష్ట్రంలో గ్రీనరీ 7.7 శాతం పెరిగిందని,కోట్లాది మొక్కలు నాటిన ఫలితంగా పర్యావరణం పరిరక్షించబడి.. వర్షాలు సమయానుకూలంగా బాగా కురుస్తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలు రావడం, దీన్ని అద్భుత అవకాశాన్ని తీసుకొని ప్రతి ఒక్కరూ కనీసం ఒక్క మొక్కను నాటి, సంరక్షించాలని కోరారు. ఈ మేరకు ఆయా జిల్లాల కలెక్టర్లు, హెచ్ఎండిఏ,జిహెచ్ఎంసీ, ఆయా శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

## క్షమాపణ చెప్పి.. వడ్డీతో సహా పరిహారం ఇచ్చాకే ఓట్లు అడగాలి

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** ప్రాజెక్టు పనుల్లో భాగంగా చర్లగూడెం, కిష్టారాయన్ పల్లి రిజర్వాయర్‌ల నిర్వాసితులకు ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఏడున్నర సంవత్సరాల క్రితం ఇచ్చిన హామిని నెరవేర్చని సిఎం కెసిఆర్ ఇప్పుడు సిగ్గులేకుండా మునుగోడులో ఓట్ల కోసం వస్తున్నారంటూ ట్విట్టర్ వేదికగా మండిపడ్డారు. న్యాయం కోసం ఆందోళన చేస్తున్న నిర్వాసితులను కలిసి క్షమాపణ చెప్పి వాళ్లకు వడ్డీతో సహా పరిహారం ఇచ్చిన తరువాత ఓట్లు అడగాలన్నారు.

## సిఎం కెసిఆర్ నిరంకుశ పాలనను

# ప్రజలే సమాధి చేస్తారు

### ● బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి తరుణ్‌చుగ్



**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలో త్వరలో జరగనున్న మునుగోడు ఉప ఎన్నిక తెలంగాణ చరిత్రలో కీలక ఘట్టంగా నిలుస్తుందని బిజెపి రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జితరుణ్‌చుగ్ అన్నారు. సిఎం కెసిఆర్, టిఆర్ఎస్ నాయకులు బిజెపి నిర్వహిం చనున్న సభ భయం పట్టుకుందన్నారు. సిఎం ఫాంహౌజ్ నుంచి బయటకు తీసుకురావడంతోనే బిజెపి నైతికంగా విజయం సాధించిందన్నారు. కోమటిరెడ్డి రాజ గోపాల్‌రెడ్డి బిజెపిలో చేరుతున్న సందర్భంగా ఆదివారం మునుగోడులో నిర్వహిస్తున్న మునుగోడు సమరభేరి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి అమిత్ షా హాజరుకానున్న ఈ సభకు ప్రజలు, ముఖ్యంగా యువత, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఎనిమిది సంవత్సరాల దుష్టపాలనపై జనం ఆగ్రహంలో ఉన్నారన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ అవినీతి, నిరంకుశ పాలనను సమాధి చసేఏందుకు వారు సిద్దంగా ఉన్నారన్నారు. టిఆర్ఎస్ చేస్తున్న ద్రోహాన్ని ఎదురించాలన్న ప్రజల సంకల్పాన్ని బిజెపి అండగా నిలుస్తుందన్నారు. అన్ని వర్గాలకు ముప్పుగా మారిన కుటుంబపాలనకు చరమగీతం పాడాలని బిజెపి సంకల్పించిందన్నారు.

ఆదివారం నిర్వహించే సభకు మునుగోడు సమర భేరితో తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కుటుంబ, నిరంకుశ పాలన, క్లైమాక్స్ చేరిందన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా కెసిఆర్ ప్రభుత్వానికి నాంది పలకనున్నారన్నారు. మోసపు హామీలతో ప్రజలను వెన్నుపోటు పొడిచిన ఎనిమిదేళ్ల టిఆర్ఎస్ దుష్పరిపాలనపై ఆగ్రహంతో ఉన్న తెలంగాణ ప్రజల పక్షాన బిజెపి తెలంగాణ శాఖ సంకల్పం తీసుకుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలను కష్టాలకు గురిచేస్తున్న టిఆర్ఎస్ రాజకీయాలను ప్రజల్లోనే ఎండగట్టాలని బిజెపి తెలంగాణ సంకల్పం తీసుకుందన్నారు. కేంద్ర మంత్రి బిజెపి తెలంగాణ తీసుకున్న సంకల్పాని ప్రకటించి, తెలంగాణ ప్రజలకు భరోసా ఇవ్వనున్నారని తెలిపారు.

## మునుగోడులో టిఆర్ఎస్ ఓటమి ఖాయం

### డిఫెన్స్‌లో పడ్డ సిఎం కెసిఆర్

### బిజెపి నేత గూడూరు నారాయణరెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రసంగించిన టిఆర్ఎస్ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని బిజెపి సీనియర్ నేత గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజలతో కెసిఆర్‌కు అవినాభావ సంబంధం లేకపోవడంతో ఆయన ప్రజలను ఆకర్షించడంలో విఫలం అయ్యారన్నారు. గతంలో కెసిఆర్ మాట్లాడటం మొదలు పెడితే ప్రజలు చాలా ఎమోషనల్ అయ్యేవారని కానీ శనివారం ముఖ్యమంత్రి తనలోని భావోద్వేగాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినప్పటికీ ప్రజల నుంచి స్పందన లేదన్నారు. తన డైలాగులకు జనం స్పందించడం లేదని గతంలో ఆయన ప్రసంగం పంచ్‌లతో నిండిపోయేదన్నారు. వేదికపై ఉన్న నాయకులు చప్పట్లు కొట్టాలని ప్రజలను ప్రేరేపించినప్పటికీ ప్రేక్షకులు మౌనంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి తన వెంట హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల నుంచి సుమారు 20వేల మంది నాయకులను తీసుకుని వచ్చారన్నారు. హైదరాబాద్ నుంచి సిఎం కాన్వాయ్ వెంట 4000 వాహనాలు వెళ్లాయన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి పరుష పదజాలతో అవమానించారన్నారు. ముఖ్యమంత్రి సభలో బిజెపిపై విరుచుకుపడ్డారన్నారు. సిఎంకు ఏదైనా సహాయం అవసరం అయినప్పుడల్లా తీయగా మాట్లాడుతారన్నారు. తన లక్ష్యం నెరవేరిన వెంటనే దూషిస్తారన్నారు. కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాపై ఎనిమిది సంవత్సరాలుగా ఏం చేస్తున్నారో ముఖ్యమంత్రి చెప్పాలన్నారు. సిఎం వాడుతున్న మాటలు గల్లీ లీడర్లనుగుర్తుచేస్తున్నాయన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కావాల్సిన అన్ని లక్షణాలు ఆయనకు లేవన్నారు. మునుగోడులో ముఖ్యమంత్రి చేసిన ప్రసంగాన్ని గమనిస్తే ఆయన డిఫెన్స్‌లో ఉన్నారన్నారు. సిఎం ఓటమి అంచున ఉన్నాడని అర్థమవుతుందని ప్రగతి భవన్ నుంచి ముఖ్యమంత్రి తన బ్యాగు, సామాను సర్దుకుని వెళ్లాలన్నారు.

## గాంధీభవన్‌లో స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు



**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మాజీ ప్రధానమంత్రి, స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలను గాంధీభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నేతలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నేత, మాజీ ఎంపి వి.హనుమంత రావు, నాయకులు కుమార్‌రావు, కైలాష్, నిరంజన్, అఫ్జల్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా పంజగుట్టలోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి మాజీ సిఎల్‌పి నేత జానారెడ్డి, పిసిసి వర్కింగ్ ప్రసిడెంట్, ఎమ్మెల్యే జగ్గారెడ్డి, జాతీయ కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కోదంరెడ్డిలు పాల్గొన్నారు.

## రాహుల్ నిర్లిప్తతతో తెరపైకి ప్రియాంక పేరు

### ● కాంగ్రెస్ సారథి ఎంపికపై తేలని అనిశ్చితి



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** కాంగ్రెస్ పార్టీ సారధ్యబాధ్యతలు స్వీకరించేందుకు రాహుల్ గాంధీ తన సమ్మతిని స్పష్టం చేయకపోవడంతో మరోసారి శతాధిక వర్ష పార్టీ అయిన కాంగ్రెస్‌కు వచ్చే సార్వత్రిక ఎన్నికల నాటికయినా అద్యక్ష నియామకం జరుగుతుందా అన్న ప్రశ్నలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటివరకూ దేశవ్యాప్తంగా రాహుల్‌గాంధీ మళ్లీ బాధ్యతలు స్వీకరించాలన్న విజ్ఞప్తులు, డిమాండ్లు వెల్లువెత్తినా రాహుల్‌నుంచి సమ్మతి రాలేదు. దీనితో ఇపుడు ఫోకస్ అంతా ప్రియాంక గాంధీపైనే పార్టీనేతలు పెట్టారు. ఇపుడు తాత్కాలిక అధ్యక్షురాలిగా కొనసాగుతున్న సోనియా అనారోగ్యపరిస్థితుల కారణంగా ఇంకెంతోకాలం పార్టీ పదవిలో కొనసాగలేరని పార్టీ వ్యవహారాలను మునుపటి తరహాలో చేపట్టలేరన్న వాదన కూడా వినవస్తోంది. దీనికితోడు జి23 పేరిట అసమ్మతిగ్రూపులోని సీనియర్లు తమకు అప్పగించిన బాధ్యతలు నిర్వహించకపోగా తమనునియమించిన పదవులకు రాజీనామాలు చేయడం కూడా పార్టీ భవిష్యత్తును అగమ్యోచరంలోనికి నెట్టేస్తున్నట్లుగా ఉంది. ఆమె ఆరోగ్యకారణాలరీత్యా పార్టీ అధ్యక్షపదవిని తిరిగి చేపట్టే పరిస్థితి లేదని సోనియా కూడా పార్టీ పెద్దలతో అంటున్నట్లు తెలుస్తోంది. ఇపుడు ఫోకస్ మొత్తం సోనియా కుమార్తె ప్రియాంక గాంధీ వాద్రాపైనే ఉంది. దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగాను, ప్రత్యేకించి తెలంగాణకు పంపించే లక్ష్యంతో ఇప్పటికే కాంగ్రెస్ హైకమాండ్ ఉంది. అయితే ఉత్తరప్రదేశ్ ఎన్నికల్లో ఆమె ఘోరవైఫల్యం దృష్ట్యా పార్టీ సారధ్యబాధ్యతలు ఆమెకు అప్పగిస్తారా? అన్న సందేహాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికలపై ఏకాభిప్రాయానికి పార్టీనేతలు రాలేదు. ఇప్పటికీ అనిశ్చితి కొనసాగుతూనే ఉంది. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లోత్ ఈ పదవికి పోటీపడుతున్నట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ వృద్ధనేత భక్తచరణ్‌దాస్ మాట్లాడుతూ రాహుల్ తనకు ఆసక్తిలేదని చెప్పాడని, అయితే మరోసారి మేం విజ్ఞప్తిచేసి పార్టీ బాధ్యతలు చేపట్టాలనికోరినా నిర్లిప్తంగా ఉన్నారన్నాడు. అయితే రాహుల్ మాత్రం పార్టీ పరంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా తన ప్రచారాన్ని కొనసాగిస్తూనే ఉన్నారు. సెప్టెంబరునుంచే ఆయన భారీ ర్యాలీల్లో పాల్గొంటున్నారు. భారత్ జోడోయాత్రకు శ్రీకారంచుట్టారు. 3500 కిలోమీటర్ల పాదయాత్రలో 12 రాష్ట్రాలను కవర్‌చేయాలనిచూస్తున్నారు. మాజీ హర్యానా సిఎం భూపేం దర్ సింగ్ హుడా మాట్లాడుతూ అధ్యక్ష ఎన్నికలపై స్పష్టతలేదని, మేం మాత్రం రాహుల్‌తోకలిసి జోడోయాత్రను విజయవంతంచేస్తామని చెప్పారు.

## మునుగోడు ఉపఎన్నికల్లో టిఆర్ఎస్‌కు మద్దతు

### బిజెపిని ఓడించే శక్తి ఆ పార్టీకే ఉంది

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** మునుగోడు ఉపఎన్నికల్లో బీజేపీని ఓడించగలిగే టీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని నిర్ణయించినట్టు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. రెండు రోజులపాటు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయమైన మగ్ధూమ్ భవన్‌లో సాబీర్ పాష అధ్యక్షతన జరిగాయని.. ఈ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను చాడ వెంకట్‌రెడ్డి జాతీయ కార్యదర్శి నారాయణ, మాజీ ఎంపీ అజీజ్ పాష, పశ్యపద్మ తదితరులతో కలిసి శని వారం మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాన్ని ప్రమాదంలో పడేస్తున్న బీజేపీని దేశవ్యాప్తంగా ఓడించేందుకు కేవలం మునుగోడు ఉప ఎన్నికకే పరిమితం కాకుండా భవిష్యత్‌లో కూడా టీఆర్ఎస్‌తో కలిసి ప్రయాణం చేయనున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 4 నుంచి 7 వరకు శంషా బాద్‌లో జరిగే పార్టీ రాష్ట్ర 3వ మహాసభలకు సంబంధించిన ముసాయిదా రాజకీయ తీర్మానం, నిర్మాణ తీర్మానాలను కార్యవర్గ సమావేశంలో ప్రతిపాదించినట్టు చాడ తెలిపారు. సీపీఐ మద్దతుతో కాంగ్రెస్ నుంచి ఎన్నికైన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఎంఎల్ఏ పదవికి రాజీనామా చేయడంతో మునుగోడు ఉప ఎన్నిక అనివార్యం అయిందన్నారు. తన స్వార్థ ప్రయోజనాల కోసం ఆయన బీజేపీలో చేరుతున్నారని.. బీజేపీ బలవంతంగా ఉప ఎన్నికను ప్రజలపై రుద్దుతోందని.. ఇలాంటి తరుణంలో బాధ్యతాయుతమైన పార్టీగా ఉప ఎన్నికపై చర్చించామన్నారు. ఉప ఎన్నికను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకొని కేంద్ర మంత్రి అమిత్ షా మునుగోడుకు వస్తున్నారని తెలంగాణలో ప్రగతిశీల శక్తుల ముందు నిలబడలేమనే మతోన్మాదపార్టీకి అర్థం కావాలన్నారు. ఉప ఎన్నిక గురించి మునుగోడు నియోజకవర్గ పార్టీ కమిటీలతో చర్చించామని చాడ వెంకట్‌రెడ్డి తెలిపారు. అందరూ కూడా ఏకగ్రీవంగా బీజేపీని ఓడించేందుకు టీఆర్ఎస్‌కు మద్దతు ఇవ్వాలని సూచించాయని చెప్పారు. గతంలో మునుగోడు నియోజకవర్గం నుంచి పొత్తులతో సీపీఐ 5 సార్లు ప్రతినిధ్యం వహించిందని.. ఉప ఎన్నిక ఆంబోతుల మధ్య పోటీల మారిందని ఎద్దేవా చేశారు. మతోన్మాద, నియంతృత్వ, ఫాసిస్టు బీజేపీని ఓడించడమే లక్ష్యంగా జాతీయ పార్టీ తీర్మానం ఉందని.. ఆ వెలుతురులోనే దేశంలో లౌకిక, వామపక్ష, ప్రజాతంత్ర, లౌకిక శక్తులతో వేదికను ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉన్నదని, ఈ నిరంతర ప్రక్రియలో తెలంగాణలో కూడా ఏర్పాటుకు ఆలోచన చేశామని చాడ చెప్పారు. కేసీఆర్ సైతం దేశంలో బీజేపీని ఓడించేందుకు ప్రజాతంత్ర, లౌకిక శక్తులను కూడగట్టేందుకు కార్యాచరణ తీసుకుంటామని చెప్పారని గుర్తు చేశారు. విభజన హామీలలో ఏ ఒక్కటీ కూడా 8 ఏళ్లల్లో అమలు చేయని బీజేపీకి మునుగోడులో ఓటు అడిగే హక్కు లేదన్నారు. టీఆర్ఎస్‌కు మద్దతు ఇచ్చినంత మాత్రాన పోరాటాలు ఆగబోవని, ఇప్పటికే తాము పోరాడిన ధర్నా చౌక్‌ను కేసీఆర్ తిరిగి పునరుద్ధరించారని చాడ గుర్తు చేశారు. పోడు భూముల దరఖాస్తులను ప్రభుత్వం తీసుకున్నదన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇళ్ల స్థలాలు, నిరుద్యోగ భృతి, తదితర హామీలను అమలు చేయాల్సిన బాధ్యత కేసీఆర్‌పైన ఉంటుందని .. వీటిన్నింటిని ఈ నెల 24న సీఎం కేసీఆర్‌తో జరిగే సమావేశంలో ప్రస్తావిస్తామని ఒక ప్రశ్నకు చాడ సమాధానమిచ్చారు.

**మునుగోడులో అసహజ ఎన్నికలు: నారాయణ**

మునుగోడులో సహజంగా వచ్చిన ఎన్నికలు కావని, మోడీ ప్రోద్బలంతో వచ్చిన అసహజ ఎన్నికలు అని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ అన్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక 9 రాష్ట్రాల్లో వారికి వ్యతిరేకంగా వచ్చిన పార్టీల ప్రభుత్వాలను అప్రజాస్వామికంగా కూలదోసిం దన్నారు. ప్రధానికి వ్యతిరేకంగా మాట్లాడిన వారిని జైళ్లకు పంపుతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఉప ఎన్నికలో బీజేపీ ఓడిస్తేనే ఆ సందేశం దేశమంతటికీ పోతుందన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కాంగ్రెస్ పార్టీ సహజ భాగస్వామి అయినప్పటికీ ఇక్కడ ఆ పార్టీ పరిస్థితి ఒక అడుగు ముందుకు.. 10 అడుగులు వెనక్కిపోతున్నట్టు ఉందన్నారు.

## కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్ తయారీదారుల అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** వంటకాలలో అల్లం, వెల్లుల్లి పేస్ట్‌కు వున్న టేస్ట్ గురించి అందరికి తెలిసిందే. అల్లం, వెల్లులితో తయారు చేసిన పేస్ట్‌ను చాలామంది తమ ఇళ్లలో దాచుకుని కొన్నిరోజుల పాటు వంటకాలలో వాడుకుంటుండడం విదితమే. అన్నివర్గాల వారికి ఈ పేస్ట్ అవసరం అవడంతో దీనిని ఆసరాగా చేసుకుంటున్న కొందరు కల్తీరాయుళ్లు వీటికి నకిలీవి తయారుచేస్తూ మార్కెట్లో అమ్ముతూ ప్రజల ఆరో గ్యంతో చెలగాటం ఆడుతున్నారు. ఇటువంటి నేరానికి పాల్పడిన ఇద్దరిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఐదు లక్షల రూపాయల విలువచేసే 650 కిలోల అల్లం, వెల్లుల్లి కల్తీ పేస్ట్‌ను జప్తు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను టాస్క్‌ఫోర్స్ డిసిపి రాధాకిషన్ రావు మీడియాకు వెల్లడించారు. ఆసిఫ్‌నగర్‌కు చెందిన మహమ్మద్ జాఫర్ ఆలం (38) చిన్నపాటి వ్యాపారి. గోషా మహల్‌లోని మాలకుంటకు చెందిన సోమ్‌నాథ్ శెట్టి (50) కూడా చిరు వ్యాపారి. వీరిద్దరు తమ వ్యాపారంలో ఆశించిన మేరకు లాభాలు రాకపోవడంతో దారితప్పి కల్తీ అల్లం, వెల్లుల్లి పేస్ట్‌ను తయారుచేస్తూ బేగంబజార్ సహా నగరంలోని పలు ప్రాంతాలలో గల మార్కెట్లో తక్కువ ధరకు అమ్మసాగారు. మార్కెట్లో లభించే నాణ్యమైన అ ల్లం, వెల్లుల్లి పేస్ట్‌తో పోలిస్తే సగం ధరకే వీరు తాము తయారు చేసే కల్తీ పేస్ట్‌ను విక్రయిస్తూ ఓవైపు దండిగా డబ్బులు సంపాదించడంతోపాటు మరోవైపు ప్రజల ఆరోగ్యంతో చలగాటం ఆడుతున్నారు. కాగా వీరి గోల్‌మాల్ వ్యవహారాలపై సమాచారం అందుకున్న సెంట్రల్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ నేతృత్వంలోని పోలీ సు బృందం బేగం బజార్‌లోని వీరి స్థావరంపై దాడిచేసి 650 కిలోల కల్తీ సరుకును పట్టుకున్నారు. పట్టుబడిన నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బేగంబజార్ పోలీసులకు అప్పగించారు.

## కార్పొరేట్ కళాశాలల దోపిడీని అరికట్టాలి

### ● బిజెపి నేత దాసోజు శ్రవణ్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** తెలంగాణ ఉద్యమ సమయంలో కార్పొరేట్ కళాశాలల ఫీజులు అరికడతాం, అసలు కార్పొరేట్ కళాశాలలను ఎత్తేస్తామని చెప్పి ఇప్పుడు ఆ సంగతి మరిచిపోయారని బిజెపి నేత దాసోజుశ్రవణ్ మండిపడ్డారు. కార్పొరేట్ కళాశాలలను ఇప్పటి వరకు ఎత్తేవేయలేదన్నారు. ఇక ఫీజులు దోపిడి రెట్టింపు ఒక దోపిడి వ్యవస్థగా కొనసాగు తుందన్నారు. ర్యాంకులు, ఏసి క్యాంపస్‌లు, ఐఐటి కోచింగ్ సెంటర్లు, ఫుల్ టైం కోచింగ్ సెంటర్ల పేరుతో ఇష్టారాజ్యంగా దోపిడికి పాల్పడుతుంటే కనీసం ఫీజులు నియంత్రణ కమిటీని కూడా ఏర్పాటు చేయలేదన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా దోపిడి చేస్తున్న కాలేజీలకు టిఆర్ఎస్ పెద్దలు కొమ్ముకాసు ఈ దోపిడి వ్యాపారంలో భాగస్వాములై తెలంగాణ విద్యార్థులు, తల్లితండ్రులు పట్ల శాపంగా మారారన్నారు. ఫీజు నియంత్రణ కమిటీ ఎందుకు వేయడంలేదు? పేదవాడు తెలంగాణలో చదువుకునే అవకాశం లేదా? ఫీజు కట్టనిదే టిసి ఇవ్వమని బ్లాక్ మెయిల్ చేసే ధైర్యం కాలేజీలకు ఎవరిచ్చారు? ఎవరి అండ చూసి ఇలా వ్యవహరిస్తున్నారన్నారు. టిఆర్ఎస్, ముఖ్యంగా కెసిఆర్ కుటుంబంలోని పెద్దల దుర్మార్గమైన వ్యవహారం వల్ల కార్పొరేట్ కాలేజీలు ఈ దోపిడికి పాల్పడుతున్నాయన్నారు. విద్యార్థులకు టిసిలు ఇవ్వకుండా బ్లాక్‌మెయిల్ చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

## ఈ యేడాది 1.10 కోట్ల బతుకమ్మ చీరెలు


**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** బతుకమ్మ పండుగ సందర్భంగా ఈ యేడాది తెలంగాణ వ్యాప్తంగా 1.10 చీరెలను పంపిణీ చేయనున్నాను. ఇందుకు గాను 333 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నారు. ఇప్పటికే 90 లక్షలకు పైగా చీరలను తయారు చేశారు. వారం రోజుల లోపులో మరో 20 లక్షల చీరను అందుబాటులోకి తీసుకురానున్నారు. ఈ సారి 17 రంగులు, 17 డిజైన్లతో కలిపి మొత్తం 289 వర్ణాలతో ఈ చీరలను తయారు చేస్తున్నారు. సెప్టెంబర్ 25వ తేదీ నుండి బతుకమ్మ పండుగ నేపథ్యంలో అదే నెల 17వ తేదీ నుండి అన్ని గ్రామాలు, వార్డుల్లో లబ్దిదారులకు పంపిణీ చేయనున్నారు. ఇందుకు గాను ఈ నెల 22వ తేదీ నుండి బతుకమ్మ చీలను జిల్లాలకు సరఫరా చేయాలని నిర్ణయించారు.

## మైనారిటీ గురుకులాల్లో కొత్త టైంటేబుల్

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మైనార్టీ సంక్షేమ శాఖకు చెందిన గురుకులాలు, జూనియర్ కాలేజీల్లో కొత్త టైం టేబుల్‌ను అమలు చేయనున్నారు. విద్యార్థులు ఉదయం 5 గంటల నుండి రాత్రి 9 గంటల సమయం వరకూ రోజు వారి దినచర్యకు సంబంధించిన కొత్త టైం టేబుల్ షెడ్యూల్‌ను మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు విడుదల చేశారు. దినచర్యలో భాగంగా ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకూ బోధన ఉంటుందని తెలిపారు. ఈ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు.

## రెండు మూడు రోజుల్లో నన్ను కూడా అరెస్టు చేస్తారు

### ఢిల్లీ డిప్యూటీ సిఎం మనీష్ సిసోడియా



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** మద్యం కుంభకోణం సాకుతో తన నివాసం, ఆఫీసులపై సిబిఐ జరిపిన దాడులపై ఢిల్లీ డిప్యూటి సిఎం ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. ఢిల్లీ డిప్యూటీ మనిష్ సిసోడియా మాట్లాడుతూ 2024 లోక్‌సభ ఎన్నికలు ప్రధానిమోడీ, కేజ్రీవాల్ మధ్య పోరుగా మారుతున్నాయని పేర్కొన్నారు. కేజ్రీవాల్‌ను కట్టడిచేసే కుట్రలతోనే కేంద్రం సిబిఐని వాడుతోందని ఆరోపించారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021:22లో అవకతవకలుజరిగాయని ఆరోపిస్తూ సిసోడియాతోసహా 15 మందిని నిందితులుగా గుర్తిస్తూ సిబిఐ ఎఫ్ఆర్‌నమోదుచేసింది. ఇంట్లో సోదాలు జరిపిన ఒకరోజు తర్వాత స్పందించిన సిసోడియా కేజ్రీవాల్‌ను అడ్డుకోవాలన్న కేంద్రం స్క్రిప్ట్‌లోభాగంగానే ఇవి జరిగాయన్నారు. అయినా ఆరోగ్య,విద్యామంత్రులు ఇందులో చిక్కుకోవడం యాధృచ్ఛికం కాదని, ఎందుకంటే ఆరోగ్యం, విద్యలో ఢిల్లీమోడల్‌పై ప్రపంచం చర్చించుకుంటున్నదన్నారు. కేంద్రం తమ ఆరోగ్యమంత్రిని కటకటాల వెనక్కి నెట్టిందని, రెండురోజుల్లో తనను కూడా జైలులో పెట్టవచ్చని సిసోడియా ఆరోపించారు. తమ ఎక్సైజ్‌పాలసీ దేశంలోనే అత్యుత్తమ ఎక్సైజ్‌పాలసీ అని సిసోడియా తెలిపారు. లెఫ్టినెంట్ గవర్నర్ అమలుకు 48 గంటలముందు మార్పులో చేయకపోతే ఢిల్లీప్రభుత్వం ప్రతి సంవత్సరం ఎక్సైజ్‌నుంచి పదివేల కోట్ల ఆదాయం సాధించేదని గుర్తుచేసారు. కేజ్రీవాల్‌మోడీమధ్య వ్యత్యాసం ఎంతో ఉందని, మంచిపనిచేసే వ్యక్తులనుంచి కేజ్రీవాల్‌నేర్చుకుంటారని, మోడీ అయితే తనకంటేమెరుగైన పనిచేస్తే వారిని అడ్డుకునే ప్రయత్నాలేచేస్తారని విమర్శించారు. ఇదిలా ఉంటే సిబిఐ అధికారులు సిసోడియా సన్నిహితుడు విజయ్‌నాయర్‌ను మరింత లోతుగా విచారించాలనినిర్ణయించారు. అయితే ఈ వ్యాపారవేత్త సిబిఐ దర్యాప్తునకు పూర్తిగా సహకరిస్తామని చెప్పారు. సిబిఐ దర్యాప్తునకు సమాంతరంగా కార్పొరేట్‌వ్యవహారాల మంత్రిత్వశాఖసైతం దర్యాప్తునుషురూచేసింది. ఓన్లీ మచ్‌లౌడర్, బేబిల్‌ఫిష్, మదర్‌స్పేర్ సంస్థలుకూడా ఉన్నందున విజయ్‌నాయర్ ఈ సంస్థలపై దర్యాప్తునకు ఆదేశించింది. వీర్‌దాస్ కామెడి, మోటార్‌మౌత్‌రైటర్స్, రెబిలియన్ మేనేజ్‌మెంట్ వంటి సంస్థలను కూడా దర్యాప్తు చేయాలని ఆదేశించింది. రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీల రికార్డుల నిబంధనలు ఉల్లంఘించినట్లు ఆధారాలుంటే చర్యలు తప్పవని హెచ్చరించింది.

# సినీ కార్మికుల కోసం మెగా ఆసుపత్రి

లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి.. అటు నటనలోనే సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎపుడూ ముందువరుసలోనే ఉంటారనే సంగతి తెలిసిందే.. ఇప్పటికే ఆయన చిరంజీవి బ్లడ్‌బ్యాక్ ద్వారా అత్యవసర సమయాల్లో నిరుపేదలకు వైద్యం కోసం అవసరమైన రక్తం అందిస్తున్నారు.. ఇందులో అభిమానుల సహకారం కూడ ఉందనే విషయం విదితమే.. అంతేకాదు ఆయన ప్రతి పుట్టిన రోజున తెలుగు రాష్ట్రాల్లో రక్తదాన శిబిరాలు కూడ నిర్వహిస్తున్నారు. ఇటీవల కోవిడ్ సమయంలో ప్రజలకు ఉచితంగా ఆక్సిజన్ సిలిండర్లను సరఫరాచేశారు కూడ.. తాజాగా సినీరంగ కార్మికుల కోసం మెగాస్టార్ సమాయత్తం అయ్యారు. ఈనెల 22న తన పుట్టినరోజు సందర్భంగా కార్మికులకుఆయన గుడ్ మెగా

> కెరీర్ ఆరంభంలో ప్రతి ఒక్కరూ ఒకింత స్వార్ధంగా ఉండటం సహజమే అని బాగా సంపాదించాలి, జీవితాంతం కష్టాలు లేకుండా ఉండాలకుంటారు. కానీ జీవితం ఒక దశకు వచ్చిన తర్వాత ఎదుటవారికి సహాయం చేయాలనే భావన కలుగుతుంది.. కష్టాల్లో ఉన్నవాడి ఆకలి తీరినపుడు కలిగే సంతోషం అంతా ఇంతా కాదు..
> ఆ విషయం నాకు అనుభవ పూర్వకంగానే తెలిసింది..

న్యూస్ తెలిపారు.. తన తండ్రి పేరిట కార్మికుల కోసం ఓ ఆసుపత్రిని నిర్మిస్తానని ప్రకటించారు. సెలబ్రిటీ క్రికెట్ కార్నివాల్ ట్రోఫీ, జెర్సీ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మెగాస్టార్ ఈ విషయాన్ని వెల్లడించారు. సినిమా తీయటంలో ఎంతో మంది శ్రమిస్తారు.అలాంటి కార్మికుల కోసం ఈ ఆసుపత్రి నిర్మాణానికి పూనుకున్నానని తెలిపారు. కెరీర్ ఆరంభంలో ప్రతి ఒక్కరూ ఒకింత స్వార్ధంగా ఉండటం సహజమే అని బాగా సంపాదించాల, జీవితాంతం కష్టాలు లేకుండా ఉండాలను కుంటారని



అన్నారు.కానీ జీవితం ఒక దశకు వచ్చిన తర్వాత ఎదుటవారికి సహాయం చేయాలనే భావన కలుగుతుందన్నారు. కష్టాల్లో

> మొదట్లో మంచి కార్లు, విదేశాలు తిరగాలి, కుటుంబాన్ని బాగా చూసుకోవాలని అనుకున్న వాడినే.. అలాగే నా పారితోషికం పెరుగుతూ వచ్చింది.. ఇవన్నీ నాకు వచ్చాయంటే ప్రేక్షకాభిమానులే కారణం అందుకే వాళ్ల కోసం బ్లడ్ బ్యాంకు స్థాపించా.. అది ఇప్పటికీ నడుస్తోంది సినిమా సక్సెస్ అయినప్పటి కంటే ఎదుటవారికి సహాయం చేస్తే ఎక్కువతృప్తి ఉంటుంది.. ఇపుడు నేను సంతోషంగా ఉన్నానంటే దానికి కారణం సినీ పరిశ్రమే అందుకే సినిమా కోసం శ్రమిస్తున్న కార్మికులకు చిత్రపురి కాలనీలో 10 పడకగదుల ఆసుపత్రి నాన్న కొణిదెల వెంకట్రావు పేరుతో నిర్మిస్తానని మాటిస్తున్నా ....

ఉన్నవాడి ఆకలి తీరినపుడు కలిగే సంతోషం అంతా ఇంతా కాదని, ఆ విషయం నాకు అనుభవ పూర్వకంగానే తెలిసిందన్నారు. మొదట్లో తాను మంచి కార్లు, విదేశాలు తిరగాలి , కుటుంబాన్ని బాగా చూసుకోవాలని అనుకున్న వాడినే అన్నారు. అలాగే నా పారితోషికం పెరుగుతూ వచ్చిందన్నారు. ఇవన్నీ నాకు వచ్చాయంటే ప్రేక్షకాభిమానులే కారణం అన్నారు. అందుకే వాళ్ల కోసం ఏదైనా చేయాలని బ్లడ్ బ్యాంకు స్థాపించినట్టు తెలిపారు. అది ఇప్పటికీ నడుస్తోందని, సినిమా సక్సెస్ అయినప్పటి కంటే ఎదుటవారికి సహాయం చేస్తే ఎక్కువతృప్తిగా ఉంటుందన్నారు. ఇపుడు నేను సంతోషంగా ఉన్నానంటే దానికి కారణం సినీ పరిశ్రమే అన్నారు. అందుకే సినిమా కోసం శ్రమిస్తున్న కార్మికులకు చిత్రపురి కాలనీలో 10 పడకగదుల ఆసుపత్రి నాన్న కొణిదెల వెంకట్రావు పేరుతో నిర్మిస్తానని మాటిస్తున్నానని అన్నారు. వచ్చే ఏడాది ఇదే సమయానికి పనులు ప్రారంభిస్తామని, ఆసుపత్రి నిర్మాణంలో ఎవరైనా భాగం అవ్వాలనుకుంటే అవ్వొచ్చు అన్నారు.. ఎన్నికోట్లు అయినా పెట్టగలితే శక్తి ఆ భగవంతుడు తనకు ఇచ్చాడని, ఆసుపత్రి ఏర్పాటు నా ప్రాథమిక బాధ్యతగా భావిస్తున్నానని అన్నారు.



# నెట్టింట వైరల్....

సూపర్‌స్టార్ మహేష్ బాబు తాజాగా స్విమ్మింగ్ పైల్ వద్ద ఉన్న ఫొటోలు ఇపుడు నెట్టింట వైరల్ అవుతున్నాయి.. ఈ ఫొటోలను ట్రెండ్ చేస్తున్న అభిమానులు మహేష్‌బాబు బాడీని ఫస్ట్‌టైమ్ చూస్తున్నాం..అంటూ పోస్టులు పెడుతున్నారు. ఇటీవల కాలంలో తన ఫ్యామిలీ ఫొటోలతో పాటు తన ఇట్లో ఏం చేస్తున్నారో. మార్నింగ్ వర్కవుట్లు నుంచి పిల్లలతో కలిసి ఎలాంటి సినిమాలను చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారో వివరిస్తూ దానికి సంబంధించిన ఫొటోలను అంతర్జాలంలో పోస్ట్ చేస్తూ తన అభిమానులను సర్‌ప్రైజ్ చేస్తున్నారు. ఇపుడు తాజాగా స్విమ్మింగ్ చేస్తున్న ఫొటోలు బయటకు రావటం విశేషం. కెరీర్ పరంగా చూస్తే మహేష్‌బాబు త్రివిక్రమ్ దర్శకత్వంలో ఓ సినిమా చేయబోతున్నారు. ఈచిత్రం వచ్చే ఏడాది ఏప్రిల్ 29న రిలీజ్ కానుంది.

# వచ్చే ఏడాదిలోనే తెరగేట్రం!



నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ నట వారసుడు నందమూరి మోక్షజ్ఞ సినిమాల్లో హీరోగా ఎంట్రీ కోసం నందమూరి అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న సంగతి తెలిసిందే. మోక్షజ్ఞ ఎంట్రీపై ఆయన తండ్రి బాలకృష్ణ స్వయంగా క్లారిటీ ఇవ్వటంతో ఇపుడు మరింత ఆసక్తి పెరిగింది.. అయితే ఆయన సినిమాల్లోకి ఎంట్రీ విషయంపై ఒకింత క్లారిటీ వచ్చేసిందని తెలుస్తోంది.. మోక్షజ్ఞ సినీ ఎంట్రీకి ఇంకా ఎంతో సమయం పట్టదని, వచ్చే ఏడాది ఆయన సినీ రంగ ప్రవేశం ఉంటుందని తెలుస్తోంది. తన శరీరాకృతిపై జిమ్‌లో తీవ్రంగా కసరత్తులు చేస్తున్నారని సమాచారం.. ఇదిలా ఉండగా, మోక్షజ్ఞ ఎంట్రీ చిత్రానికి ఆయన తండ్రి నంద మూరి బాలకృష్ణ దర్శకత్వం వహించే అవకాశం లేకపోలేదని టాక్ విన్పిస్తోంది.. బాలయ్య నటించిన సూపర్‌హిట్ మూవీ ఆదిత్య 369 కు సీక్వెల్ కథాంశంగా రాబోతోదని తెలిసింది.. అయితే ఆసక్తికరమైన అంశం ఏంటంటే ఇపుడు నందమూరి మోక్షజ్ఞ లుక్ ఎలా ఉంది అన్నది తెలుసుకునేందుకు ఆయన తాజా పొటో ఆన్‌లైన్‌లో తెగ వైరల్ అవుతోంది.. గత రాత్రి హైదరా బాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మోక్షజ్ఞ కన్పించారు.. ఈవెంట్‌లో మోక్షజ్ఞ అందరి దృష్టిని ఆకర్షించారు. డీసెంట్ పర్సనాలిటీ, పెద్దలను గౌరవించే సంస్కృతితో అందరినీ ఆకట్టుకున్నారు..




న్యూ ఫొటోలుక్ సురభి

# సెకండ్ ఇన్నింగ్స్‌కు రెడీ

అందాల 'చందమామ' కాజల్ అగర్వాల్.. పెళ్లి తర్వాత ఏడాది పాటు విరామం తీసుకుంది. తాజాగా తన తదుపరి చిత్రం భారతీయుడు 2 షూటింగ్‌లో జాయిన్ అవ్వబోతోంది.. ఇపు డామె తన సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించనుందని తెలుస్తోంది. అంతేకాదు మరిన్ని ఓటిటి సినిమా ప్రాజెక్టులకు సైన్ చేయాలని ఆలోచనలో ఉన్నట్టు తెలిసింది.. ఇదిలా ఉండగా, ప్రస్తుతం ఫ్యూచర్ ప్రాజె క్టుల కోసం ప్రేక్షకులను ,. అభిమా నులను అలరించేందుకు రెడీ అవుతోందని తెలిసింది.. అంతే కాదు జిమ్‌కు వెళ్లి మునుపటి కంటే ఆకర్షణీయంగా అందంగా కన్పించిన ఫొటోలను కూడ ఆమె పోస్ట్ చేస్తున్న సంగతి విదితమే.



# నటి నమితకు కవలలు

ప్రముఖ సినీ నటి నమిత.. సొంతం, జెమినీ, సింహా వంటి సినిమాల్లో నటించి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుని, ఎనలేని గుర్తింపు తెచ్చుకుంది.. నటుడు వ్యాపారవేత్త వీరేంద్ర చౌదరిని నవంబర్ 2017లో వివాహం చేసుకుంది.. ఇపుడామె కవలలకు జన్మినిచ్చింది ఈమేరకు తన



ఇన్‌స్టాగ్రామ్ ద్వారా తన సంతోషాన్ని అభిమానులతో పంచుకుంది..చెన్నైకి సమీపంలోని క్రోమ్ పేటలోని ఆసుపత్రిలో పండంటి ఇద్దరు మగబిడ్డలకు జన్మనిచ్చినట్టు తెలిపింది.. ఈమేకు భర్తతో కలిసి కవలలను ఎత్తుకున్న నమిత ఆ వీడియోలో మాట్లాడింది.. శ్రీకృష్ణ జన్మాష్టమి రోజున ఈవిషయాన్ని అభిమానులతో పంచుకోవటం ఆనందంగా ఉందని పేర్కొంది అభిమానుల ఆశీస్సులు, ఆశీర్వాదాలు ఎల్లపుడు తమతో ఉంటాయని నమిత పేర్కొంది..

# 'అర్ధం' నాకు వెరీ స్పెషల్: శ్రద్ధాదాస్

బ్యూటిఫుల్ హీరోయిన్ శ్రద్ధాదాస్ తాజాగా అర్ధం అనే చిత్రంలో నటిస్తోంది. ఈచిత్రం మాయ అనే సైకియాట్రిస్ట్ చుట్టూ తిరిగే కథతో ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది.. మినర్వా పిక్చర్స్ బ్యానర్‌పై శ్రద్ధాదాస్ ప్రధాన పాత్రలో మాస్టర్‌మహేంద్రన్, ఆమని, అజయ్ , ఈటివి ప్రభాకర్, జబర్దస్త్ రోషిణి, లోబో, నందా దుర్రైరాజ్, సాహితి నటిస్తున్నారు. మణికాంత్ తెల్లగూటి దర్శకత్వంలో డిఫరెంట్ సైకలాజికల్ థ్రిల్లర్ కథగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని తమిళ, తెలుగు, భాషల్లో రాధిక శ్రీనివాస్ నిర్మిస్తున్నారు.. మలయాళ, కన్నడ భాషల్లోకి డబ్‌చేసి విడుదల చేయబోతున్నారు. ఇటీవల రిలీజ్ అయిన మ్యూజికల్ టీజర్‌కు మంచి స్పందన వచ్చింది. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని సెప్టెంబర్ చివరి వారలో విడుదలకు సిద్ధమవుతోంది.. ఈసందర్భంగా యూనిట్ టీజర్‌ను హైదరాబాద్‌లో గ్రాండ్‌గా విడుదల చేశారు..ఈసందర్భంగా శ్రద్ధాదాస్



మాట్లాడుతూ, ఇప్పటి వరకుతాను చేసిన సినిమాలన్నిటికింటే ఈసినిమా తనకు చాలాస్పెషల్ మూవీ అని పేర్కొన్నారు.. విఎఫ్ఎక్స్ ఇంపార్టెంట్ అన్నారు. డిపిఒ పవన్‌గారు నన్ను చాలా అందంగా చూపించారన్నారు. దర్శకుడు మణికాంత్‌గారు, నిర్మాతలు చక్కని కథను ఎంపిక చేసుకుని ఈసినిమాను చాలా చక్కగా తెరకెక్కించారని అన్నారు. ఈ మూవీలో గ్లామర్ రోల్‌లో సైకియాట్రిస్ట్‌గా నటించానని, ఇందులో నా పాత్ర చాలా స్పెషల్‌గా ఉంటుందని తెలిపారు.. ఇలాంటి మంచి కాన్సెప్ట్ ఉన్న సినిమాలో మంచి టీంతో నటించటం హ్యాపీగా ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో చిత్ర నిర్మాత శ్రీనవాస్, చిత్ర నిర్మాత రాధికా శ్రీనివాస్, కోప్రొడ్యూసర్ సాయిదీప్, చిత్ర దర్శకుడు మణికాంత్ తెల్లగూటి, నటుడు మాస్టర్ మహేందర్, డిపిఒ పి.పవన్, ఆర్ట్‌డైరెక్టర్ మణి తదితరులు మాట్లాడారు.

# లవ్ ఎట్ ఫస్ట్ సైట్.. నమ్మను



'అందాల రాక్షసి' మూవీతో లావణ్యత్రిపాఠి తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చింది.. తొలి చిత్రం తోనే సూపర్ హిట్‌ను తనఖాతాలో వేసుకుంది ఈ భామీ.. ముఖ్యంగా యూత్ ఫాలోయింగ్‌ను బాగా పెంచకుంది.. ఆ తర్వాత భలే భలే మగాడివోయ్, సోగ్గాడే చిన్నినాయన, అర్జున్ సురవరం వంటి చిత్రాల్లో నటించింది. తాజాగా హ్యాపీ బర్త్‌డే మూవీతో ప్రేక్షకులను పలకరించింది. అయితే ఇపుడు ఆమె మంచి హిట్ కోసం ఎదురుచూస్తోంది. అయితే ఇటీవల తన ప్రేమలో పడిందంటూ వస్తున్న పుకార్లను ఆమె ఖండించింది.. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు విషయాలను ప్రస్తావించింది. ప్రేమ, పెళ్లి వంటి విషయాలపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. చాలా మంది తొలి చూపులోనే ఎదుటి వ్యక్తితో ప్రేమలో పడినట్టు చెబుతుంటారని, కానీ లవ్ ఎట్‌ఫస్ట్ సైట్‌ను తాను ఎప్పటికీ నమ్మను అని పేర్కొంది.. తనకు పెళ్లిమీద ఎంతో నమ్మకం ఉందని సరైన భాగస్వామి దొరకని కారణంగా ఇంకా పెళ్లి చేసుకోలేదని పేర్కొంది.

# ఖుషీ కపూర్...సంథింగ్ స్పెషల్



'అతిలోకసుందరి' దివంగత శ్రీదేవి చిన్న కూతురు ఖుషీ కపూర్ ది ఆర్చీస్ ఇండియా వెర్షన్ సిరీన్‌తో పరిచయం కాబోతోంది.. ఖుషీ ఇటీవల సోషల్‌మీడియాలో రచ్చచేస్తోంది..నిత్యం హీటెక్కించే ఫొటోషూట్లను అభిమానులకు షేర్ చేస్తోంది.. సోషల్ మీడియాలో ఈ బ్యూటీకి భారీ ఫాలోయింగ్ కూడ ఉంది.. తాజాగా ఖుషీ షేర్ చేసిన ఓ ఫొటోగ్రాఫ్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. బ్లాక్ అండ్ బ్లాక్ డిజైనర్ డ్రెస్‌లో సంథింగ్ స్పెషల్‌గా అన్పిస్తోంది. ఎన్నడూ చూడని కొత్త లుక్‌తో అందరినీ మంత్ర ముగ్దులను చేస్తోంది.. ఫ్యాష న్ ఫొటోగ్రాఫర్ సాషా జైరామ్ అద్భుతమైన భంగిమలను తన కెమేరాలో బంధించారు..

# 'దొంగలున్నారు జాగ్రత్త'



'యమదొంగ' సినిమా ద్వారా తొలిసారిగా బాలనటుడిగా చిత్రసీమకు ఎంట్రీ ఇచ్చారు శ్రీసింహా కోడూరి. ఈయన ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి చిన్న కుమారుడు.. ఈ మూవీ అప్పట్లో పెద్ద విజయం సాధించింది.. ఆ తర్వాత మర్యాద రామన్న చిత్రంలోకూడ బాలనటుడిగా కన్పించారాయన.. అనంతరం కొన్నాళ్లపాటు అసిస్టెండ్ డైరెక్టర్‌గా పనిచేసిన శ్రీసింహా , మత్తు వదలరా మూవీతో హీరోగా పరిచయమైన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన నటిస్తున్న చిత్రం దొంగ లున్నారు జాగ్రత్త. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సురేష్‌బాబు సునీత తాటి నిర్మిస్తున్నారు. ఈ మూవీలో ఆయన రాజు అనే దొంగ పాత్రలో నటిస్తున్నారు. తాజాగా తన పాత్ర ఫస్ట్‌లుక్ ను రిలీజ్ చేశారు. మంచి థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకునే ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందు తోంది.. తప్పకుండా విజయం అందుకుంటుందని యూనిట్ పేర్కొంది.. కాలభైరవ సంగీతం అందిస్తున్నారు.. ఈచిత్రాన్ని సతీష్ త్రిపుర తెరకెక్కిస్తున్నారు.ఈచిత్రం సెప్టెంబర్ 23న విడుదల కాబోతోంది.

## జుట్టుకీ, చర్మానికీ, గ్లిజరిన్ !

వర్షాకాలంలో చర్మ పొడిబారడం, జుట్టు మెరుపును కోల్పోవడం చూస్తుంటాం. ఫలితమే.. యాక్నే, అలర్జీ, ఇన్ఫెక్షన్లు, వీటికి గ్లిజరిన్‌తో పరిష్కారం చెప్పేయొచ్చు..

- ఒక టేబుల్ స్పూను ముల్తానీ మట్టికి రెండు టేబుల్ స్పూన్ల రోజ్‌వాటర్, అర స్పూను గ్లిజరిన్ కలిపి ముఖానికి పట్టించాలి. 15 నిమిషాల తర్వాత కడిగేయాలి. ఇది చర్మాన్ని మాయిశ్చరైజ్ చేయడంతోపాటు మెరిపిస్తుంది.
- అరటిపండు గుజ్జులో స్పూన్ అలొవెరా గుజ్జు, అరచెంచా గ్లిజరిన్, రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరిపాలు కలిపి తలకు పట్టించాలి. ఇరవై



నిమిషాల తర్వాత గాఢత తక్కువున్న షాంపూతో కడిగేస్తే సరి. జుట్టును కుదుళ్ల నుంచి చివరి వరకూ తేమనందించి ఆరోగ్యంగా ఉంచుతుంది.
- రోజ్‌వాటర్, కొబ్బరినూనె అరకప్పు చొప్పున, అలోవీరా గుజ్జు, బాదం నూనెలను పావు కప్పు చొప్పున తీసుకుని, వీటికి ఒక టేబుల్ స్పూన్ చొప్పున గ్లిజరిన్, ఇ విటమిన్ ఆయిల్ చేరక్చి బాగా కలపాలి. దీన్ని రోజూ రాత్రిపూట మాయిశ్చరైజర్‌గా రాసుకుని చూడండి. చర్మానికి తేమను అందిం చడంతోపాటు యౌవ్వనంగా కనిపించే లానూ చేస్తుంది. ❑

# స్వరాజ్యం కోసం పోరాడిన రాణులు

తమ నెత్తురైనా.. దేహమైనా ఈ మట్టిలోనే కలవానుకున్నారు! కోటల్నీ, కిరీటాల్ని వదిలి ప్రజల గుండెల్లోనే కొలువున్నారీ రాణులు. భవిష్యత్ తరాల స్వరాజ్య స్థాపన కోసం పోరాటానికి కావాల్సినంత స్ఫూర్తిని రగిలించారు.

**పదహారేళ్లకే.. నాయకత్వం..** 'ఈశాన్య భారత ఉగ్రవాది' అన్నారు. 'పట్టిస్తే మీ ఊరికి పదేళ్ల పన్ను రద్దు చేస్తాం'



అన్నారు. ఎన్ని ఆశలు చూపించినా, ఎంత భయపెట్టినా నాగాలు దేవతగా కొలిచే తమ పర్వత రాణిని వదులుకోలేదు. ఆమె పేరు గైడెన్లియు. ఈ రాణికి కిరీటలు లేవు, కోటలూ లేవు. 13 ఏళ్ల చిన్న వయసులో నాగా జాతి రక్షణ బాధ్యత తీసుకుంది. అందుకే ఈశాన్య భారతమంతా ఆమెని రాణిగా, దేవతగా కొలిచింది. అసోం, మణిపూర్, నాగాలాండ్ ప్రాంతాల్లోని కొండల్లో విస్తరించిన ఆదివాసీ నాగా జాతి. జెలియాంగ్రోంగ్! అందులో భాగమైన రోంగ్‌మే తెగలో1915 జనవరి 26న జన్మించింది గైడెన్లియు. ఆమెను దైవ ప్రసాదంగా ప్రజలు భావించేవారు. ఆమె బంధువు అయిన హైపౌ జాదొనాంగ్‌ను తమ తెగ రక్షకుడిగా కొలిచేవారు. బ్రిటిషర్లు నాగ జాతి సంస్కృతినీ, అస్తిత్వాన్ని నాశనం చేసేందుకు మతాంతరీ కరణలు మొదలుపెట్టారు. దీన్ని అడ్డుకొనేందుకు హౌపౌ 'హెరాకా' ఉద్యమాన్ని ప్రారంభించి బ్రిటిష్ ప్రభుత్వానికి ముచ్చెమటలు పట్టించాడు. అది భరించలేని బ్రిటిషర్లు అతనికి ఉరి వేశారు. అంతటితో నాగాల పని అయిపోయిందనే అనుకున్నారు కానీ 16 ఏళ్ల గైడెన్లియు ఉద్యమాన్ని తన చేతుల్లోకి తీసుకుంది. గాంధీజీ స్ఫూర్తితో నాగాలను సహాయ నిరాకరణ ఉద్యమానికి సిద్ధం చేసింది. శిస్తులు కట్టకుండా, ఆంగ్లేయ సర్కారుకు సహకరించకుండా ఉద్యమాన్ని కొత్త పంథాలో నడిపించింది. ఇలా గాంధేయ వాదానికి తోడు.. తమదైన గెరిల్లా యుద్ధతంత్రాన్ని కూడా కొనసాగించటం గైడెన్లియు చతురత. 1932 అక్టోబరులో బ్రిటిష్ సైన్యం మెరుపుదాడి చేసి ఆమెని పట్టుకుంది హత్యానేరం బనాయించి, యావజ్జీవం విధించింది. ఆమె షిల్లాంగ్ జైల్లో ఉండగా జవహర్‌లాల్ నెహ్రూ ఆమెని కలుసుకొని తన పేరుని రాణి గైడెన్లియుగా మార్చారు. ఆమెను విడుదల చేయాల్సిందిగా ఆంగ్లేయ ప్రభుత్వానికి లేఖ రాశారు. కానీ సర్కారు నిరాకరించింది. దేశానికి స్వాతంత్ర్యం రాగానే నెహ్రూ ఇచ్చి మాట మేరకు రాణి గైడెన్లియును జైలు నుంచి విడుదల చేశారు. ఆ తర్వాత ఆమె నాగాల అభ్యున్నతి కోసం ఎంతో పోరాడారు. 1982లో పద్మభూషణ్ పురస్కారంతో కేంద్రం గౌరవించింది. 1993లో 79వ ఏట కన్నుమూసిన ఈ నాగనారీమణిని.. నేటికి అక్కడి ప్రజలు దేవతా స్వరూపిణిగా ఆరాధిస్తున్నారు.

**ఈ మట్టిలోనే కలవాలని...** రాణీ జిందాన్ కౌర్... తన కళ్ల



ఎదుటే కొడుకుని ఎత్తుకుపోయారు. కోట్ల విలువైన నగల్ని సొంతం చేసుకున్నారు. జైల్లో బంధించారు. ఇన్ని చేసినా ఆమె ధైర్యాన్ని రవ్వంతైనా తగ్గించలేకపోయారు బ్రిటిష్ అధికారులు. అందుకే ఆమెని రోమన్ సామ్రాజ్యాన్ని నేలకూల్చిన మెస్సలీనాతో పోలుస్తూ 'మెస్సలీనా ఆఫ్ పంజాబ్' అని పిలుచుకొనేవారు. బ్రిటిష్ ప్రభుత్వానికి అత్యంత ప్రమాదకారిగా భావించి ఎన్నో రకాలుగా నిలువరించారు. అయినా తన శరీరం ఈ మట్టిలోనే కలవాలని కోరుకున్న దేశభక్తి ఆమెది. కాబూల్ నుంచి కశ్మీర్ వరకూ సిక్కు రాజ్యాన్ని విస్తరించిన రాజా రంజిత్‌సింగ్ భార్య రాణీ జిందాన్ కౌర్.ఆమ తండ్రి ఓ సాధారణ రాజోద్యోగి. తన అందాన్ని చూసి ఇష్టపడిన రంజిత్‌సింగ్ ఆమెని తన 17వ భార్యగా స్వీకరించాడు. ఆమె ధైర్యం అసామాన్యం. ఆమె రాజనీతిజ్ఞ త ముందు నిలవడం ఎరికైనా కష్టమే. రంజిత్‌సింగ్ మరణించిన కొద్ది రోజులకే ఆమెకు పుట్టిన దులీప్‌సింగ్ ఐదేళ్ల వయసులో సింహాసనం ఎక్కాడు. ఆ పిల్లాడి తరఫున జిందాన్ పరిపానా బాధ్యతలు తీసుకుంది. ఆమె ధైర్యం, తెలివితేటల్ని పసికట్టిన బ్రిటిష్ ప్రభుత్వం.. ఆమె నుంచి కొడుకుని కిడ్నాప్ చేసింది.



అతన్ని ఇంగ్లాండ్ పంపించి, క్రైస్తవాన్ని స్వీకరించేలా చేసింది. రాణిని ఉత్తర్‌ప్రదేశ్‌లోని చునార్ కోటలో బంధించింది. ఆమె అక్కడి అధికారుల కన్నుగప్పి.. పరిచారిక వేషంలో అడవి మార్గం గుండా 800 మైళ్లదూరం నడిచి నేపాల్ చేరుకుంది. అక్కడ్నుంచే లేఖల ద్వారా.. నిధులు అందించడం ద్వారా తిరిగి రాజ్యాధికారాన్ని చేజిక్కించుకొనేందుకు ప్రయత్నించింది. పదేళ్ల పాటు ఆ ప్రయత్నాలు చేసింది. అవేమీ ఫలించలేదు. కొడుకుని కలవడం కోసం ఇంగ్లాండ్ వెళ్లింది. తన నలభైవ ఏట చనిపోవడానికి ముందు జిందాన్ కోరిక ఒకటే.. తన శరీరం భారతదేశ మట్టిలోనే కలవాలని ఇటీవలే ఆమె దగ్గర దోచుకొన్న కోట్లాది రూపాయల నగలని బ్రిటన్ ప్రభుత్వం వేలం వేసింది.

**అవంతీబాయి.. మరో లక్ష్మీబాయి ....** మొదటి స్వతంత్ర సంగ్రామం ఊపందుకున్న రోజులవి. రామ్‌గఢ్ రాణి అవంతీబాయి తన చుట్టుపక్కల సంస్థానాదీశులకు ఓ లేఖ. దాంతోపాటు కొన్ని గాజులు పంపి.. 'భరతమాతకు బానిస సంకెళ్లనుంచి విముక్తి కల్పించాలనుకుంటే కత్తులు దూయండి. లేదంటే ఈ గాజులు వేసుకుని ఇళ్లల్లో దాక్కొండి' అని రెచ్చగొట్టింది. ఆ మాటలతో కదనరంగంలోకి దూకరడానికి సిద్ధమాయ్యారు. వాళ్లు. లోదీ రాజు విక్రమాదిత్య సింగ్ మధ్యప్రదేశ్ ప్రాంతంలోని రామ్‌గఢ్ పాలకుడు. అనారోగ్యంతో చిన్న వయసులోనే అతడు చనిపోతే రాణిని గానీ, మైనర్లయిన అతడి కుమారుల్నిగానీ వారసులుగా గురి ్తంచకుండా అక్కడ సొంత పాలనాధికారిని నియమించింది ఈస్ట్ ఇండియా కంపెనీ. ప్రజలు పన్నుల భారాన్ని మోయలేకపోవడాని ఇన చూస్తూ ఉండలేకపోయిన అవంతీబాయి. పాలనాధికారిని వెళ్లగొట్టి ఆంగ్లేయులపైన యుద్ధం ప్రకటించింది. నాగులువేల మంది సైన్యంతో బ్రిటిష్ ఆధీనంలో ఉన్న మాండ్లాపైన దాడికి సిద్ధమైంది. ఆమె అక్కడికి చేరకముందే కమాండర్ వాడింగ్టన్ నేతృత్వంలో బ్రిటిష్ సైన్యం ఖేరి గ్రామం దగ్గర అడ్డుపడింది. రాణి స్వయంగా కత్తి దూయడంతో ప్రత్యర్థి సైన్యంలో భారీగా ప్రాణనష్టం జరిగింది. ప్రాణభయంతో వాడింగ్టన్ వెనుదిరిగాడు. అపైన కొద్దిమంది సైనికులతో వెళ్లి దేవర్‌గడ్ అడవుల్లో తలదాచుకుంది రాణి. ఆ కోపంలో రామ్‌గఢ్‌కి నిప్పంటించి దేవర్‌గఢ్‌వైపు వెళ్లాడు వాడింగ్టన్. తన సైనికులతో గెరిల్లా పోరాటం చేసింది అవంతీబాయి. ఓటమి తప్పదని అర్థమయ్యాక.. శత్రువు చేతిలో చనిపోవడం ఇష్టంలేక కత్తితో పొడుచుకుని మార్చి 20, 1858లో ఆత్మార్పణం చేసింది. ఆమె ధైర్యసాహసాలు ఇప్పటికీ చరిత్రలో సజీవంగా నిలిచిపోయాయి. ❑

## చెలి చిట్కా

జిడ్డు చర్మతత్వం ఉన్నవారు వేడి నీళ్లతో ముఖం కడుక్కోవడం మంచిది కాదు. చల్లటి నీటితో శుభ్రపరచుకొంటే చర్మం కాంతిమంతంగా తయారవుతుంది.



## పోషకాల ఖర్జూరం

రుచీ, పోషకాలూ అందించే పండు ఖర్జూరం. అమ్మాయిలు రోజూ దీన్ని తింటే రక్తహీనత దరిచేరదు. సమపాళ్లలో పోషకాలు అంది.. ఆరోగ్యంతో పాటు అందమూ సొంతమవుతుంది.

1. ఖర్జూరాల్లో కొవ్వు శాతం తక్కువ. విటమిన్లూ ఖనిజాలూ, మాంసకృత్తులూ సమృద్ధిగా ఉంటాయి. విటమిన్ ఎ,బిలను కలిగి ఉండటం వల్ల తినే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతంది. 2. ఉద్యోగ, వ్యాపారాల్లో తలమునకలై ఉండే స్త్రీలు.. మధ్యలో ఓ రెండు తిటే చాలా. తక్షణ శక్తి అందుతుంది. అలసట మటుమామవుతుంది. 3. ఖర్జూరాల్లో పొటాషియం, క్యాల్షియం ఎక్కువ. కడుపుమంటను తగ్గించి, ఎముక బలాన్ని పెంచుతాయి. పీచు అరగుదలకు సాయపడుతుంది. చెడు కలెస్ట్రాల్‌ని తగ్గించే ఖర్కూజరాలు.. బరువునీ నియంత్రణలో ఉంచుతాయి. బరువు పెరగాంటే పాలతో కలిపి తీసుకోవాలి. ❑



# జిడ్డు చర్మానికి సున్ని పిండి ..

జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.

ముల్తానీ మట్టి – కప్పు, బార్లీ పొడి– కప్పు, పెసర పిండి – కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు – కప్పు, శనగపప్పు–కప్పు, పసుపు – 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయార వుతుంది. దీన్ని రోజూ ఉపయోగిం చడం వల్ల చర్మ కాంతి వంతంగా తయార వుతుంది. జిడ్డు చర్మానికి సున్ని పిండి



.. జిడ్డు చర్మనికి సున్నిపిండి వాడితే చర్మం బాగుంటుంది చర్మానికి సరిపడేలా ఈ పిండి ఎలా తయారుచేసుకోవాలో తెలుసుకుందాం.
ముల్తానీ మట్టి – కప్పు, బార్లీ పొడి– కప్పు, పెసర పిండి – కప్పు, ఎండబెట్టిన గులాబీ రేకులు – కప్పు, శనగపప్పు–కప్పు, పసుపు – 3 టేబుల్ స్పూన్లు, పైన చెప్పినవాటన్నింటినీ మిక్సీలో వేసి మిశ్రమంగా చేసుకుంటే మీ చర్మానికి నప్పే నలుగుపిండి తయారవుతుంది. దీన్ని రోజూ ఉపయోగించడం వల్ల చర్మ కాంతివంతంగా తయారవుతుంది. ❑

# అన్నం మిగిలిపోతే..

అన్నం ఆచితూచి వండటం మనలో చాలా మందికి చేతకాదు. ఒకవేళ సరిగ్గా అంచనా వేసి సరిపోయేలా వండినా ఎవరో ఒకరు అసలే తినకపోవడమో కాస్తే తినడమో జరుగుతుంటుంది. వస్తారనుకున్న అతిథులు రాకపోతే చెప్పాల్సిందే లేదు. బోల్డంత అన్నం మిగిలిపోతుంది. కురలైతే ఫ్రిజ్‌లో పెట్టి వేడిచేసుకు తినొచ్చుకానీ అన్నం అలా తినలేం. పడేయాలంటే ఉసూరుమనిపిస్తుంది. అలా బాధపడే బదులు చద్దన్నంతో అనేక రకాల టిఫిన్లూ, చిరుతిళ్లూ చేసుకోవచ్చు. ఇకనుంచీ ఒక్కోసారి ఒక్కోటి చేసేయండి.



1. ఫ్రిట్టాటా :.... మూకుట్లో కొద్ది నెయ్యి లేదా నూనె వేసి నాలుగు లవంగాలు, అరచెంచా మిరియాల పొడి, ఉడికించిన బంగాళాదుంప, చీజ్ ముక్కలు వేసి రెండు నిమిషాలు వేయించి చద్దన్నాన్ని చితిపి అందులోవేసి కొద్దిసేపుంచి తగినంత ఉప్పు వేసి దించితే సరిపోతుంది. రుచికరమైన ఫ్రిట్టాటా తినేయొచ్చు.

**పుడ్డింగ్ ....**చిక్కటి పాలు, అరటిపళ్లు ఉంటే చద్దన్నంతో పుడ్డింగ్ చేసేయొచ్చు. కొన్ని కొబ్బరిపాలు కూడా కలిపితే ఒక ఆ రుచికి మరేదీసాటిరాదు, అద్భుతమైన రుచి వస్తుంది.

**ఘుఘుమలాడే రొట్టె....**
అన్నాన్ని మెత్తగా చేసి అందులో అల్లం, మిర్చి ముద్ద, వాము, ఉప్పు వేసి కలిపి రొట్టెలుగా చేస్తే పిల్లలూ పెద్దలూ ఇష్టంగా తింటారు.

**చిత్రాన్నం....** చద్దన్నంలో ఉప్పు, పసుపు వేసి చితిపి ఆవాలూ పల్లీలు, పచ్చిమిర్చి ముక్కలతో తాలింపు పెట్టి నిమ్మరసం పిండితే చాలు తయారైపో తుంది.

**పునుగులు...** మిగిలిన అన్నంలో కొత శనగపిండి, అందులో సగం బియ్యప్పిండి, కొన్ని నీళ్లు పోసి అల్లం మిర్చి పేస్టు, ఉప్పు కలిపి పునుగుల్లా వేసుకోవచ్చు.


**సాంబార్ రైస్ ....** కందిపప్పు, ఉల్లి, బెండ, క్యారెట్ తదితక కూరగాయ ముక్కలను ఉడికించుకోవాలి. అందులో ఉప్పు, కారం, పసుపు, సాంబార్ పొడి వేసి మరోసారి తెర్లనిచ్చి తాలింపు పెడితే సింబార్ తయార్! అందులో చద్దన్నం వేసి ఐదు నిమిషాల పాటు ఉడికించి దించేసి కొద్దిగా నెయ్యి వేస్తే రుచికరమైన సాంబార్ రైస్ సిద్ధం.

**దద్దోజనం...** ఆవాలు, జీలకర్ర, మినప్పప్పు, అల్లం ముక్కలు, కచాపచా నలిగిన మిరియాలతో తాలింపు వేసి, అది చల్లారాక పెరుగు వేసి అందులో చద్దన్నం వేస్తే సరి దద్దోజనం తయారైపోతుంది. శ్వాసకోశ ఇబ్బందులున్నవాళ్లకు ఇది నిషిద్ధం. ఇతర వంటకాలకు మల్లే ఇక్కడ చద్దన్నాన్ని వేడి చేయడంలేదు కనుక జలుబు చేస్తుంది.

**ఫ్రైడ్ రైస్ ...** బీన్స్, క్యారెట్, ఆలు, పుదీనా, మసాలా పొడి వేసి ఫ్రైడ్ రైస్ చేసుకోవచ్చు. ❑

## ఇతరులను నిందించవద్దు..

'యెహోవా వాక్కు అమిత్తయి కుమారుడైన యోనాకు ప్రత్యక్షమై యీలాగు సెలవిచ్చెను. నీనెవె పట్టణస్థుల దోషము నా దృష్టికి ఘోరమాయెను గనుక నీవు లేచి నీనెవె మహాపట్టణమునకు పోయి దానికి దుర్గతి కలుగునని ప్రకటింపుము. అయితే యెహోవా సన్నిధిలో నుండి తర్షీషు పట్టణమునకు పారిపోవలెనని యోనా యొప్పెకు పోయి తర్షీషునకుపోవు ఒక ఓడను చూచి,



ప్రయాణమునకు కేవు ఇచ్చి, యెహోవా సన్నిధిలో నిలువక... యోనా ఓడ దిగువ భాగమునకు పోయి పండుకొని గాఢ నిద్రపోయియుండెను..' (యోనా 1:1–5).

యోనా గురించి తెలియని క్రైస్తవులు వుండరు. యోనా ఒక ప్రవక్త. కాబట్టి నీనెవె ప్రజలను రక్షించాలనే ఉద్దేశంతో యోనా ద్వారా ఆ ప్రజల్లో మార్పు తీసుకుని రావాలని దేవుడి ప్రణాళిక. అయితే యోనా దేవుడి మాటకు అవిధేయుడై, పారిపోతున్నాడు. యోనా దేవుడి మాటకు అవిధేయుడైనా దేవుడు తన ప్రణాళికల్ని మార్చుకోలేదు. ఆయన ఒక్కసారి ఒకటి నిర్ణయించాడు అంటే అది జరిగితీరాల్సిందే. ఏవిధంగానైనా ఆ వ్యక్తినే వాడుకుంటాడు. ఇక్కడ యోనా పారిపోతున్నా, ఓడలో తనను ఎవరూ ఏమీ చేసుకోలేరు అనుకున్నాడు. కానీ దేవుడు సముద్రంలో గొప్ప తుపానును పుట్టించాడు. పడవలో వున్నవారికి ప్రాణాలతో బయటపడతామనే ఆశ లేదు. ఈ పరిస్థితుల్లో యోనా ఒక చక్కటి మాటను 'నన్నుబట్టియే యీ గొప్ప తుపాను మీమీదికి వచ్చెనని నాకు తెలిసియున్నది' (యోనా 1:12). ఇది సామాన్యమైన ఒప్పుకోలు కాదు. ఈ పడవకు నష్టం రాబోతు న్నది. అప్పటికే వారు సరకుల న్నింటినీ నీటిలో పారవేసారు. అయినా తుపాను ఆగిపోలేదు. నన్ను ఎత్తి సముద్రం లో పడవేయండి అని యోనా అన్నాడు. నిజమే మనల్ని బట్టి కూడా సంఘాల్లో, కుటుంబంలో, ఆఫీసుల్లో సమస్యలు వస్తుంటాయి. కానీ యోనా ఒప్పుకున్నట్లుగా మనం ఒప్పుకోగలిగే మనసు ఉండాలి. అప్పుడే దేవుడి అద్భుతకార్యాలను మనం చూడగలం. యోనా నన్ను ఎత్తి సముద్రంలో పడేయండి.. అన్నాడు. వారు అలాగ చేసినప్పుడు సముద్రం నిమ్మళించింది. కానీ దేవుడు యోనాను బతికించేందుకు ఒక పెద్దచేపకు ఆజ్ఞాపించాడు. ఈ కథంతా మనకు తెలుసు. నష్టం తనవల్లే అనే గ్రహింపులోకి యోనా వచ్చాడు. మనలో ఉన్న లోపాలు, తప్పిదాలను బట్టి అనేకసార్లు మనం సమస్యల తుపానుల్లో చిక్కుకుని పోతుంటాం. కానీ యోనా ఒప్పుకున్నట్లుగా మనం ఒప్పుకునేందుకు మనసును కఠినం చేసుకుంటాం. అందుకే మన సమస్యలు సంవత్సరాలు గడుస్తున్నా అలాగే ఉంటున్నాయి. ఇప్పటికైనా మించి పోయింది లేదు. వెంటనే మన పొర పాట్లను, తప్పిదాలను ప్రభువు సన్నిధిలో ఒప్పుకుని, నన్నుబట్టే ఈ సమస్యలు అనే యదార్థమైన ప్రార్థనతో దేవుడి కృపాసనం వద్దకు చేరుదాం. ఇతరులను నిందిస్తున్నంత కాలం నీ సమస్యలు పరిష్కారం కావు. ఇతరులను నిందించేబదులు, ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది.

అంతర్వాణి


-పి.వాణిపుష్ప

# వేళ్లు బలంగా ఉండాలంటే ..

అసలే 'డెస్క్' ఉద్యోగాలు.. ఆపై ఎడతెరిపి లేని పని ఒత్తడు లు.. ఇక వ్యాయా మానికి తీరిక ఎక్కడుంటుందనుకొనేవారికి ఇప్పుడు కావ ల్సినంత సమయం. శరీరంపై నిజంగా శ్రద్ధ ఉం డాలే కానీ.. పెద్దగా సమయం, శ్రమ లేకుండానే ఫిట్‌గా ఉండవచ్చు. అలా పది నిమిషాల లోపే కానిచ్చేసే ఎక్సరేసైజ్ అది. దీని వల్ల చేతి వేళ్లు, మణికట్టు బలంగా తయారవుతాయి.

**మణికట్టు :** అరచేతిపైకి కనిపించేలా పెట్టా, కుడి చేతిని ముందుకు చాచండి. ఇప్పుడు అరచేతిని వెనక్కు వంచి, వేళ్లను మరో చేతి వేళ్లతో పట్టుకొని, నిదానంగా మీ వైపునకు లాగండి. బలప్రయోగం వద్దు. సాధ్యమైనంత వరకు వంచండి. ఐదు సెకన్లు అలాగే ఉంచుతూ, మూడుపార్లు ఇలా చేయండి. తరువాత చేతితో ఇదే విధంగా చేయాలి. వేళ్లకు కుడిచేయి ముందుకు చాచి, అరచేతి నేలను చూస్తున్నట్టు పెట్టండి. బొటన వేలిని రెండో చేత్తో నెమ్మదిగా సాధ్యమైనంత సాగదీసి 25 సెకన్లపాటు ఉంచండి. ఇప్పుడు బొటనవేలిని అరచేతి వైపు పుష్ చేసి, 25 సెకన్లు ఆగండి. ఇలాగే అన్ని వేళ్లతో చేయండి.

**పంజాల్టా:** చేతులు ముందుకు చాచి, అం`చేతులు మిమ్మల్ని చూసేలా



వంచండి. బొటనవేలు బయటకు ఉండాలి. ఇప్పుడు ప్రతి వేలి కొన.. ఆ వేలి మొదళ్లను తాకేలా బెండ్ చేయండి. అలా 30 నుంచి 50 సెకన్లు ఉన్న తరువాత వేళ్లను వదిలేయండి ఇలా నాలుగుసార్లు చేయండి. ❑

# వన్డే సిరీస్ టీమిండియా కైవసం



## ఐదు వికెట్ల తేడాతో రెండో మ్యాచ్ విక్టరీ

**హరారే:** భారత్ జింబాబ్వేలమధ్య జరుగుతున్న మూడు వన్డేల సిరీస్‌లో తొలిమ్యాచ్‌ను ఓపెనర్లతోనే సులువుగా విక్టరీ సాధించిన టీమిండియా రెండో మ్యాచ్‌లో భారత్ జట్టును జింబాబ్వే ఆటగాళ్లు కట్టడిచేసారు. బౌలింగ్‌తో బ్యాటర్లకు ఒకదశలో వణుకే పుట్టించారు. శనివారం హరారేవేదికగా జరిగిన రెండో వన్డేలో భారత్ ఎట్టకేలకు ఐదు వికెట్ల తేడాతో జింబాబ్వేపై నెగ్గింది. దీనితో మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ మిగిలి ఉండగానే 2:1తో సొంతంచేసుకుంది. 162 పరుగుల స్వల్ప లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన టీమిండియాను జింబాబ్వే బౌలర్లు కొంత కట్టడిచేసారు. అయినప్పటికీ సంజుశాంసన్ 39 బంతుల్లో 43 నాటౌట్‌గా నిలిచాడు. ఆతని ఖాతాలో మూడుఫోర్లు, నాలుగు సిక్సర్లు పడ్డాయి. చివరి వరకూ ఉండి జట్టుకు విజయం అందించాడు. శిఖర్‌ధావన్(33) శుభమన్ గిల్ 33 పర్వాలేదనిపించారు. జింబాబ్వే బౌలర్లలో లూకె జాంగ్వె రెండు వికెట్లు తీసాడు. ఇండియన్ ప్రీమియర్‌లీగ్ 2022సీజన్ అనంతరం కెఎల్ రాహుల్ మళ్లీబ్యాట్‌పట్టలేదు. స్పోర్ట్స్ హెర్నియాతో ఇంగ్లండ్ పర్యటనకు దూరమైన ఆతడు కరోనా కారణంగా విండీస్‌తో జరిగిన టి20 సిరీస్‌కు దూరం అయ్యాడు. ఆసియాకప్‌కు ముందు జింబాబ్వేతో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కెప్టెన్‌గా ఎంపికైన రాహుల్ తొలి వన్డేలో బ్యాటింగ్‌చేయలేక పోయాడు. అయితే రెండో వన్డేలో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. 162 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన టీమిండియాకు ఓపెనర్లుగా రాహుల్ ఒకటి, శిఖర్‌ధావన్‌లుకలిసి ఆడితే రాహుల్ ఎల్బీగా ఔట్ అయ్యాడు. ఇషాన్‌కిషన్ కూడా ఆరుపరుగులకే ఔట్ అయ్యాడు. శుభమన్‌గిల్, ధావన్‌లు జట్టును ఆదుకున్నారు. వీరు పెవిలియన్‌కు చేరగా దీపక్ హుడా, శాంసన్‌లు జట్టును విజయంవైపు నడిపించారు. చివరిలో హుడా ఔట్ అయినా సిక్సర్‌తో సంజు జట్టుకు విజయం అందించాడు.

అంతకు ముందు బ్యాటింగ్ చేసిన జింబాబ్వేజట్టు 38.1 ఓవర్లలో 161 పరుగులకు ఆలౌట్ అయింది. సీన్ విలియమ్స్ 42 బంతుల్లో 42 పరుగులు చేసింది. రైన్‌బర్ల్ 47 బంతుల్లో 39 పరుగులతో నాటౌట్‌గా నిలిచింది. భారత బౌలర్లలో శార్దూల్ ఠాకూర్ 3మూడు వికెట్లతో చెలరేగాడు. సిరాజ్, ప్రసిద్, కుల్దీప్ అక్షర్‌దీపక్ హుడా తలా ఒక వికెట్ తీసారు. చాలా రోజులతర్వాత శార్దూల్‌ఠాకూర్ బౌలింగ్‌లోమళ్లీ మెరిసాడు. ఆల్‌రౌండర్‌గా జట్టులో ఉంటున్నా బ్యాటింగ్ బౌలింగ్‌లో దారుణంగా విఫలం అయి జట్టులో చోటుకోల్పోయాడు. దీపక్ చాహర్ చివరినిమిషంలో రెండో వన్డేనుంచి తప్పుకోడంతో తుదిజట్టులోకి వచ్చిన శార్దూల్ ఠాకూర్ మూడు వికెట్లతోమెరిసాడు. ఆరంభంలో సిరాజ్ కట్టుదిట్టంగా బౌలింగ్‌చేస్తూ జింబాబ్వేను పరుగులు చేయకుండా అడ్డుకున్నాడు. ఓపెనర్ కైటానో ఏడు వికెట్లు తీసాడు. మరికాసేపటికే బౌలింగ్‌కు వచ్చిన శార్దూల్ ఇన్నోసైంట్‌కైయా 16ను బోల్తా కొట్టించాడు. మరికాసేపటికే వెస్లీ రెండుకెప్టెన్ చకబ్వా రెండుపరుగులతో వెంటవెంటనే పెవిలియన్‌కు చేరారు. సికిందర్‌రాజా 16ను కుల్దీప్ యాదవ్ పెవిలియన్‌కు పంపాడు. దాంతో 72 పరుగులకే జింబాబ్వే ఐదు వికెట్లు కోల్పోయి పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈదశలో జతకలిసిన సీన్ విలియమ్స్ రైన్ బర్ల్‌జట్టును ఆదుకున్నారు. వీరుధాటిగా ఆడుతూ స్కోరు వేగం పెంచగలిగారు. విలియమ్స్‌ను హుడా ఔట్‌చేసాడు. తర్వాత వచ్చిన బ్యాటర్లు రాణించలేక పోవడంతో జింబాబ్వే తొలి వన్డే స్కోరుకంటేతక్కువపరుగులు నమోదుచేసింది.



# అంతర్జాతీయ క్రికెట్‌కు ఝులన్ గోస్వామి గుడ్‌బై

**న్యూఢిల్లీ:** భారత మహిళా క్రికెట్ జట్టు సీనియర్‌పేసర్ ఝులన్‌గోస్వామి అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు చెపుతోంది. గడచిన రెండుదశాబ్దాలుగా సాగినక్రికెట్ ప్రస్థానానికి వచ్చేనెలలో ఆమె ముగింపు పలికేందుకు నిర్ణయించుకుంది. సెప్టెంబరులో ఇంగ్లండ్‌తో ఆడే మూడో వన్డే ఆమె చివరి మ్యాచ్ అని వెల్లడించింది. దీనితో ఆమ్యాచ్‌తో ఝులన్‌కు ఘనంగా వీడ్కోలు ఇవ్వాలని బిసిసిఐ నిర్ణయించింది. 39 ఏళ్ల ఝులన్ గోస్వామి ఈ ఏడాది మార్చిలో జరిగిన వన్డే ప్రపంచకప్ తర్వాతనుంచి భారత జట్టుకు దూరంగా ఉన్నారు. ప్రపంచకప్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమె చివరిసారిగా కనిపించారు. ఆ తర్వాత జులైలో శ్రీలంకతో జరిగిన సిరీస్‌కు ఎంపికచేయలేదు. అయితే అనూహ్యంగా వచ్చేనెలలోజరిగే ఇంగ్లండ్ సిరీస్‌కు బిసిసిఐ గోస్వామిని ఎంపికచేసింది. సెప్టెంబరు 18నుంచి భారత మహిళల జట్టు ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడుతుంది. ఈ సిరీస్‌కు ఝులన్‌ను ఎంపికచేయడం గమనార్హం. మహిళా క్రికెట్‌కు రెండు దశాబ్దాలపాటు ఆమె అందించిన సేవలను గౌరవించాలని బిసిసిఐ నిర్ణయించిందని తెలుస్తోంది. సెప్టెంబరు 24న లార్డ్స్ మైదానంలో జరిగేమూడో వన్డే ఆమెకు చివరిమ్యాచ్ అని బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. పశ్చిమబెంగాల్‌కు చెందిన ఝులన్ 19 ఏళ్ల వయసులోనే క్రికెట్‌జట్టులోకివచ్చింది. రెండు దశాబ్దాల సుదీర్ఘ కెరీర్‌లోబౌలర్‌గా, కెప్టెన్‌గా తనకు ఎదురులేదనిపించింది. వన్డేల్లో 250 వికెట్లు పడగొట్టి ఈఘనత సాధించిన తొలి మహిళాక్రికెటర్‌గా చరిత్ర సృష్టించింది. ఏదేశానికిచెందిన మహిళాక్రికెటర్లు ఆమె దరిదాపుల్లోకికూడా లేకపోవడం గమనార్హం. మొత్తం 12 టెస్టులు, 201 వన్డేలు, 68 టీ20లు ఆడిన ఝులన్ అన్ని ఫార్మాట్లలో కలిపి తన కెరీర్‌లో అత్యధికంగా 352 వికెట్లు తీసింది. ఈ ఘనత సాధించిన ఏకైక మహిళా బౌలర్ గోస్వామి ఒక్కరే.

# తూచ్ అన్నీ పుకార్లే..

## ఇన్‌స్టాలో చాహల్ ధనశ్రీల స్పష్టత



**ముంబై:** టీమిండియా స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్రచాహల్ ఆతని సతీమణి ధనశ్రీవర్మల వైవాహిక జీవితంపై వస్తున్న పుకార్లన్నీ తూచ్ అని ఇద్దరు స్పష్టంచేసారు. విడాకుల వార్తలను ఇద్దరూ కండించారు. మాకాపురంలో నిప్పులు పోయవద్దని సోషల్ మీడియా వేదికగా అభిమానులను అభ్యర్థించారు. ఇంతటితో ఈ ప్రచారం ఆపేయాలని వేడుకున్నారు.

ముందుగా చాహల్ ఇన్‌స్టాలో అభిమానులను కోరగా ఆ తర్వాత అదేపోస్ట్‌ను ధనశ్రీవర్మ షేర్‌చేసింది. దాంతో వారి విడాకుల వార్తలు పుకార్లేనని స్పష్టంఅయింది. వీరి విడాకుల వార్తల నేపథ్యంలో ఇద్దరి లవ్‌స్టోరీకూడా చర్చనీయాంశం అయింది. వీరి ప్రేమకథను తెలుసుకునేందుకు నెటిజన్లు తెగ ఆసక్తిచూపుతున్నారు. కరోనా లాక్‌డౌన్ కారణంగా చాహల్ ధనశ్రీలమధ్య ప్రేమచిగురించింది. ధనశ్రీవర్మ డాన్స్ క్లాసులతో టీచర్ టీచర్ అంటూనే చాహల్‌ట్రాక్‌లోకి తెచ్చాడు. అనంతరం 22 డిసెంబరు 2020లో ఇద్దరూ ఒక్కటయ్యారు. పెళ్లికాకముందు ధనశ్రీ చాహల్‌తో ఐపిఎల్ 2020 సీజన్‌కోసం దుబాయికి వచ్చింది. గ్యాలరీలో ఫన్‌చేస్తూ చాహల్‌ను ఎంకరేజ్‌చేసింది. అలా ఒక్కటైన జంట చాలా అన్యోన్యంగా ఉంటున్నట్లుప్రకటించింది.

# ఫుట్‌బాల్ అధ్యక్ష ఎన్నికల్లో భూటియా పోటీ



**కోల్‌కతా:** టీమిండియా మాజీ ఫుట్‌బాల్ దిగ్గజం బైచుంగ్ భూటియా ఎన్నికలరంగంలోకి దిగాడు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య ఫిఫా నిషేధం ఎదుర్కొన్న అఖిలభారత ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షపదవి కోసం నామినేషన్ దాఖలుచేసాడు. నామినేషన్ల ప్రక్రియకు చివరిరోజు శనివారమే. 28న కార్యనిర్వాహక కమిటీకి ఎన్నికలు జరుగుతాయి. భూటియాతోపాటు మాజీ ఆటగాడు కళ్యాణ్‌చౌబే కూడా అధ్యక్షుడిగా పోటీచేస్తున్నారు. బూటియా పేరును మాజీ ప్లేయర్ దీపక్‌మండల్, మధుకుమారిలు ప్రతిపాదించారు. ప్రస్తుతం మధుకుమారి ఎలక్టోరల్‌కాలేజ్‌లో కీలకంగా ఉన్నారు. ఎఐఎఫ్ఎఫ్ అధ్యక్షపదవికి నామినేషన్ దాఖలుచేసా. సుప్రీంకోర్టు ఆదేశాలమేరకు మాజీ ఆటగాల్లు కూడా పోటీపడొచ్చనేక్రమంలో భారత ఫుట్‌బాల్ అసోసియేషన్‌కు సేవచేసేందుకు అవకాశం వస్తుందని భావిస్తున్నట్లు తెలిపాడు. ప్లేయర్లుగా రాణించిన మేం పాలకులుగా కూడా మంచి పేరుతెస్తామన్నాడు. ఫుట్‌బాల్ ఢిల్లీ అధ్యక్షుడుషాజీ ప్రభాకరన్, మాజీ ఆటగాడు యూజెనెసన్ లింగ్డోకూడా నామినేషన్లుదాఖలుచేసారు. ఎన్నికలుజరిగి పాలకమండలి ఏర్పాటయితే భారత ఫుట్‌బాల్‌సంఘం పై విధించిననిషేధాన్ని ఫిఫా తీసేసే అవకాశం ఉంది. అక్టోబరులో అండర్17 మహిళలఫుట్‌బాల్ ప్రపంచకప్ నిర్వహించుకునే ఛాన్స్ భారత్‌కే దక్కుతుంది. భారత ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షుడిగా ఉన్న ప్రఫుల్ పటేల్‌ను ఇటీవల సుప్రీంకోర్టు తొలగించి అడ్మినిస్ట్రేటివ్ కమిటీని నియమించింది. దీనితో ఫుట్‌బాల్‌పాలక వ్యవహారాల్లో థర్డ్‌పార్టీ జోక్యంపై ఫిఫా ఎఐఎఫ్ఎఫ్‌పై నిషేధం విధించింది.

# గాయంతో షాహీన్‌షా ఆఫ్రిది ఔట్!



**ఇస్లామాబాద్:** ప్రతిష్టాత్మక ఆసియాకప్ 2022 మెగా టోర్నమెంట్ ప్రారంభం అయినవేళ ఇందులోభాగంగా బలమైన భారత జట్టును ఎదుర్కొనడానికి సిద్ధపడుతున్న ప్రస్తుతపరిస్థితుల్లో పాకిస్థాన్‌కు అనూహ్యంగా ఎదురుదెబ్బ తగిలింది. ఆసియా కప్‌లో భారత్‌పై ప్రతీకారం తీర్చుకోడానికి ఎప్పుడెప్పుడా అని బాబర్ ఆజమ్‌టీమ్ ఎదురుచూస్తున్న తరుణంలో బౌలింగ్ వెన్నెముక అయిన పేసర్ షహీన్‌షా ఆఫ్రిది గాయపడ్డాడు. ఆసియాకప్ 2022 టోర్నమెంట్‌నుంచి పూర్తిగావైదొలిగాడు. అదొక్కటేకాదు తర్వాత ఇంగ్లండ్‌లో పర్యటించాల్సిన జట్టులోకూడా ఆతనికి చోటు ఉండకపోవచ్చని అంచనా.

# వాణిజ్యం


## కళ తగ్గిన బులియన్ మార్కెట్



**ముంబై, ఆగస్టు 20:** బంగారం కొనాలకునే వారికి గుడ్‌న్యూస్. శనివారం పసిడి ధరలు మరింత తగ్గాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.100 తగ్గి రూ.47,800 గా కొనసాగుతోంది. అదేవిధంగా 24 క్యారెట్ల బంగారం ధర రూ.100 తగ్గి రూ.52,150వద్ద ఉంది. ఇక వెండి కూడా అదేదారిలో పయనిస్తోంది. వెండి రూ.400 తగ్గి కిలో రూ.62 వేలుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల బంగారం ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల పసిడి ధర రూ.52, 150గా ఉంది. అదేవిధంగా వెండి ధర రూ. 62 వేలుగా నమోదైంది. విజయవాడలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24 క్యారెట్ల ధర 52.150 రూపాయల వద్ద ఉండగా, విశాఖ పట్నంలో 22 క్యారెట్ల ధర 47,800 రూపాయలుగా, 24 క్యారెట్ల ధర 52,150 రూపాయల వద్ద కొనసాగుతోంది. బెంగళూరులో 22 క్యారెట్ల ధర రూ.47, 850, 24 క్యారెట్ల ధర రూ.52,200, చెన్నైలో 22 క్యారెట్లపసిడి ధర రూ.48, 220గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52, 600గా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల ధర రూ.47,800, 24క్యారెట్ల ధర రూ.52,150గా ఉంది. ఢిల్లీలో 22క్యారెట్ల ధర రూ.47,950గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,310గా నమోదైంది. కోల్‌కతాలో 22 క్యారెట్ల ధర రూ.47,800గా ఉండగా, 24 క్యారెట్ల ధర రూ.52,150గా ఉంది.

## మొబైల్ డిస్‌ప్లేల దిగుమతిపై 15% కస్టమ్స్ సుంకం..

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** మొబైల్ ఫోన్ డిస్‌ప్లే దిగుమతిపై 15శాతం కస్టమ్స్ సుంకం వర్తిస్తుందని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ (సిబిఐసి) తెలిపింది. ప్రస్తుతం మొబైల్ ఫోన్‌ల డిస్‌ప్లేలపై 10శాతం కస్టమ్స్ సుంకం, డిస్‌ప్లే అసెంబ్లీ తయారీకి ప్రత్యేకంగా ఇన్‌పుట్‌లు లేదా విడిభాగాల దిగుమతులపై సుంకం లేదు. సెల్యు లార్ మొబైల్ ఫోన్ డిస్‌ప్లే అసెంబ్లీలో టచ్ ప్యానెల్, కవర్ గ్లాస్, లెడ్ బ్యాక్‌లైట్, డిస్‌ప్లే ఫంక్షన్‌లు, బ్రైట్‌నెస్ పెంపొందించే ఫిల్మ్ రెండరింగ్ కోసం ప్రత్యేకంగా అవసరమైన ఎఫ్‌పిసి ఉంటాయి. ఫీల్డ్ ఆఫీస్‌లకు పంపిన సర్క్యులర్‌లో, సిడిఐసి మొబైల్ ఫోన్ డిస్‌ప్లే అసెంబ్లీని కేవలం బ్యాక్ సపోర్ట్ ఫ్రేమ్‌తో మెటల్/ప్లాస్టిక్ జోడించి దిగుమతి చేసుకుంటే 10శాతం సుంకం విధిస్తు న్నారు. సిమ్ ట్రే, యాంటెన్నా పిన్, స్పీకర్ నెట్, పవర్ కీ, స్లైడర్ స్విచ్, బ్యాటరీ కంపార్ట్‌మెంట్, వాల్యూమ్, పవర్, సెన్సార్లు, స్పీకర్లు, ఫింగర్ ప్రింట్ మొదలైన వాటికి ఫ్లెక్సిబుల్ ప్రింటెడ్ సర్క్యూట్‌లు వంటి ఏదైనా ఇతర వస్తువులు డిస్‌ప్లేతో పాటు అమర్చబడి ఉంటే, మెటల్/ప్లాస్టిక్ బ్యాక్ సపోర్టు ఫ్రేమ్‌తో లేదా లేకుండా అసెంబ్లీ, అప్పుడు మొత్తం అసెంబ్లీ దిగుమతి చేసుకుంటే 15శాతం సుంకాన్ని వసూలు చేస్తారు. ఈ సర్క్యులర్ పరిశ్రమకు పెద్ద ఉపశమనాన్ని కలిగిస్తుంది. అనవసరమైన వ్యాజ్యా లను నివారిస్తుంది.



## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 87 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 109 |
| విత్ స్కిన్ | (with skin) | 158 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 180 |

# డెక్కన్ అర్బన్ బ్యాంకు లైసెన్స్ రద్దు

**ముంబై, ఆగస్టు 20:** నిబంధనలు పాటించని బ్యాంకులపై రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తోంది. డెక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకు ఆఫ్ కర్ణాటక లైసెన్స్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది. దీనితో పాటు కోఆపరేటివ్ బ్యాంకుల కమిటీ రిజిస్ట్రార్‌ను బ్యాంకు మొత్తం డబ్బును నిర్వహించాలని కోరింది. ఇందుకోసం ఓ అధికారిని నియ మిస్తూ ఉత్తర్వులు కూడా జారీచేసింది ఆర్‌బిఐ. కర్ణాటక సహకార బ్యాంకు దక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకుకు ఎలాంటి ఆదాయ మార్గాలు లేవు. అందుకే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ చర్య తీసుకుంది. బ్యాంకు ఆర్థిక పరిస్థితి చాలా దారుణంగా ఉంది. బ్యాంకు డిపాజిటర్లకు డబ్బును తిరిగి ఇవ్వడానికి మూలధనం లేదు. అటువంటి బ్యాంకు ఖాతాదారుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఆర్‌బిఐ దాని లైసెన్స్‌ను రద్దు చేయాలని నిర్ణయించింది. బ్యాంకు లైసెన్స్ రద్దు చేసిన తర్వాత ఖాతాదారులు తమ ఖాతా నుంచి డబ్బు తీసుకోలేరు. డబ్బును కూడా డిపాజిట్ చేయలేరు. బ్యాంకు ఇకపై ఎలాంటి బ్యాంకింగ్ వ్యాపారం చేయదు. సెక్షన్ 56తో పాటు బ్యాంకింగ్ రెగ్యులేషన్ యాక్ట్, 1949లో సెక్షన్ 11(1), సెక్షన్ 22(3) (డి) నిబంధనలను పాటించనందుకు ఆర్‌బిఐ ఈ చర్య తీసుకుంది. అదే సమయంలో బ్యాంకు బ్యాంకింగ్ రెగ్యు లేషన్ యాక్ట్ 22 (3)(బి), 22(3)సి, 22 (3)డి, 22(3) ఇ కూడా విఫలమైంది. దక్కన్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంకులో డబ్బు డిపాజిట్ చేసిన ఖాతాదారులు రూ.5 లక్షల డిపాజిట్‌పై బీమా సౌకర్యం పొందుతారు. ఈ బీమా డిపాజిట్ ఇన్సూరెన్స్, క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్ (డిఐసిజిసి) బీమా పథకం ద్వారా అందుబాటులో ఉంటుంది. కోఆపరేటివ్ బ్యాంకు ఖాతాదారులకు ఆర్థిక భద్రత కల్పించే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా అనుబంధ సంస్థ డిఐసిజిసి కావడం విశేషం. అటువంటి పరిస్థితిలో ఖాతాదారుడి రూ.5 లక్షల డిపాజిట్‌పై, డిఐసిజిసి అతనికి పూర్తి బీమా క్లెయిమ్‌ను ఇస్తుంది.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.